ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, ఆగస్టు 23, 2025 | సంపుటి - 21 | సంచిక 339 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




## గోదావరికి తగ్గిన వరద ఉధృతి

- భద్రాచలం వద్ద నెమ్మదించిన గోదావరి
- కృష్ణానదికి కొనసాగుతున్న ప్రవాహం

**హైదరాబాద్, నినాదం:** ఎగువన కురిసిన భారీ వర్షాలు, వస్తున్న వరదతో ఉగ్రరూపం దాల్చిన గోదావరి క్రమంగా తగ్గుముఖం పడుతోంది. గురువారం రాత్రి 8 గంటలకు భద్రాచలం వద్ద నీటిమట్టం 51.9 అడుగులు ఉండగా వరద ప్రవాహం 13.66 లక్షల క్యూసెక్కులుగా నమోదైంది. శుక్రవారం తెల్లవారుజామునకల్లా ఈ ప్రవాహం మరింత తగ్గినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది.

6 వివరాలు



## పార్లమెంట్ వద్ద భద్రతా వైఫల్యం

- భద్రతా సిబ్బంద కళ్లుగప్పి గోడదూకిన ఆగంతకుడు
- వెంటనే అప్రమత్తం అయి పట్టుకున్న సిబ్బంది

**న్యూఢిల్లీ, నినాదం:** పార్లమెంట్‌లోని భద్రతా సిబ్బంది వైఫల్యం మరోసారి బహిర్గతమైంది.ఓ ఆగంతకుడు గోడ దూకి పార్లమెంట్ భవనంలోకి చొరబడ్డాడు. భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై.. అతడిని అదుపులోకి తీసుకుంది. శుక్రవారం ఉదయం ఒక వ్యక్తి రైలు భవనం వైపునున్న చెట్టు ఎక్కి.. కొత్త పార్లమెంట్ భవనంలోని గరుడ గేట్ వద్ద కిందకి దూకి పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించాడు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది చూసి.. అతడిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు.

6 వివరాలు

## డికెకు సిఎం పదవి దక్కేనా?

- నివురుగప్పిన నిప్పులా అసంతృప్తి
- అంతుచిక్కని కాంగ్రెస్ తీరు



**బెంగళూరు, నినాదం:** కర్ణాటకలో 'సీఎం మార్పు' అంశంపై పార్టీలో అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. డికె శివకుమార్ నివురుగప్పిన నిప్పులా తన కోరికణను అణచివేసుకుని పైకి సౌమ్యుడిలా కనిపిస్తున్నారు. తను పోరాటం చేసి అధికారంలోకి తీసుకుని వస్తే సిఎం పీఠం దక్కడం లేదన్న బాధలో కుమిలిపోతున్నారు. మరోవైపు ఐదేళ్లు తనే సిఎంనని సిద్ధరామయ్య భీష్మించుకున్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో ఆహారం నిషేధం



- వీధికుక్కల బెడదపై సుప్రీం కీలక ఆదేశాలు
- నిర్దేశిత స్థలాల్లోనే ఆహార ఏర్పాట్లు

**న్యూఢిల్లీ, నినాదం:** వీధి కుక్కల బెడదకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం కీలక ఆదేశాలు వెలువరించింది. వీధులు లేదా బహిరంగ ప్రదేశాల్లో వీటికి ఆహారం అందించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేసింది. వీధి కుక్కలకు నిర్దేశిత ప్రాంతాల్లోనే ఆహారం అందించాలని, ఇందుకోసం అధికారులు ప్రతి వార్డులో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని పేర్కొంది.

2 వివరాలు

తెలంగాణలో త్వరలో

## హెలీ టూరిజం

హెలీ టూరిజం కాన్సెప్ట్ దిశగా తొలి అడుగు

- హైదరాబాద్ - సోమశిల - శ్రీశైలం మధ్య సేవలు ప్రతిపాదనలు రూపొందిస్తున్నాం
- పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- పలు ప్రాంతాల్లో వెల్‌నెస్ & స్పిరిచువల్ రిట్రీట్ ప్రాజెక్టులకు మంత్రి శంకుస్థాపన
- రూ.68.10 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులు

12



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, (నినాదం):** త్వరలోనే తెలంగాణలో హెలీ టూరిజాన్ని అభివృద్ధి చేయనున్నట్లు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటకులను విశేషంగా ఆకర్షించే విధంగా హెలీ టూరిజం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.

అవినీతి వ్యతిరేక

## పోరాటం ఆగదు

- దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా
- బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి

**పాట్నా, (నినాదం):** అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు.

2



ఓట్ల తొలగింపులో

## రాజకీయ పార్టీల తీరుపై విస్మయం

- బూత్ స్థాయిలో ఓటర్లకు సాయం చేయాలని సుప్రీం సూచన
- ఓటు సవరణకు గడువు పెంచాలనిఇసికి ఆదేశం



**న్యూఢిల్లీ, (నినాదం):** బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ వివాదంపై సుప్రీం కోర్టు విచారణ కొనసాగింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చి బెంచ్ విచారణ చేపట్టింది. డిలీట్ చేసిన ఓటర్ పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు అచేతనంగా ఉండటంపై న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. వీరు వెళ్లి సవరణలో పాల్గొనాలని సూచించింది. రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలని కోరింది. అదే సమయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలని పునరుద్ఘాటించింది.

2

# స్టే ఇవ్వలేం

కాళేశ్వరంపై




## కేసీఆర్, హరీష్‌లకు హైకోర్టులో చుక్కెదురు



మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పూర్తిస్థాయి కౌంటర్‌ను దాఖలు చేయాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తరువాతే తదుపరి చర్యలు ఉంటాయని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది.

- పీసీ ఘోష్ కమిషన్‌పై స్టేకు నిరాకరణ
- అసెంబ్లీలో చర్చించాకే ముందుకు వెళతాం
- వివరించిన ప్రభుత్వం
- 3 వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలన్న హైకోర్టు
- విచారణ 4 వారాలకు వాయిదా

**హైదరాబాద్, ఆగస్ట్22(నినాదం):** కేసీఆర్, హరీష్‌రావు ఎమ్మెల్యేలు కాబట్టి.. అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ప్రభుత్వంపై కూడా హైకోర్టు సీరియస్ అయింది. మీడియా సమావేశం నిర్వహించి.. 60 పేజీల రిపోర్ట్ బయట పెట్టడాన్ని హైకోర్టు తప్పు బట్టింది. అన్ని పబ్లిక్ డొమైన్ నుంచి వెంటనే రిపోర్ట్ తొలగించాలని ఆదేశించింది. కమిషన్ 8ఇ, 8ఈ నోటీసులు ఇవ్వకుండా.. పిటీషనర్లపై ఆరోపణలు చేయడం చట్టవిరుద్ధమని అభిప్రాయ పడింది. మూడు వారాల్లో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. రాజకీయ కక్షతోనే ప్రభుత్వం కమిషన్ వేసిందని కేసీఆర్, హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు.

2లో..

బిజెపి అధ్యక్షుడు రామ్

## అరెస్ట్ దుర్మార్గం

- బిజెపి అంటే ఎందుకంత భయం
- ప్రభుత్వంపై బండి విమర్శ



**హైదరాబాద్, నినాదం:** భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అరెస్టును కేంద్ర మంత్రి బండి సంజయ్ ఖండిరచారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుంటే ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా భారత రాష్ట్ర సమితి బాటలోనే నడుస్తోందని మండిపడ్డారు. అరెస్టులతో వైఫల్యాలు కప్పిపుచ్చుకోవాలని ప్రభుత్వం యత్నిస్తోందని విమర్శించారు. తక్షణమే రామచందర్‌రావు, కార్యకర్తలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భాజపా నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు.

1623 స్పెషలిస్ట్ డాక్టర్

## పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

వైద్యశాఖలో ఖాళీల భర్తీకి నిర్ణయం

**హైదరాబాద్, నినాదం:** తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి రేవంత్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్‌లో 1616, ఆర్టీసీ హాస్పిటల్‌లో 7 పోస్టులు భర్తీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.




## సీఎస్ఆర్ నిధులతో మండలానికో అంబులెన్స్

- తెలంగాణలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ముందంజ
- యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగ పత్రాలు
- ప్రజాభవన్ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి

సీఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తాం అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో వెళ్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎనర్జీ పాలసీ తీసుకొచ్చాం. రెప్పపాటు- కూడా విద్యుత్ పోకుండా చర్యలు చేపడుతున్నాం అని అన్నారు.

**హైదరాబాద్,ఆగస్ట్22(నినాదం):** యాదాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు ప్రజాభవన్ లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 320 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి.. దాదాపు 500 మంది నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. ఆనాడు భూములిచ్చింది ఇందిరమ్మే.. ఈనాడు ఉద్యోగాలు ఇస్తోంది ఇందిరమ్మ సర్కారేనని తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని తప్పుడు ప్రచారంచేశారు..కాంగ్రెస్ అంటేనే కరెంట్ అని నిరూపించామన్నారు భట్టి విక్రమార్క ఉద్యోగ అవకాశాల ద్వారా పేదరికాన్ని జయించవచ్చని భట్టి విక్రమార్క అన్నారు. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక వెనుకబాటును జయించవచ్చన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఉద్యోగ నియామక పత్రాల




అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

►►తరువాయి 2లో..

## కెసిఆర్ పాలనలో యూరియా కొరత లేదు

- ముందస్తు ప్రణాళికతో గ్రామాల్లోకి సరఫరా
- అసమర్థ పాలనతో ఇప్పుడు అనేక సమస్యలు
- ప్రజలకు కూడా కెసిఆర్ పాలనంటే తెలిసింది
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,ఆగస్ట్22(నినాదం):** మాజీ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదని, ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి ఏర్పడిరదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఫైర్ అయ్యారు. కేసీఆర్ ముందుచూపు, పాలన అంటే ఏంటో జనాలకు ఇప్పుడు అర్థమైందని.. రైతును అరిగోస పెడుతున్న వారి పతనం ప్రారంభమైందన్నారు. నాడు కేసీఆర్ యూరియా కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించారన్నారు. వ్యవసాయ అధికారుల నుంచి రైల్వే శాఖ వరకు కేసీఆర్ స్వయంగా సమన్వయం

2



యూరియా కొరత పేరిట

## చెప్పల రాజకీయం

కేంద్రం నుంచి యూరియా సరఫరాలో కొంత ఆలస్యం

మెదక్ ఎంపి రఘునందన్ రావు వెల్లడి



**సిద్దిపేట, నినాదం:** ఆపరేషన్ సిందూర్ వల్ల యూరియా రావడం ఆలస్యమైందని బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు వెల్లడించారు. శుక్రవారం సిద్దిపేటలో ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడారు.

2




## ఎన్డీఏలో ఉంటూ ఇతరులకు ఎలా మద్దతు ఇస్తాం

రాధాకృష్ణన్ ను కలిసి అభినందించిన చంద్రబాబు

**న్యూఢిల్లీ, నినాదం:** దేశం గౌరవించదగిన వ్యక్తి ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. దిల్లీలో శుక్రవారం సీఎం ఆయన్ను కలిసి అభినందించారు.

2

లైసెన్స్‌డు కేబుల్స్ తప్ప

## అన్నీ తొలగించండి

- పుట్టినరోజు నాడే బాలుడు తండ్రికి కొరివి పెట్టాడు
- ఈ ఘటన తనను ఎంతో కలచి వేసింది
- కేబుల్ వైర్ల తొలగింపు విచారణలో జస్టిస్ భీమపాక





# బహిరంగ ప్రదేశాల్లో ఆహారం నిషేధం

మొదటిపేజీ తరువాయి

ఆ ప్రాంతాల్లో మాత్రమే ఆహారం అందించాలని సూచిస్తూ నోటీసు బోర్డులు ఏర్పాటు-చేయాలని వెల్లడిరచింది. దీనిని ధిక్కరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. వీధి కుక్కల బెడదను తగ్గించే క్రమంలో సుప్రీం ఈ ఆదేశాలు ఇచ్చింది. ఎట్టి పరిస్థితుల్లోనూ వీధుల్లో కుక్కలకు ఆహారం ఇవ్వకూడదని, ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నియంత్రణ లేకుండా ఆహారం ఇవ్వడం వల్ల అవాంఛనీయ ఘటనలు చోటు-చేసుకుంటున్నాయని వచ్చిన నివేదికలను పరిగణనలోకి తీసుకొని ఈ ఆదేశాలు జారీచేస్తున్నట్లు- చెప్పింది. సామాన్య పౌరులు వీధుల్లో నడిచేటప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇటు-వంటి పద్ధతికి స్వస్తి పలకాలని అభిప్రాయపడిరది.దిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తరలించాలంటూ ఆగస్టు 11న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. వీటి దాడులు పెరిగిపోవడంపై ఆందోళన వ్యక్తంచేసిన ద్విసభ్య ధర్మాసనం దిల్లీలో అవి ఎక్కడా కనిపించ డానికి వీల్లేదని, వీటిని షెల్టర్లకు తరలించాలని తీర్పు చెప్పింది. ఈ ఆదేశాలపై తీవ్ర అభ్యంతరాలు, నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి. అంజరియాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించింది. ఈసందర్భంగా రేబిస్ లక్షణాలు లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇప్పటివరకు షెల్టర్లకు తరలించిన వాటిని విడుదల చేయాలని ఆదేశించింది. వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత వాటిని ఎక్కడ నుంచి తీసుకొచ్చారో అక్కడే విడిచిపెట్టాలని పేర్కొంది. ఇందుకు సంబంధించి ఆగస్టు 11న ఇచ్చిన తీర్పును సవరించిన న్యాయస్థానం.. తదుపరి విచారణ ఎనిమిది వారాలకు వాయిదా వేసింది.

# అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

మొదటిపేజీ తరువాయి

50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

# కాళేశ్వరం నివేదికపై స్టే ఇవ్వలేం

మొదటిపేజీ తరువాయి




కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగింది. అందులో భాగంగా శుక్రవారం కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లపై వాదనలు ముగిశాయి. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదన్న హైకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక.. పబ్లిక్ డొమైన్‌లో పెట్టి ఉంటే.. దానిని వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. అయితే పిటిషనర్లు కోరిన విధంగా స్టే మాత్రం ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుకు హైకోర్టులో నిరాశ ఎదురైనట్లు అయింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టుకు అడ్వకేట్ జనరల్ శుక్రవారం తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అందిన నివేదకను అసెంబ్లీలో ప్రవేశ పెడతామని కోర్టుకు స్పష్టం చేశారు. అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అంటే.. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కోర్టుకు ఏజీ వివరించారు. అంతలో హరీష్ రావు తరఫు న్యాయవాది సుందరం తన వాదనలు వినిపిస్తూ.. మొత్తం కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ నివేదికను అడ్డం పెట్టుకుని తమ పిటిషనర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో తమ వారిపై ఎలాంటి చర్యలు తీసుకో వద్దని కోరుతున్నామని కోర్టు దృష్టికి న్యాయవాది సుందరం తీసుకు వెళ్లారు. అంతేకాకుండా.. జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అసెంబ్లీలో కంటే.. ముందే మీడియాకు ఇచ్చి.. తమ పిటిషనర్ల పరువుకు భంగం కలిగించారని కోర్టుకు న్యాయవాది సుందరం తెలిపారు. ఆ క్రమంలో ఈ నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆరు నెలలు సమయం ఉంటు-ందని కోర్టుకు ఏజీ వివరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుకు అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు పగుళ్లు ఏర్పడ్డాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 13 నెలల పాటు వందలాది మందిని విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌లను సైతం విచారించి.. కమిషన్ నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి కర్మ, కర్త, క్రియా అంతా కేసీఆర్ అంటూ ఈ విచారణలో తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో ఈ కమిషన్ నివేదికను రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, హరీష్ రావులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.

# కావాలనే రైతులను బజారుకీడుస్తున్నారు

మొదటిపేజీ తరువాయి



కొంత మంది కావాలని యూరియా కొరత పేరిట చెప్పులను లైన్‌లో పెట్టించి మరీ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను వారం రోజుల్లో తెలంగాణకు తీసుకువస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులకు యూరియా ఇచ్చేది బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కాదని కేంద్ర ప్రభుత్వం మాత్రమే అని ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు గుర్తు చేశారు. రైతులందరికి సరిపడే యూరియాను వారం రోజుల్లో అందిస్తామన్నారు. కొంత మంది యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన ఆదేశించారు. రాజకీయ నాయకుల తప్పుడు ఆరోపణలను నమ్మవద్దని.. అలాగే ఆందోళన చెంద వద్దంటూ రైతులకు సూచించారు. ఇక ఫ్లెక్సీల కోసం దిగజారి రాజకీయం తాము చేయమని స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు పనులు చేసే వారికి వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ సైతం రాదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు జోస్యం చెప్పారు. రాష్ట్రాల మధ్య వివక్ష చూపుతున్నారంటూ ప్రధాని మోదీపై కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రాల్లో ఎవరు అధికారంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం సమ దృష్టితో.. సమన్యాయం చేస్తుందని తెలిపారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20 లక్షలు, అంగన్వాడీ కేంద్రానికి రూ. 10 లక్షలు నిధులను కేంద్రం విడుదల చేస్తుందని చెప్పారు. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట నియోజకవర్గాల్లో 26 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 8 కోట్లు- కేటాయించారని వివరించారు. కాంగ్రెస్ నాయకులు పనుల జాతర పేరిట కొబ్బరి కాయలు కొడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రం ఇచ్చే నిధులను వారు ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. మెదక్ జిల్లాలోని 27 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 10 కోటలు నిధులు మంజూరు చేశామని వివరించారు. మెదక్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో 56 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 4. 6 కోట్ల నిధులు కేంద్రం విడుదల చేసిందని గుర్తు చేశారు. పనుల జాతర పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించే పనుల్లో 75 శాతం నిధులు కేంద్రం ఇచ్చిందని.. మిగిలిన 25 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.

# లైసెన్సుడు కేబుల్స్ తప్ప అన్నీ తొలగించండి



**హైదరాబాద్, నినాదం:** పుట్టిన రోజు నాడే తండ్రికి తలకొరివి పెట్టిన బాలుడు ఘటనపై జస్టిస్ నగేష్ బీమాపాక ఉద్వేగ భరిత వ్యాఖ్యలు చేశారు. కేకు కోయాల్సిన తొమ్మిదేళ్ల బాలుడు తలకొరివి పెట్టడం తనను తీవ్రంగా కలచి వేసిందని జస్టిస్ నగేష్ భావోద్వేగానికి గురయ్యారు. విద్యుత్ ప్రమాదంపై ఎవరికి వారు చేతులు దులుపుకుంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలకు బాధ్యులు ఎవరని జస్టిస్ నగేష్ బీమాపాక ప్రశ్నించారు. ఈ ఘటనతో ప్రతి హృదయం పగిలిపోయిందని.. అందరం బాధ్యులమేనని జస్టిస్ నగేష్ పేర్కొన్నారు. ఈ విషయంలో సమాజం సిగ్గుతో తలదించుకోవాలని జస్టిస్ బీమాపాక నగేష్ చెప్పుకొచ్చారు. నెట్‌వర్క్ కేబుల్ వైర్ల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం మరోసారి విచారణ జరిగింది. రామంతాపూర్ ఘటన తర్వాత హైదరాబాద్‌లోని పలు ఏరియాల్లో కేబుల్ వైర్లను విద్యుత్ అధికారులు కట్ చేశారు. వైర్లకు తిరిగి కనెక్షన్ ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని ఎయిర్టెల్ సంస్థ కోరింది. అయితే, ఎయిర్టెల్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. లైసెన్సు తీసుకున్న కేబుల్స్ తప్ప ఏవీ ఉంచవద్దని జస్టిస్ నగేష్ బీమాపాక ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటంపై జస్టిస్ నాగేష్ బీమాపాక సీరియస్ అయ్యారు. రామంతాపూర్‌లో ఐదుగురు మరణించిన ఘటనను ఈ సందర్భంగా జడ్జి ప్రస్తావించారు. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది.

# సహస్ర హంతకుడు పక్కింటి బాలుడు

## దొంగతనానికి వచ్చి హత్య చేసినట్లు గుర్తింపు బాలుడిని అదుపులోకి తీసుకుని విచారణ

**హైదరాబాద్, నినాదం:**

నగరాన్ని కలచివేసిన కూకట్‌పల్లి బాలిక సహస్ర హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. 12 ఏళ్ల బాలికను హత్య చేసిన నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా పోలీసులు అనుమానితులపై దృష్టి సారించగా, సహస్ర ఇంటికి పక్కనే ఉన్న భవనంలో నివసిస్తున్న పదవ తరగతి విద్యార్థి ఈ హత్యకు కారణమని తేలింది. అతడు దొంగతనం కోసం సహస్ర ఇంట్లోకి వెళ్లగా, ఆ సమయంలో బాలికను చూసి భయపడి ఆమెను హతమార్చినట్లు- విచారణలో వెల్లడైంది. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. సహస్ర హత్య వెనుక ఉన్న నిజం వెలుగులోకి రావడంతో, స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటనతో కూకట్‌పల్లి ప్రాంతం తీవ్ర కలకలం రేపింది. చిన్నారి హత్యకు కారణమైన నిందితుడు ఒక స్కూల్ విద్యార్థి కావడం స్థానికులను మరింత షాక్‌కు గురి చేసింది. ప్రస్తుతం పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ

## మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్ :

గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రాజెక్టులను పూర్తి చేయడం,రైతులకు న్యాయం చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారంలో ఆయన పర్యటించారు. అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వీర్లగడ్డ తండాలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లాలో భూసేకరణకు రూ.25 కోట్లు- కేటాయించి నట్లు చెప్పారు. ఎన్‌జీటీ కేసుకు సంబంధించి ప్రభుత్వం రూ.10 కోట్లు- చెల్లించిందని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తిచేసి ఈ ప్రాంత రైతులకు నీరందిస్తామని పేర్కొన్నారు.

# కెసిఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులే

## కెటిఆర్‌కు రాజకీయంగా మెచ్చెర్టీ లేదు మీడియా సమావేశంలో జగ్గారెడ్డి విమర్శలు

**హైదరాబాద్, నినాదం:**

కేటీఆర్‌కి రాజకీయంగా మెచ్యూరిటీ రాలేదని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి మరోసారి మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. పదేళ్లు మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కి రాజకీయంగా మెచ్యూరిటీ- రాలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ దీక్ష.. కాంగ్రెస్ పార్టీ చేసిన డిజైన్ అని అభివర్ణించారు. కేసీఆర్ జాక్‌పాట్ కొట్టాడు. కానీ మా వాళ్ళు కొట్ట లేక పోయారన్నారు. అన్నం లేకుండా కేసీఆర్ ఉండగలడా? అంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన కేటీ-ఆర్ నోరు జారుతున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో కేటీఆర్ అమ్మమ్మ, తాతయ్య ఉండి ఉంటే.. అతడి చెంపపై కొట్టేవారన్నారు. కేసీఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులని ఎద్దేవా చేశారు. తన ప్రశ్నలకు సమాధానం చెప్పే పరిజ్ఞానం కేటీ-ఆర్‌కి ఉందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటు-ంబానికి క్యారెక్టర్ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వక పోతే మీరెవరో ప్రజలకు కూడా తెలియక పోయేదని వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీకు చిల్లర పార్టీ అయిందా? అంటూ కేటీ-ఆర్‌పై నిప్పులు చెరిగారు. నీ కుటు-ంబమంతా.. సోనియా గాంధీ ఇంటికి వెళ్లినప్పుడు చిల్లర పార్టీ అనిపించ లేదా? అంటూ కేటీఆర్‌కు ఈ సందర్భంగా జగ్గారెడ్డి చురకలంటించారు. కేసీఆర్ కుటుంబం.. రాజకీయంగా వెలుగుతుందంటే అందుకు కారణం కాంగ్రెస్ పార్టీనే అని ఆయన వివరించారు. కాంగ్రెస్ వల్లే తెలంగాణ వచ్చిందని కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్నికేటీ-ఆర్ అప్పుడే మర్చిపోయాడా? అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ రాజకీయ పాఠాలు నేర్చుకున్నది కాంగ్రెస్ పార్టీ నుంచే కదా అని ఆయన వివరించారు. కాంగ్రెస్ థర్డ్ క్లాస్ అయితే మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాస్ అయినట్టేనంటూ కేటీ-ఆర్ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రను కేసీఆర్‌ను అడిగి తెలుసుకోవాలంటూ కేటీ-ఆర్‌కు ఈ సందర్భంగా సూచించారు. తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తారా? అవకాశవాద రాజకీయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయంటూ ఈ సందర్భంగా కేసీఆర్, కేటీ-ఆర్ వైఖరులను టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఎండగట్టారు.

# ఎన్డీఎలో ఉంటూ ఇతరులకు ఎలా మద్దతు ఇస్తాం

అనంతరం మీడియాతో చంద్రబాబు మాట్లాడారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు సీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశాయి. ఆయనకు మా మద్దతు ఉంటుందని చెబుతూ అభినందనలు తెలిపాను. దేశానికి, ఉపరాష్ట్రపతి పదవికి సీపీ రాధాకృష్ణన్ గౌరవం తీసుకొస్తారు. ఎన్నికల ముందు నుంచి ఎన్డీయేలో తెదేపా ఉంది. ఆ అభ్యర్థికే మా మద్దతు ఉంటుంది. తెలుగువాడు అన్నప్పుడు గెలిచే అవకాశం ఉంటేనే అభ్యర్థిని పెట్టాలి. గెలిచే అవకాశం లేకపోయినా అభ్యర్థిని పెట్టి ఇండియా కూటమి రాజకీయం చేస్తోంది. ఎన్డీయేలో ఉన్నప్పుడు ప్రతిపక్ష అభ్యర్థికి ఎలా మద్దతు ఇస్తాం?అని చంద్రబాబు అన్నారు. కూటమికి కట్టుబడి వెళతామని అన్నారు. ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్‌ను గెలిపిస్తామని అన్నారు. చంద్రబాబు వెంట తెలుగు పార్టీకి చెందిన మంత్రులు, ఎంపిలు ఉన్నారు.

# ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల తీరుపై విస్మయం

మొదటిపేజీ తరువాయి

డిలీట్ చేసిన పేర్ల విషయంలో ఆధార్ కార్డు లేదా.. ఏదైనా ఆమోదయోగ్య పత్రంతోపాటు చేసే ఆన్‌లైన్ సబ్మిషన్లను అనుమతిస్తాం అని న్యాయస్థానం పేర్కొంది. పేర్ల తొలగింపులపై భారీ సంఖ్యలో ప్రజల నుంచి స్పందన వస్తే దరఖాస్తు సమర్పణల తుది గడువును ఎందుకు పొడిగించకూడదని జస్టిస్ కాంత్ ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ పక్రియలో బిహార్ రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములై తమ బూత్ స్థాయి ఏజెంట్లతో ఓటర్లకు సాయం చేయాలని కోర్టు పేర్కొంది. సూచించిన 11 పత్రాలు లేదా ఆధార్ ఏదైన ఒక దానిని సమర్పించి.. పేరు తొలగింపుపై అభ్యంతరాలు తెలియజేస్తూ.. పేరు తిరిగి చేర్చాలనే దరఖాస్తు ఇవ్వాలని వెల్లడిరచింది. అదే సమయంలో రాజకీయ పార్టీల మధ్య వివాదాలకు ఓటర్లకు లంకె పెట్టకూడదని జస్టిస్ కాంత్ సూచించారు. ?బిహార్(ఇఠశస)లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్‌ఐఆర్)లో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయాంటూ దుమారం రేగింది. దీనిని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎస్‌ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ వెల్లడిరచింది. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడిరచాలని విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాజకీయ పార్టీలో వెళ్లి ఓటు నమోదును పూర్తి చేయించాలని సూచించింది.

# బిజెపి అధ్యక్షుడు రామ్ అరెస్ట్ దుర్మార్గం

మొదటిపేజీ తరువాయి

అరెస్టు చేసిన నాయకులు, కార్యకర్తలను విడుదల చేయాలన్నారు. చేయాల్సింది అరెస్టులు కాదు.. సమస్యల పరిష్కారమని చెప్పారు. నిరంకుశ విధానాలు మానకపోతే ప్రజాక్షేత్రంలో మట్టి కరిపించడం ఖాయమన్నారు.జీహెచ్‌ఎంసీలో సమస్యల పరిష్కారం కోరుతూ భాజపా శుక్రవారం సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చింది. దీంతో పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. మొయినాబాద్ వద్ద ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును హైదరాబాద్‌కు వస్తుండగా అరెస్టు చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు- కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ఆయన్ని ఎందుకు అరెస్ట్ చేశారని ఈ సందర్భంగా పోలీసులను ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం గత బీఆర్ఎస్ బాటలోనే పయనిస్తుందని మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తల అరెస్టులతో తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవాలనుకుంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. అయినా బీజేపీ అంటే అంత భయమెందుకు అని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన చేస్తున్న బీజేపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడం సిగ్గుచేటు- అని అభివర్ణించారు. తక్షణమే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే అరెస్టయిన బీజేపీ కార్యకర్తలందరినీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి సూచించారు. లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

# సీఎస్ఆర్ నిధులతో మండలానికో అంబులెన్స్

మొదటిపేజీ తరువాయి

అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, సీఎస్ఆర్ నిధులతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు- చేస్తున్నట్లు- చెప్పారు. దీనిలో 2,600 మంది విద్యార్థులు చదువుకునేలా వసతులు కల్పిస్తున్నామన్నారు. కన్వెన్షన్, నాన్‌కన్వెన్షన్ ఎనర్జీ అందించే దిశగా చర్యలు చేపడుతున్నాం. దేశంలో అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా నిలుస్తున్నాం. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాం. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పవర్ ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అధికారంలోకి రాగానే న్యూ ఎనర్జీ పాలసీ తీసుకొచ్చామన్నారు. 51 లక్ష కుటుంబాలకు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. ఏటా రూ.17 వేల కోట్లు- ప్రభుత్వం విద్యుత్ శాఖకు కడుతోందన్నారు భట్టి. విద్యతో పేదరికాన్ని జయించవచ్చని చెప్పారు భట్టి. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు- చేస్తామన్నారు. 5 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు- చేసి 2600 మంది విద్యార్థులు చదువుకునే వసతులు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

మొదటిపేజీ తరువాయి

ఆయా దరఖాస్తులకు సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ గడువు విధించింది తెలంగాణ ప్రభుత్వం. ఈ పోస్టుల భర్తీతో తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లోని హాస్పిటళ్లలో స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య పెరుగనున్నాయి. జిల్లా, ఏరియా హాస్పిటళ్లు, కమ్యూనిటీ- హెల్త్ సెంటర్లలో వైద్య సేవలు మరింత మెరుగవనున్నాయి. పల్లెలకు స్పెషాలిటీ- వైద్య సేవలు చేరువ అవనున్నాయి. ఆరోగ్య శాఖలో ఇప్పటికే సుమారు 8 వేల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. మరో 7 వేల పోస్టులకు భర్తీ పక్రియ కొనసాగుతోంది.

# కెసిఆర్ పాలనలో యూరియా కొరత లేదు

మొదటిపేజీ తరువాయి

చేశారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. చిల్లర రాజకీయాలు చేసే అసమర్థుల వల్లే రైతులకు ఈ కష్టాలు వచ్చాయి. వందేళ్ల విజన్ ఉన్న కేసీఆర్‌కు, బూతులు మాట్లాడే వారికి తేడా ప్రజలకు అర్థమైంది. యూరియా కోసం ప్రత్యేకంగా గూడ్స్ ట్రెయిన్లు, లారీలు ఏర్పాటు- చేయించారు. గ్రామాల్లోనే యూరియా సరఫరా చేసేలా పకడ్బందీగా ఏర్పాట్లు- చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి నెలకొంది' అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఆగస్టు మొదటి వారం నుంచి వర్షాలు కురుస్తుండటంతో రైతులకు యూరియా ఆవశ్యకత ఏర్పడింది. వరి, పత్తి, కందులు, మొక్కజొన్న, మిర్చి, బంతి లాంటి పంటలకు యూరియా వేసే సమయం కాబట్టి రైతులు ఎగబడుతున్నారు. సహకార సంఘాలు, ప్రైవేటు- డీలర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. డిమాండుకు సరిపడా ఎరువులు లేకపోవడంతో.. దుకాణాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు.కొన్నిచోట్ల రైతులు యూరియా కోసం వారం రోజులుగా పట్టాపాస్ పుస్తకాలు, చెప్పులు వరుసలో పెడుతున్నారు. ఇంకొందరైతే అక్కడే నిద్రిస్తున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో ఏనాడూ కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదు. ధర్నా చేయలేదు. కానీ కాంగ్రెస్ పాలనలో మాత్రం అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిరది. ఒక్క యూరియా బస్తా కోసం వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు. ఈ పరిస్థితులపై కేటీఆర్ స్పందిస్తూ.. కేసీఆర్ పాలనను గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో రైతులకు జరిగిన మేలును వివరించారు. వ్యవసాయ అధికారులతో కేసీఆర్ వరుస సమీక్షలు నిర్వహించేవారు. కేంద్రానికి సీజన్‌కు ముందే లెక్కలతో సహా వినతులు ఇచ్చేవారు. ఏపీలోని నౌకాశ్రయాలకు మన ఆఫీసర్లను పంపి ఆదేశాలు ఇప్పించేవారు. దక్షిణమధ్య రైల్వే అధికారులకు స్వయంగా కేసీఆర్ ఫోన్లు చేసేవారు. 25 స్పెషల్ గూడ్స్ రైళ్ల ఏర్పాటు-కు ప్రత్యేకంగా విజ్ఞప్తులు చేసేవారు. పక్కరాష్ట్రం రవాణా శాఖ మంత్రితో నేరుగా సంప్రదింపులు, ఏకంగా 4 వేల లారీలను రంగంలోకి దించేలా సన్నాహాలు చేసేవారు. పోర్టుల నుంచి నేరుగా మండలాలకు తరలించే వ్యూహాలు, ప్రతి రైతుకు సమయానికి యూరియా అందేలా చర్యలు తీసుకున్నారు. నేరుగా గ్రామాల్లోనే సరఫరా చేసేలా పకడ్బందీ ఏర్పాట్లు-, తెలంగాణలో ఏ ప్రాంతంలోనూ కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకునేవారు అని కేటీఆర్ పేర్కొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IV SPECIAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS (EXCISE), RANGA REDDY CUM V ADDL. JUNIOR CIVIL JUDGE V ADDL. METROPOLITAN MAGISTRATE RANGA REDDY DISTRICT AT: L.B. NAGAR

**O.S. No. 615 OF 2025**

Between:
Gaddam Surender and another ...Plaintiffs
AND
1. The Tahasildar, Balapur Mandal, At Balapur, R.R. District.
2. Whomever concern ...Respondents/Defendants

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that the Plaintiffs herein have filed the above suit for declaration to declare the Plaintiffs as the legal heirs of Late Gaddam Pochaiah and Late Gaddam Babaiah as the legal heirs in respect of suit schedule property i.e. House bearing Municipal No.8-161, Constructed in the land covered by Sy. No.308, situated at Nadergul Village, Balapur Mandal, Badangpet Municipal Corporation, R.R. District bounded by: North : Road, South: Neighbours House, East: Open Plot, West: House belongs to Gaddam Prabhakar on the file of Hon'ble IV Special Judicial Magistrate of First Class (Excise), Ranga Reddy Cum V Addl. Junior Civil Judge V Addl. Metropolitan Magistrate Ranga Reddy District at : L.B. Nagar. The above case is posted to 08-09-2025

If anyone having objections for the above said declaration may appear before the Hon' ble IV Special Judicial Magistrate of First Class (Excise), Ranga Reddy Cum V Addl. Junior Civil Judge V Addl. Metropolitan Magistrate Ranga Reddy District at : L.B. Nagar, on 08-09- 2025 at 10:30 AM either in person or through their advocate along with documentary evidence if any and file the same before the Hon'ble Court. In case no objections are not received the relief claimed by the Plaintiffs shall be granted by the Hon'ble Court as per the material on record.

//By order of the Court//
M/s. POLE VISHNU, Advocates
Plot No.3, Lalitha Nagar, Jillalguda, Balapur Mandal, R.R. District.
cell no: 8555975221

# వాగులు దాటి వైద్య శిబిరం..

## శిబిరంలో పాల్గొన్న డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ క్రాంతి కుమార్





**వెంకటాపురం (నూగూరు), ఆగస్ట్ 22(నినాదం):** గోదావరి వరదలు ఒక వైపు, వాగులు పొంగిపొర్లుతున్న సంఘటనలు మరోవైపు. ఈ సమయంలో వాగులు దాటి వైద్య శిబిరంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ క్రాంతి కుమార్ పాల్గొని వైద్య చికిత్సలు నిర్వహించారు. శుక్రవారం ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా ఉప వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది సమావేశం నిర్వహించారు. అనంతరం ఆలుబాక సబ్ సెంటర్ గ్రామం సీతారాంపురంలో ఇంటింటి మలేరియా సర్వే, నిల్వ నీరు పారబోయడం, గుంటల్లో టెమిఫాస్ మందు చల్లడం జరిగింది. సీతారాంపురంలో జ్వరంతో ఉన్న వ్యక్తులను రక్తపూత సేకరణ, మలేరియా నిర్ధారణ పరీక్షలు వైద్య సిబ్బంది చేశారు. వారిలో నెగిటివ్ నిర్ధారణ అయినట్లు ఆయన తెలిపారు. శిబిరంలో 52 మంది హాజరవ్వగా అందులో ముగ్గురు గర్భవతులు ఉన్నారు. ఒకరికి వచ్చే నెల సెప్టెంబర్‌లో డెలివరీ దగ్గరకు ఉన్న గర్భవతికి వైద్యాధికారి గారు సలహాలు ఇచ్చారు. సీతారాంపురం స్కూలు, అంగన్వాడి సెంటర్ వద్ద శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలి. కాచి చల్లార్చి నీరు తాగాలని డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ సూచించారు. వ్యాధులు వచ్చిన వెంటనే వైద్యశాలకు రావాలని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు, గ్రామస్తులకు ఆయన అవగాహన కల్పించారు.

# డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా "డిఆర్ఎస్ ఎయుయూఎన్ 2025" వేడుకలు

## ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 22 (నినాదం):** గుండ్ల పోచంపల్లి మైసమ్మ గూడ లోని డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించిన "డిఆర్ఎస్ ఎయుయూఎన్ 2025" వేడుకకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలల్లో ఇటువంటి వేడుకలు నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సామాజిక స్పృహ, క్లిష్టతరమైన సమస్యల పరిష్కారం, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఏకె.అగర్వాల్, గర్వ్ అగర్వాల్, ప్రిన్సిపల్ వేణు గోపాల్, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రభుత్వము
**జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్ కార్యాలయం, PIU డివిజన్, నల్గొండ**
**స్వల్పకాలిక టెండరు ప్రకటన**

Lr. No.D3/Tenders/02/2025-26/DPRENLG, తేది : 20.08.2025

నల్గొండ జిల్లాలో PIU నల్గొండ డివిజన్ యొక్క మాడుగులపల్లి, చిట్యాల, కనగల్, మునుగోడు, నాంపల్లి, చండూరు, మర్రిగూడ, గట్టుప్పల్, తిప్పర్తి మరియు నల్గొండ మండలాలలో 3 పనుల కొరకు దిగువ సంతకందారు టెండరు కోరుతున్నారు. మొత్తం అంచనా వ్యయం : రూ.100.00 లక్షలు, దరఖాస్తుకు ఆఖరి తేది : 25.08.2025, టెండరు షెడ్యూళ్ళ జారీ తేది : 26.08.2025న జారీ చేయబడును. టెండరు స్వీకరణ & తెరుచు తేది : 28.08.2025. తదుపరి వివరాలకు DPRE, PIU నల్గొండ కార్యాలయం, (జెడ్‌పిపి కాంప్లెక్స్, 2వ అంతస్తు) మున్సిపల్ కార్యాలయం ఎదురుగా, నల్గొండ పట్టణం వారిని సంప్రదించవచ్చును.

DIPR RO No.6944-PP/CL/Advt/1/2025-26, Dt : 22.08.2025 సం/- జిల్లా P.R. ఇంజనీర్, PIU నల్గొండ

**Protium ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
**(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)**
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, Off. ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్వాధీనతా ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు అనుబంధం- IV ప్రకారం సెక్షన్ 13(4) క్రింద నోటీసు)**

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 2002 యొక్క 54) (SARFAESI చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్** (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇకముందు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది : 15 ఏప్రిల్, 2025తో** జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **రుణగ్రహీతలు: డిఎస్ఆర్ ఎలక్ట్రికల్స్ దాని ప్రొప్రైటర్ శ్రీనివాస్ దేవ తండ్రి దేవ సమ్మయ్య మరియు సహ-రుణగ్రహీత: 1. శ్రీనివాస్ దేవ తండ్రి దేవ సమ్మయ్య, 2. శ్రీదేవి దేవ కేరాఫ్ దేవ శ్రీనివాస్** వారికి చెందిన **రుణ ఖాతా నెం. GS035LAP2103225** క్రింద నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **తేది: 11 ఏప్రిల్, 2025 నాటికి రూ. 1,02,75,371.28/- (రూపాయిలు ఒక కోటి రెండు లక్షల డెబ్బై ఐదు వేల మూడు వందల డెబ్బై ఒకటి మరియు పైసలు ఇరవై ఎనిమిది మాత్రమే)**ను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడుతూ చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 4 క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 20 ఆగస్టు, 2025న** స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం **తేది: 11 ఏప్రిల్, 2025 నాటికి రూ. 1,02,75,371.28/- (రూపాయిలు ఒక కోటి రెండు లక్షల డెబ్బై ఐదు వేల మూడు వందల డెబ్బై ఒకటి మరియు పైసలు ఇరవై ఎనిమిది మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ + వెచ్చించిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.

మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ:** ఎస్ఆర్ఓ వరంగల్ పోర్ట్ వద్ద రిజిస్టర్డ్ పార్టీషన్ డీడ్ నెం. 3142/2021, తేది: 07.03.2021 యొక్క ఎస్‌సిహెచ్-హెచ్ ప్రకారం ములుగు మండలం మరియు జిల్లా వద్ద గల సర్వే నెం.1197లో 363.03 చ.గ.ల విస్తీర్ణం నెం. 9-341 గల జిపి ఇంటిలో ఇల్లు మరియు ఖాళీ స్థలం యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం :** రోడ్, **దక్షిణం:** లక్ష్మణ్ ఖాళీ స్థలం, **తూర్పు:** రోడ్, **పడమర:** కాదారి బుచ్చయ్య ఇల్లు.

**తేది: 20 ఆగస్టు, 2025** ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు
**ప్రదేశము: వరంగల్, తెలంగాణ** (అధీకృత అధికారి)

# సైబర్ మోసాలపై ఎస్‌బీఐ ఆధ్వర్యంలో అవగాహన

**హైదరాబాద్, ఆగస్టు 22 (నినాదం):** తెలంగాణ ప్రజల్లో సైబర్ మోసాలపై అవగాహన కల్పించడంలో భాగంగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ), హైదరాబాద్ సర్కిల్, రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, కార్యాలయాలు, మాల్స్, మెట్రో స్టేషన్లు, పార్కులు వంటి వివిధ ప్రదేశాలలో డిజిటల్ మోసాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమాల కొనసాగింపుగా, 21.08.2025న సైబర్ మోసాలపై అవగాహన కల్పించేందుకు ఎస్‌బీఐ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో (ఆర్‌బీఐ) కలిసి కళాశాలలు, విశ్వవిద్యాలయాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని ఒక టౌన్‌హాల్ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో వీరనారి చాకలి ఇలమ్మ మహిళా విశ్వవిద్యాలయం (వీసీఐడబ్ల్యూయూ), సన్ ఇంటర్నేషనల్ కాలేజ్, పిడిఎస్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, గులాం అహ్మద్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ వంటి వివిధ కళాశాలల నుండి సుమారు 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎస్‌బీఐ జనరల్ మేనేజర్ రవి కుమార్ వర్మ, ఆర్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్, ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ ఓంబుడ్స్‌మన్ డాక్టర్ ఎస్. సుబ్బయ్య, ఆర్‌బీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్, ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ డిప్యూటీ అంబుడ్స్‌మన్ పి. కళ్యాణ్ చక్రవర్తి, వీసీఐడబ్ల్యూయూ ప్రిన్సిపాల్







డాక్టర్ లోక పావని, ఎస్‌బీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ బిపిన్ కుమార్ సింగ్, ఎస్‌బీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ నవనీత్ కుమార్ పాల్గొన్నారు. ఎస్‌బీఐ వివిధ రకాల సైబర్ మోసాలపై ఒక వివరణాత్మక ప్రజెంటేషన్‌ను ప్రదర్శించి, విద్యార్థులను అప్రమత్తంగా ఉండాలని, వారి స్నేహితులు, కుటుంబ సభ్యులలో అవగాహన కల్పించాలని సూచించింది. అవగాహన అత్యుత్తమ రక్షణ అని, సమావేశంలో చర్చించిన చేయవలసినవి, చేయకూడనివి తప్పకుండా పాటించాలని విద్యార్థులకు వివరించారు. 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్, www.cybercrime.gov.in యొక్క ప్రాముఖ్యతను కూడా వివరించారు. ఆర్‌బీఐ ఇంటిగ్రేటెడ్ ఆర్‌బీఐ ఓంబుడ్స్‌మన్ స్కీమ్ 2021ని వివరించి, ఫిర్యాదుల పరిష్కారానికి అందుబాటులో ఉన్న వివిధ మార్గాలను వెల్లడించింది. ప్రెజెంటేషన్ తర్వాత, విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం చాలా ఉపయోగకరంగా ఉందని, సైబర్ మోసాల నుండి తమను తాము కాపాడుకోవడానికి తెలియని అనేక విషయాలు తమకు తెలిశాయని విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్‌బీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ బిపిన్ కుమార్ సింగ్ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

**హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015

**అనుబంధము-4 (రూల్ 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలకు/ హామీదారులకు డిమాండ్ నోటీస్‌ను జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు/ హామీదారులు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు చట్టంలోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు **భౌతికముగా స్వాధీనం** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| క్ర.సం. | దరఖాస్తు నెం. రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామాలు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | రావలసిన బకాయి మొత్తం | భౌతికముగా స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ ఇడగొట్టు శంకర్, ...రుణగ్రహీత, 2. ఇడగొట్టు ఉపేంద్ర, ...సహ-రుణగ్రహీత. ఇరువురి నివాసం: ఇ.నెం. 5-8-22, మాదాపూర్, జగిత్యాల్ జగిత్యాల్, తెలంగాణ, ఇండియా-505330 మరియు ఇ.నెం. 5-88/22 మాదాపూర్, కోరుట్ల, జగిత్యాల్, సెమీఅర్బన్, జగిత్యాల్, తెలంగాణ, ఇండియా-505330. రుణ నెం. AP/KRM/JGTL/A000000104 & CO/CPC/CPOF/A000000099. | 27.02.2024 & రూ. 11,72,224/- (రూపాయలు పదకొండు లక్షల డెబ్బై రెండు వేల రెండు వందల ఇరవై నాలుగు మాత్రమే) | 22-08-2025. Rs.16,17,308/- | 21-08-2025 |
| | **ఆస్తి వివరణ:** జగిత్యాల జిల్లా, కోరుట్ల మండలం, మాదాపూర్ గ్రామంలో గల 427 చ.గ.ల భూమిలో నిర్మించిన (1155.00 చదరపు అడుగులు) గ్రౌండ్ ఫ్లోర్‌తో భూమి మరియు ఆర్‌సిసి భవనము డోర్ నెం. 5-88/22 యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** రోడ్డు, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** దరిశెట్టి హనుమంతు ఇల్లు, **దక్షిణం:** గుండ్ల శ్రీను ఇల్లు. | | | |
| 2 | 1. శ్రీ బాబు పీరా, ...రుణగ్రహీత, 2. శ్రీమతి శ్రీలత రాయికంటి, ...సహ-రుణగ్రహీత. ఇరువురి నివాసం: ఇంటి నెం. 4-52, పోతిరెడ్డిపల్లి, కోస్గి టౌన్ మరియు మున్సిపాలిటీ, నారాయణపేట జిల్లా, తెలంగాణ, ఇండియా- 509339. రుణ నెం. AP/HDB/KOSG/A000000076 | 18.09.2024 & రూ. 7,70,006/- (రూపాయలు ఏడు లక్షల డెబ్బై వేల ఆరు మాత్రమే) | 21-08-2025. Rs.7,88,313/- | 21-08-2025 |
| | **ఆస్తి వివరణ:** నారాయణపేట్ జిల్లా, కోస్గి మండలం, కోస్గి గ్రామం, గ్రామ కంఠంలో గల వార్డు నం. 01లో మొత్తం 69.6 చ.గజాల విస్తీర్ణం, 627 చ.అ.ల ఆర్‌సిసి బిల్టప్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్‌తో నెం. 4-52 (అసెస్‌మెంట్ నెం. 1218400489) గల ఇల్లు యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ఎం. ఉషప్ప ఇల్లు, **దక్షిణం:** కె. వెంకటమ్మ ఇల్లు, **తూర్పు:** రోడ్డు, స్వంత ఖాళీ స్థలం, షేరి ఎస్. మొగులమ్మ ఇల్లు, **పడమర:** షేరి, పి. రవీందర్ రెడ్డి భూమి. | | | |
| 3 | 1. శ్రీ వెంకటేష్ మిట్టపల్లి, ...రుణగ్రహీత, 2. ఎంఎస్ సిద్దుల తేజ బాయ్ ...సహ-రుణగ్రహీత. 3. శ్రీ మిట్టపల్లి మహేష్ ....సహ - 2 రుణగ్రహీత. అందరి నివాసం: ఇ.నెం. 18-19-169/48. సిద్దిపేట 502103, సిద్దిపేట, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా - 502103. రుణ నెం. AP/WGL/KRNR/A000000490 | 07.06.2024 & రూ. 10,76,801/- (రూపాయలు పది లక్షల డెబ్బై ఆరు వేల ఎనిమిది వందల ఒకటి మాత్రమే) | 22-08-2025. Rs.15,15,551/- | 18-08-2025 |
| | **ఆస్తి వివరణ:** ప్రస్తుతము సిద్దిపేట మున్సిపాలిటీ క్రింద సిద్దిపేట జిల్లా, సిద్దిపేట టౌన్ మరియు మండలం, శ్రీనివాస్ నగర్ లో గల శ్రీ సాయి రెసిడెన్సీ వద్ద గల సర్వే నెం. 1219లోని 1700 చ.గ.ల విస్తీర్ణము మొత్తం భూమిలో 32 చ.గ.లు భూమి అవిభాజ్యవాటా 1000 చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో (కార్ పార్కింగ్ మరియు టూవీలర్ పార్కింగ్‌తో కలిపి) ఇ.నెం. 18-19-169/48 గల నాల్గవ అంతస్తులో ఫ్లాట్ నెం. 509 (పిటిఐఎన్ 1113027195) యావత్తు. **భవన సరిహద్దులు: తూర్పు:** 21 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** బుస్సా సుదర్శన్‌కు చెందిన ఖాళీ స్థలం, **ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఇతరుల ఖాళీ స్థలం. **ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు:** 7 అడుగుల కారిడార్, **పడమర:** ఖాళీ ప్రదేశము, **ఉత్తరం:** 4 అడుగుల డక్ట్ మరియు ఫ్లాట్ నం. 508, **దక్షిణం:** ఖాళీ ప్రదేశము. | | | |

ప్రదేశము: కరీంనగర్, తేది: 23.08.2025 సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## మహిళా శక్తి బలమే

# బిజెపి విజయానికి పునాది

## మోడీ పథకాలు ఆర్థిక శక్తిగా నిలుస్తాయి

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు



**చేవెళ్ల, ఆగస్టు 22(నినాదం):** మహిళల ఆర్థిక స్థితి బలపడితేనే దేశం బలపడుతుందని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నారీ శక్తిని ముందుకు తీసుకెళ్తున్నారని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. పల్లె పల్లెకు బిజెపి కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి ఆయన చేవెళ్ల మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చేరుకుని రైతు కావాలి అంజయ్య ఇంట్లో బస చేశారు. శుక్రవారం ఆలూర్ గ్రామంలో జరిగిన మహిళా సమ్మేళనంలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మహిళల ఆకాంక్షలను విస్మరిస్తోందని మండిపడ్డారు. ఇకపై ప్రజలు మోసపోవడం ఆపి ఒకసారి బిజెపికి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. స్టాండ్‌అప్ ఇండియా పథకం ద్వారా మహిళలకు కోటి రూపాయల వరకు రుణ సదుపాయం, ముద్ర లోన్ ద్వారా వ్యాపారాలకు బలమైన తోడ్పాటు, ఉచిత గ్యాస్ కనెక్షన్లు, 5 కిలోల బియ్యం సరఫరా, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ వంటి నిర్ణయాలు మోడీ సర్కార్ మహిళల సాధికారత పట్ల ఉన్న కట్టుబాటు అని వివరించారు. రేవంత్ రెడ్డి తులం బంగారం హామీ ఎటు పోయిందని ప్రశ్నించారు. మాటలతో మభ్యపెడుతున్నారే తప్ప, కర్తవ్యపరంగా మాత్రం విఫలమయ్యారన్నారు. మహిళలు చైతన్యవంతులై బిజెపికి బలమైతేనే తెలంగాణలో మార్పు సాధ్యమవుతుంది అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కె.ఎస్. రత్నం, జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్, నాయకులు గుండన్నగారి వెంకట్ రెడ్డి, కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, కావ్యకృష్ణ గౌడ్, డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, వ్యూహ రెడ్డి, పద్మ, అనంత్ రెడ్డి, శ్రీకాంత్, సత్యనారాయణ, చీర శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ఉపాధి పనుల జాతర

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉపాధి పనుల జాతర 2025ను చేపట్టినట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి చిట్యాల మండలంలో 40 లక్షలతో నూతనంగా నిర్మించనున్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణ పనులకు, 3 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, టేకుమట్ల మండలం మందవారిపల్లిలో 20 లక్షల ఉపాధిహామీ పథకం నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతి భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఉపాధిహామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల ద్వారా చేపట్ట బోయే కొత్త పనులను ఏకకాలంలో ప్రారంభించటానికి పనుల జాతర-2025 కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా గతంలో పూర్తయిన పనులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. కొత్త పనులకు భూమిపూజతో చేపట్టిన అన్ని పనులు రానున్న సంవత్సరం మార్చి చివరి నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు అవసరమైన గ్రామాల్లో నూతన పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్లాస్టిక్ మేనేజ్మెంట్ యూనిట్లు, సెగ్రిగేషన్ షెడ్లు, కమ్యూనిటీ శాని టరీ కాంప్లెక్స్ లు, గ్రామీణ రహదారుల నిర్మాణానికి ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో పల్లెల్లో నూతన పనులు ప్రారంభించేందుకు.వాటిని పూర్తిచేసేందుకు అధికారులు ప్రణాళికలు తయారు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో వివిధ రకాల అభివృద్ధి పనులకు బాటలు పడనున్నాయని, ఉపాధి హామీ కూలీలు, స్వయం ఉపాధి పొందేవారికి ఈ కార్యక్రమం చాలా ఉపయోగకరమైనదని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో 1075 పనులను పనుల జాతర కార్యక్రమం ద్వారా చేపట్టినట్లు తెలిపారు. .ఇందుకోసం 3.93 కోట్లు అంచనా తయారు చేసినట్లు తెలిపారు. అలాగే స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీన్ లో 375 పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీన్ పనులు, పల్లెప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, డిఆర్డీఓ బాలకృష్ణ, డిపిఓ శ్రీలత, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఎంపిడీవోలు అనిత, జయశ్రీ పాల్గొన్నారు.

# నిరుపేదల ఆరోగ్యానికి భరోసా...

## రూ.3 కోట్ల14 లక్షలతో సిటి స్కాన్ ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి



**కోదాడ,ఆగస్టు 22(నినాదం):** నిరుపేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ... కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ కు దీటుగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. .శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ దవఖానాలో 3 కోట్ల 14 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో రూ.26 కోట్లతో వంద పడకల దవఖానను నిర్మిస్తున్నట్లు తెలిపారు... విస్తరణలో భాగంగా జరుగుతున్న పనుల్లో వేగం పెంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెడ్ డాక్టర్ దశరథ, కమిషనర్ రమాదేవి,వైద్యులు అభిరామ్, వైష్ణవి, నరసింహ, నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్, కందుల కోటేశ్వరరావు, కమదన చందర్ రావు, మధు, ఈదుల కృష్ణయ్య, బాగ్దాద్, భాజాన్ ముస్తఫా పాల్గొన్నారు.

# పోలీసుల పనితీరు భేష్

## పోలీసు అధికారులకు సన్మానం
## అభినందించిన ఎస్పీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలానికి చెందిన ఇద్దరు నిందితులకు గురువారం హత్య కేసులో యావజ్జీవ కారాగార శిక్ష పడటంతో పాటు, కీలకమైన కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా పనిచేస్తున్న పోలీసుల పనితీరు భేష్ అని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అభినందించారు. పీపీ ఎదులాపురం శ్రీనివాస్, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, సిఐ నాగార్జునరావు, మహాముత్తారం ఎస్సై మహేంద్ర కుమార్, కోర్టు లైజెనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ వెంకన్న, కోర్టు డ్యూటీ ఆఫీసర్ కానిస్టేబుల్ రమేష్ ను శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే మెమంటోలు అందజేసి ఘనంగా సన్మానించి అభినందించారు. మహాముత్తారం మండలం మార్చిలో మహబూబ్ పల్లి కి చెందిన అర్నేని నరేష్, అనే వ్యక్తి మహిళను అత్యాచార చేసిన కేసులో 10 సంవత్సరాల 6 నెలల జైలు శిక్ష కనకునూరుకు చెందిన అట్టెం మల్లయ్య, మండలానికి చెందిన ఒక మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో 20 సంవత్సరాల జైలు శిక్ష, 25వేల రూపాయల జరిమానా ఏప్రిల్ లో మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో నిందితుడైన గౌరవేణి అర్జున్ కి 20 సంవత్సరాల జైలు శిక్ష, 15 వేల రూపాయల జరిమానా కోర్టు విధించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని, తప్పు చేస్తే చట్ట పరంగా శిక్ష నుంచి తప్పించుకోలేరని అన్నారు. క్షణికావేశం మద్యం మత్తులో నేరాలకు పాల్పడి, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. పోలీసు అధికారులు భవిష్యత్తులో కేసుల నుంచి నింది తులు తప్పించుకోకుండా, సమర్థవంతంగా పనిచేయాలని అన్నారు.

# మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

- **కీసర సీఐ ఆంజనేయులు**




**కీసర, ఆగస్టు 22, (నినాదం):** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, కమిషనర్ ఆఫ్ పోలీస్, రాచకొండ వారి ఆదేశాల మేరకు మత్తు పదార్థాల నిరోధక చర్యలు మరియు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని సీఐ ఏ. అంజనేయులు, సెక్టార్ ఎస్ఐపీ డి. వెంకటేష్, పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి, ఎం.జె.పి.టి.బి.సి.డబ్ల్యూ.ఆర్.ఇ.ఐ.ఎస్ బాలుర వసతి గృహం, బోగారంలో సైబర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల తీరుతెన్నులు, వాటి నివారణ చర్యలు, జాగ్రత్తలు గురించి విద్యార్థులకు వివరించారు.

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093 www.hindujahousingfinanace.com,
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.

**అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి [illegible]

| క్ర.సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేదీ & మొత్తం | స్వాధీనత తేదీ |
|---|---|---|---|
| 1 | [illegible] రుణ ఖాతా నెం. AP/KRM/PDPL/A000000198. | 10.05.2025 Rs.12,07,305/- | 22-08-2025 |
| | [illegible] | | |
| 2 | [illegible] AP/WGL/KRNR/A000000803. | 10.05.2025 Rs.14,79,378/- | 22-08-2025 |
| | [illegible] | | |
| 3 | [illegible] AP/WGL/NZBD/A000000176. | 10.05.2025 Rs.14,58,953/- | 21-08-2025 |
| | [illegible] | | |
| 4 | [illegible] AP/WGL/NZBD/A000000322. | 10.05.2025 Rs.6,31,435/- | 22-08-2025 |
| | [illegible] | | |
| 5 | [illegible] AP/WGL/SDPH/A000000073. | 10.05.2025 Rs.6,83,775/- | 21-08-2025 |
| | [illegible] | | |
| 6 | [illegible] AP/WGL/WRNG/A000000644. | 10.05.2025 Rs.5,27,270/- | 22-08-2025 |
| | [illegible] | | |

ప్రదేశం: తెలంగాణ, తేది: 23-08-2025 సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# లబ్ధిదారుల ఆమోదంతో పశువులను కొనుగోలు చేయాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ



**ఖమ్మం,ప్రతినిధి ఆగస్టు 22 (నినాదం):** లబ్దిదారుల ఆమోదంతో పాడి పశువులను కొనుగోలు చేయాలని స్థానిక సంస్థల అద నపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ శుక్రవారం పాడి పశువుల కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీజ మాట్లాడుతూ ఇందిరా మహిళా డెయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ప్రస్తుతం మొదటి విడతలో 125 సభ్యులకు 2 పశువులు చొప్పున పాడి పశువులు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. పాడి పశువుల కొనుగోలు కోసం కొనుగోలు కమిటి లబ్దిదారులతో కలిసి వెళ్ళాలని, అక్కడ 2 నుంచి 3 రోజుల సమయం పట్టే అవకాశం ఉన్నందున వసతి కోసం ముందస్తు ఏర్పాట్లు చేయాలని వారు ఆదేశించారు. పాడి పశువులు ఎక్కడి నుండి కొనుగోలు చేస్తాం, ఎంతకు కొనుగోలు చేస్తాం, రవాణా కు అయ్యే ఖర్చు, భీమా వంటి సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ఒక్కో లబ్దిదారులకు 2 పాడి పశువుల చొప్పున పంపిణీ చేయాలని, దీనికి అనుగుణంగా పాడి పశువుల కొనుగోలు ప్రాంతాలను గుర్తించాలని అన్నారు. జిల్లాలో ఉన్న వాతావరణం కు అలవాటు పడే పశువులను కొనుగోలు చేయాలని, పాడి పశువులు కొనుగోలులో నిర్దేశిత నిబంధనలను అధికారులు తూ.చ. తప్పకుండా పాటించాలని, రవాణా కోసం పటిష్ఠ చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ డాక్టర్ పరిశీలించాలని ప్రతి పాడి పశువుకు భీమా సౌకర్యం కల్పించాలని, ఎటువంటి అక్రమాలకు పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, ఈడి ఎస్సీ కార్పొరేషన్ కే. నవీన్ బాబు, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పల్లెల్లో పనుల జాతర.. గ్రామాల్లో వెలుగుల సందడి





**మణుగూరు ఆగస్టు 22 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెల్లో పనుల జాతర కార్యక్రమాన్ని పినపాక నియోజకవర్గం లో మణుగూరు మండలం దమ్మకపేటలో పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శంకుస్థాపన చేసిపనులను ప్రారంభించారు. ముందుగా పినపాక మండలం సీతారాం పురం గ్రామంలో 10 లక్షలు రూపాయలతో నిర్మించుకో నున్నఅంగనవాడి భవనానికి శంకుస్థాపన చేసి భూమి పూజ చేశారు. అనంతరం దమ్మక్కపేట గ్రామంలో 12లక్షలతో నిర్మించుకో నున్న అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేశారు. అలాగే మణుగూరు మండలంతో గూడెం గ్రామపంచాయతీ పరిధిలో కమ్యూనిటీశానిటరీ కాంప్లెక్స్కు భూమిపూజ నిర్వహించారు. దమ్మక్క పేట గ్రామంలో కోళ్ల పౌల్ట్రీ ఫామ్ కు భూమి పూజచేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పనుల జాతర అనేది తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన ప్రత్యేక అభివృద్ధి ప్రణాళిక తద్వారా గ్రామ అభివృద్ధి వేగవంత చేయటం కొరకు ఉపాధి హామీ పథకం పనులను మరింత చురుకుగా అమలు చేయడం దీని ప్రధాన ఉద్దేశం మనీ ఆయన అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు నిర్మించబడతాయని ఆయన అన్నారు. వాటి ద్వారా మట్టి రోడ్లు పశు గ్రాహం పంటల అభివృద్ధి వ్యవసాయనికి అనుకూలమైన చెరువులు వాగులు, రోడ్లు, పౌల్ట్రీ షెడ్లు కమ్యూనిటీ భవనాలు సానిటరీ కాంప్లెక్స్ లాంటి పనులు చేపడతారని అందుకే దీనిని పనులను జాతర పండుగ వాతావరణం లో నిర్వహించబడుతుందని దీనికి ప్రజలు ప్రత్యక్షంగా పాల్గొని తమ గ్రామ అభివృద్ధి పనులను ప్రారంభించుకోవాలని అందుకే ఈ కార్యక్రమానికి పనుల జాతరగా రాష్ట్ర ప్రభుత్వం నామకరణం చేయడం జరిగిందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ జాతర ద్వారా ప్రతిగ్రామ అభివృద్ధి కేంద్రంగా మారడమే కాకుండా ఉపాధి సృష్టి సామాజిక ఐక్యత ప్రజల భాగస్వామ్యం తద్వారా పెరుగుతుందని ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈకార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ఈ పనుల జాతర కార్యక్రమంలో ముఖ్యంగా ప్రభుత్వ అధికారులు అనధికారులు పాల్గొంటూ ఆనంద ఉత్సవాల మధ్య అభివృద్ధి పనులను నిర్వహించుకోవడం ప్రధాన ఉద్దేశం అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎంపీడీవో శ్రీనివాసరావు తాసిల్దార్ అద్దంకి నరేష్ ఎంపీ ఓ వెంకటేశ్వరరావు గ్రామ కార్యదర్శి అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



**నిజామాబాద్ (ప్రతినిధి), ఆగస్టు 22 (నినాదం) :** నిజామాబాద్ నగరంలోని చంద్రశేఖర్ నగర్ కాలనీ, గౌతమ్ నగర్, దుబ్బలోని పట్టణ ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి.రాజశ్రీ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్నటువంటి ఐఎల్ఆర్, డీప్ ఫ్రీజర్ లో ఉంచిన వ్యాక్సిన్ లను, ఐఎల్ ఆర్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఆరోగ్య కేంద్ర పరిధిలో డెంగ్యూ కేసుల నమోదు నివారణకు చేపట్టిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఆశాలు, ఏఎన్ఎంలు పర్యవేక్షక సిబ్బంది డ్రైడేను వారానికి రెండుసార్లు నిర్వహించాలని గృహ సందర్శనను నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిని చైతన్యపరచాలని, నీటి నిల్వలను తొలగించాలని, యాంటీ లార్వల్ మెజర్స్ నిర్వహించాలని, సిబ్బంది క్రమశిక్షణతో ఒకరిపట్ల ఒకరు గౌరవంగా ఉంటూ ప్రజలకు సేవ చేయాలని సూచించారు. అదేవిధంగా సిబ్బంది సమయ పాలన పాటించాలని లేనిచో శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీల్లో వైద్యాధికారులు డాక్టర్ శిఖర, డాక్టర్ సూసేన, డాక్టర్ మైత్రి, డాక్టర్ చంద్రకళ, వైద్య పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కింద సామాజిక, వ్యక్తిగత ఆస్తులను సృష్టించాలి

### ఉపాధిహామీ పని చట్టరిత్యా కల్పించిన హక్కు

### పనులు ప్రారంభించి, గ్రామసభలో పాల్గొన్న కలెక్టర్



**ఖమ్మం, ఆగస్టు 22(నినాదం):** ఉపాధిహామీ పనుల క్రింద సమాజానికి, వ్యక్తులకు ఉపయోగపడే ఆస్తుల సృష్టించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం రఘునాథపాలెం మండలం బుడిదంపాడు గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించి పనుల జాతర-2025 కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్, ఉపాధిహామీ క్రింద 3 లక్షల వ్యయంతో నిర్మించిన లబ్దిదారు అంగోదాల నాగమణి కి చెందిన పౌల్ట్రీ షెడ్డు, 1 లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన లబ్దిదారు కొతినేని ద్రౌపదికి చెందిన క్యాటిల్ షెడ్డులను ప్రారంభించారు. లబ్దిదారులకు ఉన్న వ్యవసాయం, ఎంత మేర భూమి ఉన్నది, ఏ ఏ పంటలు పండిస్తున్నది, రైతు భరోసా ఖాతాల్లో జమ అయిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయంతో పాటు పశు సంపద ను పెంచితే అదనపు ఆదాయంతో, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని కలెక్టర్ తెలిపారు. అనంతరం బుడిదంపాడు గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన గ్రామసభ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఉపాధిహామీ క్రింద చేపట్టిన పనులలో పూర్తి అయిన పనులకు ప్రారంభోత్సవాలు, చేపట్టాల్సిన పనులకు శంఖుస్థాపనలు పనుల జాతర-2025 కార్యక్రమంలో చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో పూర్తయిన పౌల్ట్రీ, క్యాటిల్ షెడ్లను ప్రారంభోత్సవం చేశామన్నారు. ఉపాధిహామీ అనేది పని కల్పనకు చట్టరీత్యా ఉన్న హక్కని కలెక్టర్ అన్నారు. ఇంతకుముందు వ్యవసాయేతర తేదీల్లో పనులు ఉపాధిహామీ ద్వారా చేపట్టేవారని, కాలక్రమేణా సమాజానికి, గ్రామస్తులకు అందరికి ఉపయోగపడే పనులు చేపడుతున్నారని తెలిపారు. సామాజిక, వ్యక్తిగత ఆస్తుల కల్పన కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు అన్నారు. ఉపాధిహామీ ద్వారా 262 రకాల పనులు పూర్తి ఉచితంగా పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ఇందులో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ భవనాలు, ప్లాంటేషన్, తోటల పెంపకం, రహదారులు, పౌల్ట్రీ, గేదెలు, మేకలు, గొర్రెల షెడ్లు, సామాజిక, వ్యక్తిగత ఆస్తుల కల్పన తదితరాలున్నాయన్నారు. మెటీరియల్, వేజ్ కాంపోనెంట్ ల ద్వారా 100 రోజుల పని కల్పిస్తున్నట్లు అన్నారు. ఈ సంవత్సరం 678 వ్యయంతో ఉపాధిహామీ పనులు చేపడుతున్నట్లు కలెక్టర్ అన్నారు. గ్రామానికి సంబంధించి అవసరమైన పనులు గ్రామసభ తీర్మానం తో చేపడతామన్నారు. గ్రామసభలు పటిష్ఠంగా నిర్వహించాలన్నారు. ఉపాధిహామీ పనులు నిర్వహణలో బుడిదంపాడు గ్రామం ఆదర్శంగా నిలవాలని, చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ అన్నారు. వంద రోజులు ఉపాధిహామీ పని పూర్తిచేసిన వారిని, దివ్యాంగులై ఉపాధిహామీ కూలీ పేరు నమోదైన వారిని ఈ సందర్భంగా కలెక్టర్ సన్మానించారు. పౌల్ట్రీ, క్యాటిల్ షెడ్ లబ్దిదారులు అంగోదాల నాగమణి, కొతినేని ద్రౌపది లకు యూనిట్ కు సంబంధించి చెక్కులను కలెక్టర్ అందజేశారు. గ్రామంలో సమస్యలు, పారిశుద్ధ్యం గురించి సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్డీవో ఎన్. సన్యాసయ్య, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, రఘునాథపాలెం మండల ఎంపిడివో అశోక్ కుమార్, తహసీల్దార్ శ్వేత, ఎంపీవో శ్రీనివాస రెడ్డి, ఆత్మా కమిటీ చైర్మన్ వెంకటేశ్వర రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సయ్య, బుడిదంపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## 28న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 22 (నినాదం):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 28న ఉదయం 9నుండి 11గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఆప్తాల మిక్ అధికారి కొత్ర బాలాజీ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోనిపాత కలెక్టరేట్ భవనంలోని గది నెంబర్ 102లో కంటిశిబిరం ఉదయం 9నుండి 11గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు, సాధారణ పరీక్షలు నిర్వహించి,అందులో అవసరమైన వారికి, క్యాటరాక్టు పొర గల వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్‌రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వ హించ నున్నట్లు తెలిపారు. రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వార ఏనుగొండకు పంపనున్నట్లు తెలిపారు.రోగులు ముందుగా బి.పి,షుగర్ పరీక్షలు చేసుక్కొని రిపోర్టు వెంట తెచ్చు కోవాలనితెలిపారు. ఈప్రాంత రోగులు ఆధార్‌కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు,ఏదేని గుర్తింపు కార్డు అయన జీరాక్స్ కాపీ, ఫోన్‌నెంబర్‌నీ తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు వివరాలకు 9440876556ని సంప్రదించాలని కోరారు.


## సాయి బాబా మృతదేహానికి నివాళి



**ఖమ్మం, ఆగష్టు 21(నినాదం):** శీలం సాయి బాబా విజయానికి నివాళులర్పించిన టిఆర్ఎస్ నాయకులు శుక్రవారం స్థానిక 48వ డివిజన్ వెంకటే శ్వరనగర్ నివాసితులు శీలం సాయిబాబా (53) అనారోగ్యంతో మృతి చెందారు వారి మృతి వార్త తెలిసిన వెంటనే బీఆర్ఎస్ జిల్లా నాయకులు తోట రామారావు తనయుడు తోట రమేష్ వారి ఇంటి వద్దకు చేరుకొని వారి మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ రోధిస్తున్న భార్య సుధాను ఓదార్చి వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మీ కుటుంబానికి మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మృతుడి పార్థీవ దేహం పై పూలమాలతో నివాళులర్పించి దహన సంస్కరణ నిమిత్తం రూ.5,000 ఆర్థిక సాయం అందించడం జరిగింది నివాళులర్పించిన వారిలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు వంగాల వెంకట్, అధ్యక్షులు చేతి కృష్ణ, డివిజన్ బాధ్యులు కిషన్ నాయక్, బాబా,రవీందర్,నవీన్,మధు,మహేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేయడమే బిజెపి లక్ష్యం

### తెలకపల్లి మండల యువ నాయకులు కొమ్ము ఎల్ల స్వామి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 22 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేయడమే కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలకపల్లి మండల యువ నాయకుడు కొమ్ము ఎల్ల స్వామి ఆరోపించారు. శుక్రవారం తెలకపల్లి మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి ధర్నా ఆందోళన చేస్తేనే 50వేల మెట్రిక్ టన్నుల యూరియా సంఫరా చేశారని రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన 9.80లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం కుట్రచేస్తూ కేవలం 5.32లక్షల మెట్రిక్ టన్నుల యూరి యాను మాత్రమే సరఫరా చేసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేయడమే కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రధానలక్ష్యమని ఆరోపించారు. తెలంగాణ నుంచి గెలిచిన బిజెపి పార్టీ ఎంపీలు 8మంది, ఇద్దరు కేంద్ర మంత్రులు, 8మంది ఎమ్మెల్యేలు ఉన్నా తెలంగాణ రైతులు యూరియా కోసం హరి గోసలు పడుతుంటే మీ కండ్లకు కనబడటం లేదా అంటూ ప్రశ్నించారు. పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ధర్నా ఆందోళన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు క్రమశిక్షణ కమిటీ నెంబర్ మల్లురవి కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ధర్నాలు ఆందోళనలు చేస్తేనే 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను తక్షణమే సరఫరా చేస్తాం అని కేంద్ర ప్రభుత్వం ప్రకటిం చినందని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రానికి యూరియా కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వం

### రాహుల్ గాంధీ పీఎం అయితేనే బీసీలకు మనుగడ

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరేందర్ గౌడ్



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 22 (నినాదం) :** బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా అడుగడుగున కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆరోపించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ బీసీల బద్ధ శత్రువు నరేంద్ర మోడీ అని ఆయన ఘాటుగా విమర్శించారు.రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే బీసీలకు మనుగడ సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సామాజిక సేవలో బీసీల పక్షాన ఎవరు ఉన్న వారికి బీసీల మద్దతు ఉంటుం దని స్పష్టం చేశారు. పార్లమెంట్ సభలలో బీసీల పక్షాన పోరాడింది రాహుల్ గాంధీ మాత్రమేనని నరేందర్‌గౌడ్ వెల్లడించారు. తాను ఏ పార్టీకి చెందిన వాడిని కాదని కేవలం బీసీ సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్నానని, భవిష్యత్తులో బీసీలు బాగుపడితేనే దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధి స్తుందని ఆయన అన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించి, భారత రాజ్యాంగంలో తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చా లని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం లోని బీసీలందరూ పార్టీలకతీతంగా ఐక్యమత్యంగా పోరా డితేనే 42 శాతం రిజర్వేషన్లు సాధించుకోవ చ్చునినరేందర్ గౌడ్‌స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆకుల లలిత, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బొబ్బిలి నర్సయ్య, జిల్లా అధ్యక్షులు నారా గౌడ్, ప్రధాన కార్యదర్శి కరిపి గణేష్, బీసీ సంక్షేమ సంఘం ఫోరం చైర్మన్ చిరంజీవులు, ఓయూ విద్యార్థి జేఏసీ చైర్మన్ ప్రవీణ్ కుమార్, యువజన అధ్యక్షులు రాజా గౌడ్, తంబాకు చంద్రకళ, బంటు బలరాం,నర్సింలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన పట్టణ మోటాడి రెడ్డి కార్యవర్గ సంఘం



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 22 (నినాదం) :** నిజామాబాద్ పట్టణ మోటడి రెడ్డి సంక్షేమ సంఘం నూతనంగా ఏర్పడిన కార్యవర్గ సంఘ సభ్యులు నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే డా.రేకులపల్లి భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మోటాడి రెడ్డి సంఘానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, సంఘాన్ని మన మంచి కార్యక్రమాలకు ఉపయోగించాలని సూచించారు. ఈ సందర్భంగా పట్టణ మొటడి రెడ్డి సంఘం అధ్యక్షులు గాధరి సంజీవరెడ్డి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి మోతే నవీన్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి, మురళి రెడ్డి,కార్యవర్గ సభ్యులు వినోద్ రెడ్డి, జగన్ రెడ్డి, గంగారెడ్డి, రవీందర్ రెడ్డి, సంఘ సలహాదారుడు గుడిపల్లి నాగిరెడ్డి, అన్నం సతీష్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, హన్మేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజాబహదూర్ వెంకట్ రాంరెడ్డి జయంతి వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి,ఆగస్టు 22 (నినాదం) :** నిజామాబాద్ నగరంలోని వినాయక నగర్ లో గల రాజాబహద్దూర్ వెంకట్ రాంరెడ్డి విగ్రహానికి పట్టణ మోటాడి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజ బహుదూర్ వెంకటరామిరెడ్డి జయంతిని పురస్కరించుకొని పూల మాల వేసి నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథులుగా నిజామాబాద్ జిల్లా సిపి సాయి చైతన్య, ఏసిపి రాజావెంకట్ రెడ్డి, రెడ్డి సంఘ సభ్యులు హాజరై నివాళులు అర్పించారు. సీపీ మాట్లాడుతూ వెంకట్ రాంరెడ్డి జీవితం అందరికి ఆదర్శమని, ఆయన పోలీస్ అధికారిగా కూడా పనిచేసాడని కొనియాడారు. పట్టణ మోటాడి రెడ్డి సంక్షేమ సంఘ అధ్యక్షులు గాధరి సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ రాజా బహుద్దూర్ వెంకటరామ్‌రెడ్డి సేవలు అమోఘమని అయన ముఖ్యంగా విద్యపై శ్రద్ధ వహించి పేద విద్యార్థులకు హాస్టల్ వసతులు చదువుకోవడానికి పాఠశాలలాపై దృష్టి వహించి ఆర్బీవీఆర్ఆర్ సంస్థలను నిర్మించి రెడ్డి సోదరులకు ఉపయోగ పడే విధముగా సంస్థలు నిర్మించారని తెలిపారు. ఆయన సేవలను స్మరించుకొంటూ మనం కూడా పదిమందికి ఉపయోగేపడే విధముగా సేవ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ మోటాడి రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి మోతే నవీన్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, రెడ్డి ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు అంతి రెడ్డి విజయపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి, మురళి రెడ్డి, కార్యవర్గ సభ్యులు సాయరెడ్డి, వినోద్ రెడ్డి, మూల జనార్ధన్ రెడ్డి,బేతి రవీందర్ రెడ్డి, గంగారెడ్డి, గుడిపల్లి నాగిరెడ్డి నల్లా సుభాష్ రెడ్డి, ల్యాబ్ గంగారెడ్డి, సతీష్ రెడ్డి, రాజరెడ్డి, శ్రీధర్ రెడ్డి, విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలపై బీజేపీ సచివాలయం ముట్టడి.. అరెస్టులను ఖండించిన నేతలు



**కల్వకుర్తి, ఆగష్టు 22 (నినాదం) :** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సచివాలయం ముట్టడి కార్యక్రమం రాష్ట్రవ్యా ప్తంగా ఉద్రిక్తత రేపింది. శుక్రవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా కల్వ కుర్తి భారతీయ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు బోడ నరసింహ, బిజెపి నాయకులు కృష్ణ గౌడ్, నీరుకంటి రాఘవేంద్ర గౌడ్, సురేందర్ గౌడ్, నరేష్ గౌడ్, శ్రీధర్, బలరాం లను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి అక్రమ నిర్బంధలకు గురిచేయడం బిజెపి తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈసందర్భంగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలను అంచవేయ డానికి పోలీసులు చేసిన అరెస్టులు ప్రజాస్వానికి విరుద్ధం. నిరుద్యోగుల కోసం చేస్తున్న పోరాటం ఎప్పటికీ ఆగదు. అక్రమ అరెస్టులు చేసి ఈ ఉద్యమాన్ని ఎవరు ఆపలేరని హెచ్చరించారు.బిజెపి నాయకులు కాంగ్రెస్ ప్రభు త్వంపై విచ్చుకుపడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమైన ఈ ప్రభుత్వం అవినీతి, అ ప్రజాస్వామిక విధానాలకు పాల్పడుతుంది. దీనిపై ప్రజా పోరాటం మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పరిపాలన అస్తవ్యస్తంగా మారింద న్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర పాలన పై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

## గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించాలి

### మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు





**దమ్మపేట,ఆగష్టు 22(నినాదం):** మండల పరిధిలోని పెద్ద గొల్లగూడెం గ్రామంలోగత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణంలో మండల ఫోటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీలకు నిర్వాహకుల ఆహ్వానం మేరకు మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు శుక్రవారం పాల్గొన్నారు. ఈక్రమంలో సరదాగా క్రీడాకారులతో క్రికెట్ ఆడుతూ అందర్నీ ఉత్సాహ పరిచారు. క్రీడా ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం సంతోషకరమైన విషయ మని, గెలిచినా ఓడిన ప్రయత్నం మాత్రం ఆపకూడదని సూచించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి పంచాయతీలో క్రీడా మైదానాలు ఉండాలని ఉద్దేశంతో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అద్భుతమైన నిర్ణయం తీసుకోవడం వల్ల నేడు ఇంత ప్రశాంతమైన క్రీడా ప్రాంగణంలో పోటీలు నిర్వహించగలుగుతున్నామని పేర్కొన్నారు. స్థానిక నాయకులు క్రీడా ప్రాంగణాన్ని మరింత అభివృద్ధి చేయాలని కోరారు. రానున్న మూడు సంవత్సరాల్లో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఈ క్రీడా ప్రాంగణాన్ని మరింత అభివృద్ధి చేసే ప్రయత్నం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ధారా యుగంధర్,మాజీవైస్ఎంపీపీ ధారా మల్లిఖార్జునరావు, అంకత ఉమామహేశ్వరరావు, రావుల శ్రీను, జలగం వాసు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు యాట్ల వెంకమ్మ, అబ్దుల్ జిన్నా, రావూరి వీరయ్య, దారా రాము తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 22 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో బిసికులాల ప్రజలకు 42% రిజర్వేషన్లను పార్లమెంట్ లో చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 23న హైదరాబాద్ ఇందిరా పార్క్ లో జరిగే ధర్నా లో బిసి కులాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దండి వెంకట్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించి 9వ షెడ్యూల్ లో చేర్చాలని గవర్నర్, రాష్ట్రపతికి, కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా తెలంగాణ రాష్ట్రంలో బిసి కులాల ప్రజల సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నదని దండి వెంకట్ తెలిపారు. రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ చేర్చాలని డిమాండ్ చేస్తూ బిసి కులాల ప్రజలు ఉద్యమించాలని విజ్ఞప్తి చేశారు.

## దుర్గాదేవికి కుంకుమ పూజలు



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగష్టు 22 (నినాదం) :** నగరంలోని గుమస్తా కాలొనిలో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి ఆలయంలో శుక్రవారం కుంకుమ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో కుంకుమపూజను ప్రతి శుక్రవారం నిర్వహించనున్నట్లు తెలిపారు.పూజకార్యక్రమంలో మహిళలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని ఆరాధిం చారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు అమందు విజయ్ కృష్ణ, కోశాధికారి ధాత్రిక వేణుగోపాల్, లవంగ సదాశివ, హరీష్, గంగోనె సంతోష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేకుండా రైతులకు అందుబాటులోకి తేవాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు




**ఖమ్మం, ఆగష్టు 22(నినాదం):** ఎన్నికలకు ముందు రైతు రాజ్యం, రైతుల్ని అన్ని రకాలుగా ముందుకు తీసుకెళ్తామని హామీలు ఇచ్చి, ఎన్నికల్లో గెలిచిన తర్వాత రైతులకు మొండి చేయి చూపిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. స్థానిక ఖమ్మం సుందరయ్య భవనంలో నంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సిపిఎం పాలేరు డివిజన్ కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు.ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అన్నారు. రైతుకు లాభం లేకపోగా నష్టం చేసే చర్యలు చేయడం సరైనది కాదని ఆయన అన్నారు. యూరియా కోసం రైతులు సొసైటీ దగ్గర బారులు తీరి నిలుచున్నారని అయినా యూరియా దొరకట్లేదని, కార్పొరేట్ సంస్థలతో మిలాఖత్ అయిన ప్రభుత్వాలు రైతులను అన్యాయం చేస్తున్నాయని ఆయన అన్నారు. వెంటనే అవసరం ఉన్న ప్రతి రైతుకు యూరియా అందిం చాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల తరపున సిపిఎం ఆందోళన చేస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ అకాల వర్షాలకు నియోజకవర్గ వ్యాప్తంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.పార్టీ జిల్లా నాయకులు బుగ్గవీటి సరళ మాట్లాడుతూ గ్రామ గ్రామాన స్థానికంగా సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని, వాటిని పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్యూర్ అయిందని ఆమె అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిపిఎం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, షేక్ బషీరుద్దీన్, మల్లెల సనుమంతరావు ఊరడి సుదర్శన్ రెడ్డి, కొమ్ము శీను, డివిజన్ నాయకులు తోటకూర రాజశేఖర్, గంగాధర్, వడ్లమూడి నాగేశ్వరరావు, నందిగామ కృష్ణ, సుమతి, తుళ్లూరు నాగేశ్వరరావు, దాసరి మహేందర్, అంగిరేకుల నరసయ్య, ప్రతాపనేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ నిధులను సమర్ధవంతంగా వినియోగించాలి

## పీఎం శ్రీ పాఠశాలపై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్ శ్రీజ



**ఖమ్మం,ప్రతినిధి ఆగస్టు22: (నినాదం):** జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలలకు కేటాయించిన నిధులు సమర్ధవంతంగా వినియోగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ లో శ్రీజ పీఎం శ్రీ పాఠశాలలపై సంబంధిత అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోనీ పీఎం శ్రీపాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన, పాఠశాల నిర్వహణ గ్రాంట్ క్రింద మంజూరు చేసిన నిధులను వినియోగించిన తీరు వివరాలను అందించాలని తెలిపారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు దేశంలో ఇతర ప్రాంతాల కళలు, సంస్కృతి పట్ల అవగాహన ఉండేలా కార్యక్రమాల అమలుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. పీఎం శ్రీ పాఠశాలలకు అందించిన నిధుల వినియోగానికి సంబంధించి పిపిఏ జనరేట్ చేయాలని సూచించారు. యూత్, ఎకో క్లబ్ నిధుల వినియోగం జాగ్రత్తగా వాడాలని అన్నారు. న్యూస్ పేపర్, మ్యాగజైన్ పిల్లలకు అవసరమైనవి పాఠశాలలకు వేయించాలని అన్నారు. పాఠశాల నిర్వహణ గ్రాంట్ నుంచి చిన్న, చిన్న మరమ్మత్తు పనులు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగ పద్మజ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, ఎల్.డి.ఎం, పీఎం శ్రీ పాఠశాల హెడ్ మాస్టర్ లు పాల్గొన్నారు

# సూపర్ సిక్స్ అంటూ ప్రచార ఆర్భాటం

**రాష్ట్రంలో పడకేసిన వ్యవసాయ శాఖ**

**రైతులకు యూరియా అందక ఆందోళన**

**మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి**



**నెల్లూరు,ఆగస్ట్22(నినాదం):** కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని గాలికి వదిలేసిందని వైసీపీ నేత, మాజీమంత్రి కాకాని గోవర్దన్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు సెట్టింగులు వేయించుకుని మా టలు చెప్పటం తప్ప రైతులకు చేసిందేమీ లేదన్నా రు. చంద్రబాబుకు పక్కవాళ్ళ పథకాలు కాపీ కొట్టటం తప్ప కొత్త పథకాలు ఇవ్వటం తెలియద ని కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ పచ్చి అబద్ధాలు చెబుతున్న చంద్రబాబు.. గత ప్రభుత్వ హయాం లో రైతుల కోసం ప్రణాళికాబద్ధంగా పని చేసిన జగన్.. లాభనష్టాలు బేరీజు వేసుకోకుండా రైతుల కోసం ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేశాం.. రైతులకు అనేక అబద్ధాలు చెప్పి అధికా రంలోకి వచ్చిన చంద్రబాబు మాపై తప్పుడు ప్రచారం చేశారని పేర్కొన్నారు. రైతు వేషం వేసి ఒక సెట్టింగ్ క్రియేట్ చేసి మాట్లాడటం.. నాలుగు అబద్ధాలు చెప్పి రావటం తప్ప, ఇంకా ఏం చేయడం లేదన్నారు. తన లాభం తప్ప రైతులను చంద్రబాబు పట్టించుకోడు అని వైసీపీ నేత కాకాణి విమర్శించారు. రాష్ట్రంలో అసలు వ్యవసా య శాఖ పని చేస్తుందా?.. ఒక్క పంటకు కూడా గిట్టుబాటు- ధరలు లేవు.. అతివృష్టి, అనావృష్టితో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.. పంటలు దెబ్బతిన్న చోట్ల కనీసం సమీక్షలు కూడా నిర్వ హించటం లేదు.. అన్నదాతల గురించి ఆలోచిం చని దుర్మార్గమైన ప్రభుత్వం అని పేరు తెచ్చుకు న్నారు.. చంద్రబాబు ప్రభుత్వంలో దోచుకోవ డానికి మాత్రమే కూటమి నేతలు ఉన్నారు.. యూరియా పక్కదారి పడుతుందని వాళ్ల పత్రిక ల్లోనే వార్తలు రాశారని కాకాణి గుర్తు చేశారు. ఇక, బూస్టర్ డోస్ యూరియా రైతులకు అందకపోతే పంటలు కూడా పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని కాకాణి అన్నారు. బ్లాక్ మార్కెట్ లో బస్తాకు 200 రూపాయలకు పైగా వసూలు చేస్తున్నారు.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్బీకే లా ద్వారా రైతులను అండగా ఉన్నాం.. రైతులు యూరియా విషయంలో ఏమీ చేయలేక వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుం ది.. యూరియా మొత్తం ముడుపులు తీసుకుని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టి రైతులను ముంచారని ఆరోపించారు. ఇవాళ రైతులు యూరియా దొరక్క ఎండనక, వానసనకా యూరియా కోసం పడిగా పులు కాయాల్సి వస్తుంది.. ఎరువుల సమృద్ధిగా ఉన్నాయని ఒకసారి చెప్తారు.. మరోసారి కొరత ఉందని ఒప్పుకుంటారు.. మీరు అసలు ఎరు వులు ఏ హోల్ సేలర్ ఇచ్చారో సమాధానం చెప్పా లని డిమాండ్ చేశారు. రైతుల్ని వ్యాపారులు దోచుకుంటుంటే మీరు తీసుకున్న చర్యలు ఏవి? అని గోవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు.


**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

HINDUJA HOUSING FINANCE

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015

**అనుబంధము-IV (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులు పూర్తైన తరువాత దిగువ తెలిపిన రుణగ్రహీత/లు/హామీదారు/లుకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. సదరు రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు నిబంధనలోని నిబంధన 8తో చదవబడే సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద వారికి సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూలీ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు **భౌతికముగా స్వాధీనం** చేసుకోవడమైనదని రుణగ్రహీత/లు/ హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు మరియు చిరునామా, దరఖాస్తుదారు నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | తేదీ నాటికి రావలసిన బకాయి మొత్తం | భౌతిక స్వాధీనత తేదీ |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ బాలరాజు లంకె ...రుణగ్రహీత, 2. శ్రీమతి మొగధారమ్మ లంకె ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డోర్ నెం. 10-41/1, నిజాంపట్నం, దేవాలయం దగ్గర, సెమీఅర్బన్, బాపట్ల, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా- 522314. రుణ నెం. AP/GNT/GNTR/A000000062. | 17-09-2024, రూ. 9,93,361/- (రూపాయలు తొమ్మిది లక్షల తొంభై మూడు వేల మూడు వందల అరవై ఒక్కటి మాత్రమే) | 06-08-2025 రూ. 11,92,194/- | 21-08-2025 |
| | ఆస్తి వివరణ: బాపట్ల జిల్లా, ఎస్ఆర్ఓ మంతెనవారిపాలెం, నిజాంపట్నం మం॥, నిజాంపట్నం గ్రా॥, నిజాంపట్నం గ్రామ పంచాయతీ ఏరియా, అసెస్‌మెంట్ నెం. 2637, డోర్ నెం. 14-37, డి.నెం. 431-15 వద్ద ఉన్న 170.66 చ॥గ॥లు లేదా 142.96 చ॥మీ॥ల విస్తీర్ణములోని గ్రౌండ్ ఫ్లోర్ భవనముతో కూడి భూమి మరియు 504 చ॥అ॥ల ఆర్.సి.సి. ప్లింత్ ఏరియా భవనము, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: లంకె విజయ కుమార్, లంకె లక్ష్మణ్, లంకె చిన్న గోకమేశ్వర రావ్ లకు చెందిన స్థలం, పడమర: మోపిదేవి పోతురాజు, మోపిదేవి నాగ రాజులకు చెందిన స్థలం, ఉత్తరం: లంకె సావిత్రి కి చెందిన స్థలం, దక్షిణం: పంచాయతీ సిసి రోడ్డు. | | | |
| 2 | 1. శ్రీ రవికుమార్ మంద ...రుణగ్రహీత, 2. శ్రీమతి కవిత మంద భర్త రవి కుమార్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డోర్ నెం. 1-153, అంగనవాడి కేంద్రం రోడ్డు దగ్గర, తడువోయ్ గ్రా॥, అచ్చంపేట (మం॥), గుంటూరు (జిల్లా), ఆంధ్రప్రదేశ్ - 522409. రుణ నెం. AP/GNT/GNTR/A000000144. | 15-05-2024, రూ. 8,94,540/- (రూపాయలు ఎనిమిది లక్షల తొంభై నాలుగు వేల ఐదు వందల నలభై మాత్రమే) | 22-08-2025 రూ. 11,18,342/- | 19-08-2025 |
| | ఆస్తి వివరణ: పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, క్రోసూర్ ఉప జిల్లా, అచ్చంపేట మం॥, తాడువాయి గ్రామ పంచాయతీ ఏరియా, తాడువాయి గ్రా॥, సర్వే నెం. 53, డోర్ నెం. 2-50, అసెస్‌మెంట్ నెం. 250, 145.2 చ॥గ॥ల విస్తీర్ణములోని ఆర్‌సిసి డాబా ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: యంపోగు భాస్కర రావ్‌కు చెందిన ఇల్లు, పడమర: పంచాయతీ బజార్, ఉత్తరం: కస్తాల శాంతయ్య కు చెందిన ఇల్లు, దక్షిణం: యక్కిరాల చంద్రశేఖర్‌కు చెందిన స్థలం. పైన పేర్కొన్న సరిహద్దులలోపల 145.2 చ॥గ॥లు లేదా 121.96 చ॥మీ॥ల స్థలంలోని ఆర్‌సిసి డాబా ఇల్లు 900 చ॥అ॥లు. | | | |

ప్రదేశం: విజయవాడ, తేదీ: 23.08.2025, సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


## అమరావతిపై వైకాపా నేతలు దుష్ప్రచారం

**-మానుకోకుంటే ప్రజలే ఛీ కొడతారు: నారాయణ**

**అమరావతి,ఆగస్ట్22(నినాదం):** అమరావతిపై వైకాపా నేతలు దుష్ప్రచారం మానుకోవాలని మంత్రి నారాయణ సూచించారు. లేకుంటే ప్రజలు ఛీత్కరించుకుంటారని అన్నారు. కొండవీటి వాగు వద్ద సమస్య ఏంటో తెలుసుకోకుండా దుష్ప్రచారం చేశారని మంత్రి నారాయణ మండిపడ్డారు. రాజధానిలో నీరుకొండ వద్ద కొండవీటి వాగును శుక్రవారం ఆయన పరిశీలించారు. వెస్ట్ బైపాస్ బ్రిడ్జి కింద వాగు.. ప్రవాహానికి 25 అడుగుల లోతులో ఉండాలని అయితే, పూర్తిగా మట్టితో నిండిపోవడంతో నీళ్లు వెనక్కి వచ్చాయని చెప్పారు. అధికారులు స్పందించి రోడ్డుకు గండికొట్టి నీటిని బయటకు పంపించారని చెప్పారు. నిజాలు తెలుసుకోకుండా పనిగట్టుకొని దుష్ప్రచారం చేయడం సరికాదు. అమరావతిలో ఎంత వరద వచ్చినా ఇబ్బంది లేకుండా నెదర్లాండ్స్ వాళ్లు డిజైన్ చేశారు. రాజధాని పనులు జరుగుతుండటంతో ఇలా జరిగింది. ఒక కంపెనీ వాళ్లు తమ ఆఫీసుకు వెళ్లేందుకు వాగుమీద రోడ్డు వేసేశారు. వర్షాలకు ముందు మట్టి తొలగించి ఉంటే సమస్య ఉండేది కాదు. రోడ్డుకు గండి పెట్టిన 24 గంటల్లోనే మొత్తం నీళ్లు వెళ్లిపోయాయి. అమరావతిని ఆపాలని చూస్తే ప్రజలే ఛీ కొడతారని నారాయణ అన్నారు.

## ధవళేశ్వరం వద్ద గోదావరి ఉధృతి

**దిగువకు నీటిని విడుదల చేసిన అధికారులు**

**రాజమహేంద్రవరం, ఆగస్ట్ 22(నినాదం):** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహం ప్రమాదకర స్థాయిలో ఉంది. తెల్లవారుజామున అధికారులు రెండో నెంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. దీంతో పరివాహక ప్రజలను అప్రమత్తం చేశారు. స్కూళ్లకు కూడా పలు ప్రాంతాల్లో సెలవులు ఇచ్చారు. సముద్రంలోకి 13 లక్షల క్యూసెక్కుల వరద నీరు విడుదల చేస్తున్నట్లు- హెడ్ వర్క్స్ ఈఈ జి. శ్రీనివాసరావు వెల్లడించారు. సాయంత్రానికి బ్యారేజీకి 14 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చే అవకాశమున్నట్లు- ఆయన తెలిపారు. ప్రస్తుతం ధవళేశ్వరం ఆనకట్ట వద్ద 14.10 అడుగుల నీటిమట్టం నమోదైంది. గోదావరి నదీపాయలు వశిష్ఠ, వైనతేయ, గౌతమి నదీపాయలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పి. గన్నవరం మండలంలోని నాలుగు లంక గ్రామాల ప్రజలు మరపడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. వరద ఉధృతి దృష్ట్యా ఆయా గ్రామాల్లోని విద్యార్థులకు తహసీల్దార్ సెలవులు ప్రకటించారు. వరద ప్రవాహం కొనసాగే అవకాశం ఉండటంతో లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది.

## పిఠాపురంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

**మహిళలకు చీరెలు పంపిణీ చేసిన నాగబాబు సతీమణి**

**కాకినాడ, ఆగస్ట్ 22(నినాదం):** పిఠాపురం శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి దేవస్థానంలో జనసేన ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. పాదగయ పుణ్యక్షేత్రానికి అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. ఎమ్మెల్సీ నాగబాబు సతీమణి పూజల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 10,000 మంది మహిళలకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చీరలు పంపారు. పూజా కార్యక్రమం అనంతరం మహిళలకు చీర, కుంకుమ కిట్లను పంపిణీ చేశారు.జనసేన ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ఈ పూజల్లో ఎమ్మెల్సీ నాగబాబు సతీమణి పద్మజ పాల్గొని వ్రతమాచరించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంపించిన చీరలు, పసుపు, కుంకుమ కిట్లను ఆమె పంపిణీ చేశారు.

## బిజెపికి బీటీమ్‌గా వైసిపి

**ముసుగు తొలగిందన్న షర్మిల**

**విజయవాడ, ఆగస్ట్ 22(నినాదం):** బిజెపికి వైసిపి పార్టీ బిటీమ్ అని నిజ నిర్ధారణ జరిగిందని ఏపి పిసిసి అధ్యక్షురాలు షర్మిల తెలిపారు. బీజెపి ముందు వైసిపి ముసుగు మళ్లీ తొలగించిందని అన్నారు. ఈ సందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడుతూ..ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఎన్డియే అభ్యర్థికి మద్దతుతో మరోసారి తేటతెల్లమైందని, రాష్ట్రంలో ప్రతిపక్షం ముసుగులో ఉన్నది కూడా నరేంద్ర మోడీ పక్షమే తేలిందని ఎద్దేవా చేశారు. అవినీతి కేసులకు భయపడి బిజెపికి వైసిపి మళ్లీ దాసోహం అంటోందని మండిపడ్డారు. ఓటు- చోరితో (÷ఎష౹ షఠ౹÷బిష) రాజ్యాంగం ఖూనీ అయ్యేది వైసిపికి కనిపించడం లేదా? అని విమర్శించారు. ఒక తెలుగు బిడ్డ, న్యాయ నిపుణుడు సుదర్శన్ రెడ్డిని ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెడితే మద్దతు ఇవ్వలేరా?, తెలుగు ప్రజలకు చేసిన ద్రోహం కాకపోతే మరేంటో వైసిపి చెప్పాలని షర్మిల నిలదీశారు.


## పవన్‌తో అటవీ సిబ్బంది భేటీ

**అమరావతి,ఆగస్ట్22(నినాదం):** శ్రీశైలంలో టీడీపీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తన అనుచరులతో కలిసి... ఫారెస్ట్ సిబ్బందిని అర్ధరాత్రి కార్లలో తిప్పుతూ చిత్రహింసలకు గురి చేయటం కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్.. ఎమ్మెల్యే బుడ్డాపై కేసు నమోదు చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. శుక్రవారం అటవీశాఖ మంత్రి అయిన పవన్ కళ్యాణ్ ను కలిసి తమ గోడు విన్నవించుకున్నారు ఫారెస్ట్ సిబ్బంది. ఇదిలా ఉండగా.. ఈ కేసులో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని ఏ2 గా చేర్చి.. జనసేన నేత అశోక్ రౌత్ ను ఏ1 గా చేర్చడం హాట్ టాపిక్ గా మారింది. ఇద్దరిపైనా బెయిలబుల్ కేసులు పెట్టడం గమనార్హం. అయితే.. టీ-డీపీ ఎమ్మెల్యేను తప్పించేందుకే ఈ కేసులో ఏ2 గా చేర్చారని, తమ పార్టీ నేతను ఏ1 గా చేర్చారని ఆరోపిస్తున్నారు జనసేన శ్రేణులు.

## పర్యాటకంగా కొండపల్లి ఖిల్లా, భవానీ ద్వీపం అభివృద్ధి

**వాటిని ఆకర్షణీయంగా తీర్చి దిద్దాలి**

**అధికారులతో కలెక్టర్ లక్ష్మీశ సమీక్ష**



**విజయవాడ,ఆగస్ట్22(నినాదం):**జిల్లాలో అత్యంత ప్రాచుర్యం పొందిన కొండపల్లి ఖిల్లా, భవానీ ద్వీపం, గాంధీ హిల్, డా. బీఆర్ అంబేద్కర్ స్మృతివనం, మొగల్రాజపురం గుహలు, మూలపాడు బట్టర్‌ఫ్లై పార్కు వంటి పర్యాటక ప్రాంతాలతో పాటు- కనకదుర్గమ్మ దేవాలయం, గుణదల మేరీమాత, పెనుగంచిప్రోలు తిరుపతమ్మ ఆలయం, వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, జగ్గయ్యపేట సమీపంలోని తిరుమలగిరి వెంకటేశ్వరస్వామి ఆలయం వంటి అనేక ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాలను పర్యాటకులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. కలెక్టరేట్‌లో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు-చేసిన ఇగ్నైట్ సెల్‌ను శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజధాకి గేట్‌వే అయిన ఎన్‌టీ-ఆర్ జిల్లాలో పర్యాటకులు, సందర్శకుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందన్నారు. రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి అనేక మంది విజయవాడ నగరానికి విచ్చేస్తున్న తరుణంలో పర్యాటక ప్రాంతాల్లో పర్యటించేలా పర్యాటకులను ఆకర్షించాల్సిన అవసరముందన్నారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి మంచి అవకాశాలు ఉన్నాయని.. ఈ నేపథ్యంలో పర్యాటక, సాంస్కృతిక, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశాలను పర్యాటకులు సందర్శించేలా ప్రత్యేక టూర్ ప్యాకేజీలు అందుబాటు-లోకి తెచ్చేందుకు ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. భవానీ ద్వీపాన్ని పర్యాటకులతో పాటు- నగరవాసులు సందర్శించేందుకు వీలుగా వారాంతాల్లో వినోద, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు- వివిధ వర్గాల్లో ప్రతిభను వెలికితీసే పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. రానున్న దసరా మహోత్సవాల్లో విజయవాడ ఉత్సవాన్ని నిర్వహించనున్నామని, ఈ సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలు విజయవాడ నగరానికి వన్నెతెచ్చే రీతిలో ఉంటాయన్నారు. విద్యలవాడ విజయవాడ నగరంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందడం ద్వారా జిల్లాను పర్యాటక హబ్‌గా మార్చేందుకు, పర్యాటక శాఖతో పాటు- ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో కార్యాచరణను రూపొందించి ముందడుగు వేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప పాల్గొన్నారు.

# ఏ ఒక్కరి పెన్షన్ తొలగించలేదు

**వైకాపా దుష్ప్రచారాన్ని తిప్పికొట్టిన మంత్రి**



**అమరావతి,ఆగస్ట్22(నినాదం):** ప్రభుత్వం అర్హుల పెన్షన్లు తొలగిస్తోందని గత కొన్ని రోజులుగా గగ్గోలు పెడుతున్న వైసీపీ పార్టీ నేతల ఆరోపణలను ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తిప్పికొట్టారు. అవన్నీ పూర్తిగా అవాస్తవాలేనని కొట్టిపడేస్తూ పెన్షన్ల విషయంలో ఎలాంటి తొలగింపులు లేవన్నారు. ప్రభుత్వ విధివిధానాలపై స్పష్టత ఇచ్చారు. కూటమి అధికారం చేపట్టి 15 నెలలు కావొస్తోందని.. ఈ వ్యవధిలో ఒక్క పెన్షన్ కూడా తొలగించలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం 65 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నామని వెల్లడించారు. గత కొన్ని రోజులుగా 4 లక్షల 50 వేలు పెన్షన్లను తొలగించారంటూ వైసీపీ తీవ్ర ఆరోపణలు చేస్తోందని.. దమ్ముంటే ఆధారాలు ఇవ్వాలని సవాల్ విసిరారు. శుక్రవారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పేదరికం నుంచి ప్రజలు బయటకు రావాలని ప్రభుత్వం పెన్షన్ ఇస్తోందని అన్నారు. వృద్ధాప్య పెన్షన్ తీసుకుంటు-న్న చాలామంది సంతృప్తిగా, ఆనందంగా ఉన్నారని తెలిపారు. భర్త చనిపోతే భార్యకు కూడా పెన్షన్ ఇస్తున్నామని.. కానీ, అనర్హులకు పెన్షన్లు రావని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో నకిలీ సర్టిఫికేట్లతో దివ్యాంగుల పెన్షన్ కోసం చాలామంది నమోదు చేసుకున్నారని.. అందుకే 80 వేల మందికి నోటీ-స్ ఇచ్చామని అన్నారు. తగిన సర్టిఫికెట్ చూపిస్తే తిరిగి పెన్షన్ వస్తుందని స్పష్టం చేశారు. అర్హులకు మాత్రమే పెన్షన్ ఇవ్వాలనేది కూటమి ప్రభుత్వం ఉద్దేశమని వెల్లడించారు. 9 నెలల నుంచి పెన్షన్ వెరిఫికేషన్ ప్రాసెస్ జరుగుతోందని..7 లక్షల 95 వేల మంది పెన్షన్ వెరిఫికేషన్ ఇప్పటికే పూర్తయినట్లు- మంత్రి కొండపల్లి పేర్కొన్నారు. హెల్త్ పెన్షన్ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ అధికారులు తనిఖీ చేస్తారని చెప్పారు. 20 వేల మంది డిసేబుల్ లిస్టులో పడిపోయారని.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరినీ వృద్ధాప్య పెన్షన్‌లోకి కన్వర్ట్ చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.

# ఎరువుల కొరత లేకుండా చర్యలు

**కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు**

**విజిలెన్స్ అధికారులను అప్రమత్తం చేసిన సిఎం**

**ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కలెక్టర్లకు సిఎస్ ఆదేశం**




**అమరావతి,ఆగస్ట్22(నినాదం):** రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందుల లభ్యత, సరఫరా అంశంపైనా సీఎం సమీక్ష చేశారు. ఎరువుల కొరత అనే సమస్య లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, దారి మళ్లించినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిలెన్స్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎరువులు దారి మళ్లకుండా, ధర పెరగకుండా చూడాలని సీఎం సూచించారు. ఎరువుల కొరత అనే సమస్య ఉన్నట్లు- ఎక్కడ నుంచి సమాచారం వచ్చినా...రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. యూరియా సరఫరా విషయంలో రైతులు ఆందోళన చెందొద్దని వ్యవసాయ శాఖ భరోసా ఇస్తోంది. అవసరానికి మించి ఎరువులు అందుబాటు-లో ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. గత ఖరీఫ్ సీజన్ కంటే ప్రస్తుత ఖరీఫ్ సీజన్లోనే ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని అధికారులు చెప్పారు. గతం కంటే ఇప్పుడు ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. అలాగే రైతులు కూడా అవసరానికి తగ్గట్టే యూరియాను కొనుగోలు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. రైతుల ఎరువుల అవసరాలను తీర్చేందుకు... సమయానికి, సమృద్ధిగా ఎరువులు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తోందని వ్యవసాయ శాఖ స్పష్టం చేస్తోంది. క్షేత్రస్థాయిలో యూరియా, ఎరువుల కొరత లేకుండా ఉండేలా విజిలెన్స్ నిఘా పెట్టిందని చెప్పారు. అలాగే ధరలు పెరగకుండా చూస్తున్నామని అధికారులు చెబుతున్నారు. 2025 ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో ఎరువుల వినియోగం గణనీయంగా పెరిగింది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ ప్రణాళికలతో ఎరువుల సరఫరా చేపట్టింది. గత ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 8,76,928 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించగా, ఈ సంవత్సరం అదే కాలానికి 10,96,239 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగమయ్యాయి. అంటే, గత సంవత్సరం కంటే 2,19,311 మెట్రిక్ టన్నులు అధికంగా ఎరువులను రైతులు కొనుగోలు చేశారు. యూరియా వినియోగం 2024లో 3,74,290 మెట్రిక్ టన్నుల నుంచి ఈసారి 4,57,727 మెట్రిక్ టన్నులకు పెరిగింది. ఇది 83,436 మెట్రిక్ టన్నుల అధిక వినియోగాన్ని సూచిస్తోందని వ్యవసాయ శాఖ వెల్లడించింది. డీఏపీ వినియోగం 1,17,582 మెట్రిక్ టన్నుల నుంచి 1,37,884 మెట్రిక్ టన్నులకు పెరిగి 20,302 మెట్రిక్ టన్నుల పెరుగుదల కన్పిస్తోన్న విషయాన్ని అధికారులు వివరిస్తున్నారు. పొటాష్ వినియోగం 39,054 మెట్రిక్ టన్నుల నుంచి 54,276 మెట్రిక్ టన్నులకు పెరిగి 15,222 మెట్రిక్ టన్నుల మేర పెరిగిందని అధికారులు చెబుతున్నారు. ఇక కాంప్లెక్స్ ఎరువులు 2,83,866 మెట్రిక్ టన్నుల నుంచి 3,74,229 మెట్రిక్ టన్నులకు చేరి 90,363 మెట్రిక్ టన్నుల వినియోగం ఎక్కువైంది. సూపర్ ఫాస్ఫేట్ వినియోగం కూడా 62,136 మెట్రిక్ టన్నుల నుంచి 72,123 మెట్రిక్ టన్నులకు పెరిగి 9,987 మెట్రిక్ టన్నుల పెరుగుదల కనబరిచిందని అధికారులు చెప్పారు. యూరియా...ఎరువుల కొరత రాకుండా నెలవారీ సరఫరా ప్రణాళికలు అమలు చేసి, అవసరమైన సమయంలో అవసరమైన పరిమాణంలో ఎరువులు అందుబాటు-లోకి తీసుకువస్తున్నామని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. కొందరు రైతులు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేస్తున్నారని దీని వల్ల ఇబ్బందులు వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. ఖరీఫ్ సీజన్ కోసమే కాకుండా.. రబీ సీజన్ నిమిత్తమూ ఇప్పుడే ఎరువులను కొనుగోలు చేస్తున్నట్టు- తాము గుర్తించినట్టు- అధికారులు వివరిస్తున్నారు. రబీ సీజన్లో కూడా ఎరువులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని... రబీ సీజన్ నిమిత్తం 9.22 లక్షల మెట్రిక్ టన్నుల మేర ఎరువులు ఏపీకి కేటాయించారని అధికారులు చెబుతున్నారు. రైతులకు యూరియా సరఫరాలో ఇబ్బంది లేకుండా ఉండేలా అందుబాటు-లో ఉంచామని వెల్లడిస్తున్నారు. యూరియా, ఎరువుల సరఫరా ఎక్కువగా ఉందని అధికారులు వివరించారు. ఇంతే కాకుండా.. రైతులకు మరింత భరోసా కల్పించేలా మార్క్ ఫెడ్ కు ఎరువుల కేటాయింపులను పెంచుతున్నామని వ్యవసాయ శాఖ అధికారులు చెప్పారు. అందుబాటులో ఉన్న ఎరువుల్లో ఇకపై 70 శాతం ఎరువులను మార్క్ ఫెడ్ కు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఎరువుల సరఫరా విషయంలో నిత్యం ట్రాకింగ్ పెట్టేలా చూడాలని... బ్లాక్ మార్కెట్టుకు తరలించిన వారిపై కేసులు పెట్టాలని.. ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు.

# వ్యర్థాల పునర్వినియోగంతో విలువైన ఉత్పత్తులు



**విజయవాడ,ఆగస్ట్22(నినాదం):** వ్యర్థాలను రీసైక్లింగ్, పునర్వినియోగం, సృజనాత్మక మార్పుల ద్వారా విలువైన ఉత్పత్తులుగా మార్చొచ్చని, ఆ దిశగా అడుగులు వేస్తే పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ డా. పి. క్రిష్ణయ్య అన్నారు. రాష్ట్రంలో వివిధ పరిశ్రమలూ, వ్యవసాయ రంగం, పశుసంవర్థక శాఖ, మత్స్య తదితర రంగాల నుంచి వచ్చే వ్యర్థాలను నిరుప యోగంగా నేలపాలు చేయకుండా... సందప సృష్టించే వనరు గా భావిం చాలని ఆకాంక్షించారు. ఆ వనరులు వినియోగించుకుని ఉపాధిని పెంచుకుం టూ ఆర్థికం గా ఎదిగేందుకు మంచి అవకాశాలు ఎలా కల్పిం చాలనే ఉద్దేశం తో- వివిధ రంగాలకు సంబంధిం చిన వ్యర్థాలు ఎంత వస్తున్నాయి? వాటిని ఎలా వాడుతున్నారు? ఏ విధంగా పునర్వినియోగంలోకి తీసుకురావాలి? కొత్తగా ఎలాంటి పరిశ్రమలు నెల కొల్పాలి? తద్వారా పర్యావరణాన్ని ఎలా కాపాడు కోవచ్చు అనే అంశం పైన విజయవాడలోని కాలు ష్య నియంత్రణ మండలి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం వర్క్ షాపు జరిగింది. పీసీబీ ఛైర్మన్ డా.పి.క్రిష్ణయ్య, మెంబర్ సెక్రటరీ ఐ.ఎఫ్.ఎస్ శ్రీ శరవణన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వ్యవసాయ, పశు సంవర్ధక, పాడి అభివృద్ధి మరియు మత్స్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ తోపాటు- వ్యవసాయ శాఖ ఇతర ఉన్నతాధికా రులూ, విశ్వవిద్యాల యాల ఉపకులపతులూ హాజర య్యారు. వ్యవసాయం, ఆక్వా, పాడి పరిశ్రమ, పౌల్ట్రీ తదితర రంగాల్లో ఏ మేరకు వ్యర్థాలు ఉత్పన్నమ వుతున్నాయి, వాటిని ఎలా నిర్వహిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయో వివరించారు పీసీబీ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ ఎం. రాజశేఖర్. వర్క్ షాపులో పాల్గొన్న నిపుణులూ తమ తమ రంగాల్లో ఎదురయ్యే సవాళ్లను చర్చించడంతో పాటు- తగిన సూచనలు చేశారు. గ్రామ స్థాయిలో వ్యర్థాలకు అడ్డు కట్ట వేయడంతోపాటు- ఆయా రంగాల్లో మెరుగైన రీసైక్లింగ్ యూనిట్ల ఏర్పాటు- తో- అటు- వ్యర్థాల భారం తగ్గుంది. ఇటు- ఉపాధి అవకాశాలూ మెరుగై ఆర్థిక వనరులు సమకూరుతాయని వారంతా తెలియజేశారు. ఈ సందర్భంగా పీసీబీ ఛైర్మన్ క్రిష్ణయ్య మాట్లాడుతూ... 'మంత్రివర్గ సమావేశంలో ఆమోదం పొందిన రీసైక్లింగ్ పాలసీ ద్వారా పర్యావరణ అనుకూల పరిశ్రమలు ఎక్కువగా వస్తాయి. రీసైక్లింగ్ కు అదనపు ప్రోత్సా హకాలు ఇవ్వటం ద్వారా అనుబంధ పరిశ్రమలు రాష్ట్రంలో ఎక్కువగా పెట్టేం దుకు అవకాశం ఏర్పడుతుంది' అన్నారు. అంతేకాక, వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులను అవలంబించడంలో భాగంగా మల్చింగ్ ఫిల్మ్, డ్రిప్ ఇరిగేషన్ లో సన్నటి ప్లాస్టిక్ పైపులు, మత్స్య రంగంలో మత్స్యకారులు వాడని వలలు, ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలు, హార్టికల్చర్ లో ఎ÷-లాస్టిక్ తో రూపొందించిన షేడ్ నెట్ల వాడకం వల్ల నేల తల్లికి ఎంతో హాని జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాటి తయారీలో ప్రత్యామ్నాయ మార్గాలను అవలంబిం చాలని వ్యవసాయ శాఖ అధికారులను కోరారు.

# దేశానికి రోల్ మోడల్‌గా నైపుణ్య పోర్టల్

**అమరావతి,ఆగస్ట్22(నినాదం):**ఓవైపు సంక్షేమం.. మరోవైపు అభివృద్ధిపై ఫోకస్ పెట్టిన ప్రభుత్వం.. కొత్త ఉద్యోగాలు సృష్టించేందుకు చర్యలు తీసుకుం టుంది.. ఇక, ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం యువ త, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురానున్న నైపుణ్యం పోర్టల్ ను దేశానికే రోల్ మోడల్ గా నిలిచేలా తీర్చిదిద్దాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో నైపుణ్య విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి నారా లోకేష్.. ఈ సందర్భంగా నైపుణ్యం పోర్టల్ ను మెరుగ్గా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న చర్యలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.. సెప్టెంబర్‌లో నైపుణ్యం పోర్టల్ ప్రారంభానికి అవసర మైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..పీఎం ఇంటర్నషిప్ స్కీమ్‌తో నైపుణ్యం పోర్టల్ ను అనుసంధానించాలని సూచించారు నారా లోకేష్. నైపుణ్యం పోర్టల్ డెమోను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ పరిశీలించారు. దేశంలో ఎక్కడా ఇలాంటి పోర్టల్ ను అభివృద్ధి చేయలేదన్నారు లోకేష్.. రాష్ట్రంలోని నైపుణ్య కేంద్రాలతో పాటు- న్యాక్, సీడాప్ ను పోర్టల్ తో అనుసం ధానించనున్నట్లు- అధికారులు వివరించారు. ఏడాదికి 50 వేల మంది యువతకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటు-ందని తెలిపారు. ఇప్పటికే 36 రంగాలకు సంబంధించి 3 వేలకు పైగా జాబ్ కేటగిరీలను పోర్టల్‌లో ఎన్ రోల్ చేసిన ట్లు- అధికారులు వివరించారు.. పరిశ్రమ అవస రాలకు తగ్గట్లు-గా యువతను సన్నద్ధం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆదేశించారు. ఇదే సమావేశంలో ఇంటర్ విద్యకు సంబంధించిన పలు అంశాల పై చర్చించారు. దృష్టి లోపం గల విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో చేరేందుకు అనుమతి మంజూరు చేసారు. వారికి మరిన్ని సదుపాయాలు కల్పించాలని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు..



# ప్రసాజ్వామ్యంలో నిరంకుశం పనికిరాదు !

సంపాదకీయం

ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భావించే భారతదేశంలో ఆరోగ్యకరమైన రాజకీయ వాతావరణం లేకుండా పోతోంది. అధికారం చేపట్టిన నేతలు నిరంకుశమనే విషసంస్కృతిని పెంచి పోషిస్తున్నారు. అన్ని వ్యవస్థలతో పాటు మీడియా పైనా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. తాము కోరుకున్నది మీడియాలో రావాలన్న అహంకారంతో ఉన్నారు. లేకుంటే మాకు వ్యతిరేకంగా మీడియా కథనాలు రాస్తోందని అక్కసు వెళ్లగక్కుతున్నారు. అలాగే మీడియా సంస్థలపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారు. మీడియా ప్రతినిధులను దరిదాపుల్లోకి రాకుండా చూస్తున్నారు. సొంత మీడియాలను ప్రోత్సహిస్తూ..డబ్బా కొట్టుకుంటున్నారు. అహంకారం పతన హేతవు... ఇది అందరికీ తెలుసు.. కానీ మోడీ, మమతా బెనర్జీ, కెసిఆర్,జగన్ వీరంతా అహంకార పాలకులుగా నిలిచిపోతారనడంలో సందేహం లేదు. మోడీ దేశానికి ఏమీచేయలేదని.. మోడీ అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని అధికారంలో ఉండగా కెసిఆర్ తరచూ మండిపడుతూ వచ్చారు. కానీ కెసిఆర్ అంతకు మించిన అహంకారి అని తెలంగాణలో ఎవరిని అడిగినా చెబుతారు. ఇప్పుడాయన కేవలం తను సృష్టించుకున్న ఏకాంతంలో గడుపుతున్నారు. ప్రజల్లో ఎక్కడా కానరావడం లేదు. ఆయన ఎవరినీ దరిచేరనీయరన్నది కూడా అంతే నిజం. అధికారంలో ఉండగా జనగ్ కూడా అదే తరహాలో ఐదేళ్లు అధికారం ఏలారు. జనాలను దూరంగా పెట్టారు. నిజానికి ప్రజాస్వామ్యంలో అహంకారం, నిరంకుశం పనికిరాదు. మోడీ గురించి విమర్శలు చేస్తున్న ఇండియా కూటమి నేతలు తమగతాన్ని కూడా గుర్తు చేసుకుంటే మంచింది. తమవైపు కూడా జనం చూస్తారని గుర్తించాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళ్లు..వారిచ్చే ఓటుతో నిరంకుశంగా కాకుండా.. ప్రజాస్వామ్య యుతంగా పాలన సాగించాలి. ఓట్లేసుకోవడం ఎలాగో తెలుసుకుని రాజ్యమేలుతున్న మన రాజకీయ నేతలు అధికారంలోకి రాగానే ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కేస్తున్నారు. ప్రజలను పురుగుల్లా చూస్తున్నారు. పోలీసులను తమ గుప్పిట్లో పెట్టుకుని పాలన చేస్తున్నారు. ప్రజల చెంతకు రావడం, వారి గురించి తెలుసుకోవడం అన్నది మరచి పోయారు. ఇలా జరుగుతుందని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మహాశయుడు ఆనాడు ఊహించి ఉండరు. లేకుంటే ఎక్కడో ఒక దగ్గర చెక్ పాయింట్ పెట్టేవారు. ప్రజలకు చేరువగా ఉండాల్సిన నేతలు ప్రస్తుతం గిరిగీసుకుని తమ బంగళాలు దాటి రావడం లేదు. ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. దేశంలో మిగతా నేతల సంగతెలా ఉన్నా... మోడీ, కెసిఆర్, జగన్‌లు అహంకారంలో తారాస్థాయికి చేరుకున్నారు. నిరంకుశంలో హిట్లర్, మోస్సోలీలను మించారు. మోడీని ప్రశ్నించే ముందు ఈ విషయాలను తమకు తాముగా ప్రశ్నించుకుంటే బాగుండేది. ఇకపోతే తెలంగాణలో కెసిఆర్‌కు ముందు సిఎంలుగా పనిచేసిన వారెవరూ ఎవరు కూడా ఇంత నిరంకుశంగా లేరు. దివంగత ప్రజాయుద్ధనౌక గద్దర్, కోదండరామ్ తదితర తెలంగాణ ఉద్యమకారులను కూడా కెసిఆర్ దూరం పెట్టిన విషయాన్ని జనం చూశారు. ఉమ్మడి ఎపిలో చెన్నారెడ్డి లాంటి నేత కూడా ఇంత నిరంకుశంగా పాలించ లేదు. దివంగత వైఎస్ కూడా ఎప్పుడూ ప్రజల్లో ఉండేవారు. ఇప్పుడు విభజన తరవాత అటు కెసిఆర్, ఇటు జగన్ పాలనా పగ్గాలు చేపట్టాక నిరంకుశంగా వ్యవహరించడంతో పాటు ఎదుటి పార్టీలను, వ్యక్తులను గంజిలో ఈగ తీసినట్లుగా వ్యవహరించారు. రాష్ట్రాలను అప్పులకుప్పగా తయారు చేశారు. అందుకే జనం వారిని కూడా నిరంకుశంగానే దూరం పెట్టారు. ప్రజాసంక్షేమం పేరుతో డబ్బుల పందేరంతో ఖాజానాను ఊడ్చేస్తున్న నాయకులు ఎప్పటికైనా జవాబుదారీగా ఉండాల్సిందే.

**అధికారంలో ఉన్న వారు నిజంగా మంచి పనులు చేస్తే ప్రజలు వారిని దూరం పెట్టరు. ప్రజలు నానా అవస్థలు పడుతున్నా వాటిపై పట్టింపు లేకుండా పాలన సాగిస్తున్నారు.**

ఇక బిజెపి విషయానికి వస్తే..అన్ని రాష్ట్రాల్లో పాగా వేయాలన్న సంకల్పం ఉంటే మంచిదే. అందుకు మంచి పనులు చేస్తే చాలు. ప్రజలకు ఉద్యోగ,ఉపాధి కల్పించి, జిఎస్టీ వాయింపులు లేకుండా చేసి, ధరలను అదుపులో పెట్టగలిగితే ప్రజలే నేరుగా వచ్చి ఓటేసి బిజెపిని అక్కున చేర్చుకుం టారు. అలా జరగడం లేదు కనుకనే హిమాచల్, కర్నాటకలో దెబ్బకొట్టారు. ఈ క్రమంలో మోడీ కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి. తమ పాలన అంతా బ్రహ్మాండంగా ఉందన్న అహంకారంలో ప్రధాని మోడీ ఉన్నారు. ఎంతో గొప్ప పాలన అందిస్తున్నామని చాటుకుంటున్నారు. త్వరలోనే రెండు రాష్ట్రాలలో జరుగ బోయే అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కోవాల్సి ఉంది. ఈ ఎన్నికలకు ముందు అయినా బిజెపిని ప్రజలకు చేరువ చేసేలా మోడీ ప్రజలకు చేరువ కావాలి. ప్రజాస్వా మ్యాన్ని, హక్కులను, న్యాయాన్ని ప్రభుత్వాన్ని, వ్యవస్థలను కాపాడుకోవాల్సి ఉంది. పాలకులు ఇది గమనించి తమపనితీరును మెరుగు పర్చుకుంటే మంచిది. అలాకాకుండా నాయకలు తమ అహంకాన్ని వీడక పోతే కాలగర్భంలో కలసిపోక తప్పదు. ప్రజలతో మంచి అనిపించుకునేలా నిర్ణయాలు తీసుకోవాలి. కేంద్రంలో అయినా రాష్ట్రాల్లో అయినా పాలకులు నిజాయితీగా సాగాలి. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలి.


## పార్లమెంట్ వద్ద భద్రతా వైఫల్యం

భద్రతా సిబ్బంద కళ్లుగప్పి గోడదూకిన ఆగంతకుడు
వెంటనే అప్రమత్తం అయిన పట్టుకున్న సిబ్బంది

**న్యూఢిల్లీ, నినాదం:**
పార్లమెంట్‌లోని భద్రతా సిబ్బంది వైఫల్యం మరోసారి బహిర్గతమైంది.ఓ ఆగంతకుడు గోడ దూకి పార్లమెంట్ భవనంలోకి చొరబడ్డాడు. భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై.. అతడిని అదుపులోకి తీసుకుంది. శుక్రవారం ఉదయం ఒక వ్యక్తి రైలు భవనం వైపునున్న చెట్టు ఎక్కి.. కొత్త పార్లమెంట్ భవనంలోని గరుడ గేట్ వద్ద కిందకి దూకి పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించాడు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది చూసి.. అతడిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని పార్లమెంట్ భద్రతా సిబ్బంది కార్యాలయానికి తరలించి.. విచారిస్తున్నారు. పార్లమెంట్ వర్షా కాల సమావేశాలు ముగిసిన ఒక రోజు తర్వాత ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. ఈ సమావేశాలు ఆగస్టు 21వ తేదీన ముగిసిన సంగతి తెలిసిందే. గత ఏడాది సైతం ఈ తరహా ఘటన చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. 20 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి పార్లమెంట్ గోడ దూకి అనెక్స్ భవనం ఆవరణలోకి ప్రవేశించాడు. షార్ట్స్, టీ షర్ట్ ధరించిన ఆ యువకుడిని సీఐఎస్ఎఫ్ సిబ్బంది పట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. అతడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీష్‌గా గుర్తించారు. అతడి వద్ద ఎటువంటి ఆయుధాలు లభ్యం కాలేదు. అయితే అతడి మానసిక పరిస్థితి సరిగ్గా లేదని పోలీసులు తెలిపారు. ఇక రెండేళ్ల క్రితం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న వేళ.. లోక్‌సభలో పబ్లిక్ గ్యాలరీలో కూర్చొన్న ఇద్దరు యువకులు ఆ తర్వాత సభలో దూకి సభ్యులను భయభ్రాంతులకు గురి చేశారు. లోక్‌సభలోని పబ్లిక్ గ్యాలరీ వద్ద కూర్చొన్న ఇద్దరు యువకులు సభలోకి దూకి గందరగోళం సృష్టించారు. రంగుల పొగను వదిలి అందరినీ భయభ్రాంతులకు గురిచేశారు. అదే సమయంలో పార్లమెంట్ వెలుపల కూడా ఇద్దరు వ్యక్తులు ఇదేరకమైన నిరసనను చేపట్టారు. ఈ ఘటన తర్వాత పార్లమెంట్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ఘటన పార్లమెంట్‌లోని భద్రతా వైఫల్యాన్ని బయటపెట్టింది. అనంతరం పార్లమెంట్ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. 2001, డిసెంబర్ 13వ తేదీ పార్లమెంట్‌పై ఉగ్రవాదులు దాడికి యత్నించారు. ఈ అంశంపై చర్చ జరుగుతున్న రోజే.. ఈ ఆగంతకులు సభలోకి ప్రవేశించి గందరగోళం సృష్టించడం గమనార్హం. గతేడాది ఆగస్టులో కూడా ఈతరహా ఉల్లంఘన చోటుచేసుకుంది. ఓ యువకుడు పార్లమెంట్ గోడ దూకి లోపలికి చొరబడేందుకు యత్నించాడు. నిందితుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీశ్‌గా పోలీసులు గుర్తించారు. అప్పుడు నిందితుడి వద్ద ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని అప్పట్లో పోలీసులు వెల్లడించారు.

ఆధునిక రూపాలు దాల్చిన

# బానిసత్వ దురాచారం!



**(23 ఆగష్టు "అంతర్జాతీయ బానిసత్వ వ్యాపార స్మరణ, బానిసత్వ నిర్మూలన దినం" సందర్భంగా)**

మనిషిని మనిషిగా చూడడగలగడం మానవత్వం. మనిషిని జంతువు కన్న హీనంగా చూడడం రాక్షసత్వం. బానిసత్వ దురాచారం నేటికీ విశ్వాన్ని కుదిపేస్తున్నది. సాంకేతికతతో పాటు కాలానుగుణంగా బానిసత్వ రూపాలు మారుతున్నాయి. ప్రపంచ దేశాలు బానిసత్వాన్ని రద్దు చేసినప్పటికీ, ఈ రాక్షస దురాచారం కొనసాగుతూనే ఉన్నది. చట్టాల్లో లొసుగులు వెతికి పేదల శ్రమను దోపిడీ చేస్తున్న యాజమాన్యాల వికృత క్రీడ నిరాటకంగా సాగుతోంది. పేదల బతుకులు చీకట్లోనే గాల్లో కలుస్తున్నాయి. వారి జీవితాలను డిజిటల్ వెలుగులు తాకడం లేదు. నేడు వెట్టిచీకిరీ కొంత వరకు తగ్గినా, ఇటుక బట్టీల్లో మాడుతున్న బానిస బాలలు ఎందరో. కడు పేదరికమే వారికి శాపంగా మారుతున్నది. యాజమాన్యాలకు పేదరికం ఓ వికృత అవకాశంగా కనిపిస్తున్నది.

**అంతర్జాతీయ బానిసత్వ స్మరణ, నిర్మూలన దినం-2025:**

శారీరక మానసిక స్వేచ్ఛకు దూరంగా యజమాని బెదిరింపులకు భయపడి గొడ్డు కన్న హీనంగా చారికీ చేస్తూ, అర్థాకలితో గడుపుతూ, పిల్లల్ని సహితం చారికీ దురాచార విషవలయంలోకి దించుతూ, పశువుల కన్న హీనంగా బతుకులు గడపడాన్ని బానిసత్వం లేదా వెట్టిచాకిరీ అని ప్రపంచ బానిసత్వ సూచిక నిర్వచిస్తున్నది. ఒకరి శ్రమ ఫలితాన్ని నిర్దాక్షిణ్యంగా మరొకరు అనుభవించడమే బానిసత్వం. ఇలాంటి హేయమైన బానిసత్వ దురాచారాన్ని నిర్మూలిం౦, భానిస నరక కూపంలో మగ్గుతున్న పేదలను బయటకు లాగడం, బానిసత్వ చట్టాలను కచ్చితంగా అమలు చేయడం లాంటి అంశాలను చర్చించడానికి 1998 నుంచి ప్రతి ఏట 23 ఆగష్టు రోజున "అంతర్జాతీయ బానిసత్వ స్మరణ, నిర్మూలన దినం" పాటించనట ఆనవాయితీగా మారింది. 2025 అంతర్జాతీయ బానిసత్వ స్మరణ, నిర్మూలన దినం ఇతివృత్తంగా "గతాన్ని గుర్తించడం : వర్తమానాన్ని సవరించడం : భవిష్యత్తులో గౌరవం, న్యాయాలను అందించడం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. 23 ఆగష్టు 1791 రోజున హైతీ నగరంలో జరిగిన బానిసత్వ వ్యతిరేక నిరసనకు గుర్తుగా ఈ దినం పాటించుటకు ఐరాస తీర్మానించడం హర్షదాయకం.

**భారత్‌లో బానిసత్వ దురాచారం:**

ప్రపంచవ్యాప్తంగా 4.58 కోట్ల పేదలు బానిసలుగా బతుకులు ఈడుస్తున్నారు. వీరిలో అధిక శాతం, అనగా 1.80 కోట్ల మంది బానిసలు భారతంలోనే ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికి తోడుగా భారత్‌లో దాదాపు 27 కోట్ల ప్రజలు పేదరికం కోరల్లో చిక్కి ఆకలి కేకలతో కాలం గడుపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 25 మిలియన్ల నిర్బంధ కార్మికులు, 16 మిలియన్ల గృహ చాకిరీ చేస్తున్న ప్రజలు, 4.8 మిలియన్ల లైంగిక దోపిడీదారులు, 15 మిలియన్ల బలవంతపు పెళ్ళిళ్ళు చేసుకన్న వారు ఉన్నట్లు అంచనా. అవిద్య, నిరక్షరాస్యత, అధిక జనాభా, పేదరికం లాంటి సవాళ్లు ఎదుర్కొంటున్న భారత్ నేడు ప్రపంచ బానిసత్వ కేంద్రంగా నిలవడం విచారకరం. సాంప్రదాయ బానిసత్వం తగ్గినప్పటికీ, ఆధునిక భానిసత్వ రూపాలు రెచ్చి పోతున్నాయి. ఇటుక బట్టీల్లో బాల్యం పొగసూరడం, గనుల్లో వెట్టిచాకిరీ వెర్రితలలు వేయడం, బలవంతపు వివాహాలు లేదా వ్యభిచార చీకటి క్రీడలు, మందు గుండు సామాగ్రి పరిశ్రమలు, దీపావళి బాణాసంచా తయారీ కేంద్రాలు, కొన్ని దేశాల్లో సాయుధ దళాల్లో కూడా బాలల్ని చేర్చుకోవడం, క్వారీలు, మిల్లులు, పట్టు పరిశ్రమ, అగ్గిపెట్టెల తయారీ, మానవ అక్రమ రవాణా, అప్పులతో జీవితాలను తాకట్టు పెట్టడం, భవన నిర్మాణ రంగం, మత్స్య పరిశ్రమ, ఇంట్లో అంట్లు తోమడం/బట్టలు ఉతకడం/గృహాన్ని శుభ్రం చేయడం/కాళ్లు పట్టడం/లైంగిక వేధింపులను గురి చేయడం, చిన్నారులను బిక్షాటన ఊబిలోకి దించడం,



వ్యవసాయం లేదా వ్యవసాయ అనుబంధ రంగాలు లాంటివని మహిళలను లేదా బాలలను బానిసత్వ ఊబిలోకి నెట్టడం ఆధునిక బానిసత్వ రూపాలుగా తెర ముందటనే నడుస్తున్నాయి.

**ఆధునిక బానిసత్వ రూపాలు- వివిధ కారణాలు:**

బాల, అసంఘటిత కార్మికులుగా వెట్టిచాకిరీ వికృత క్రీడ కొనసాగడం బాధాకరం. ప్రపంచ బానిసల్లో దాదాపు 76 శాతం వరకు భారత్‌తో పాటు 10 పేదరిక దేశాల్లోనే ఉన్నట్లు తేల్చారు. ప్రపంచ స్థాయిలో అధిక బానిసలు ఉన్న దేశాల్లో ప్రథమ స్థానం, జానాభా–బానిసల నిష్పత్తిలో 4వ స్థానంలో భారత్ ఉన్నది. ఆర్థిక అసమానతలు, పేదరికం, అవిద్య, జనాభా విస్ఫోటనం, నిరుద్యోగం లాంటివి బానిసత్వ దురాచారానికి ఆజ్యం పోస్తున్నాయి. వీటికి తోడుగా పిల్లల్ని కిడ్నాప్ చేయడం, పిల్లలను విక్రయించడం, కుల వ్యవస్థ లొసుగులు, రుణభారం, బాలికలను అక్రమ రవాణా చేసి వ్యభిచార వృత్తిలోకి తోయడం, ఉపాధి వలసలు, టచట్టం లొసుగులు కూడా బానిసత్వం కొనసాగడానికి కారణాలుగా నిలుస్తున్నాయి. యాజమాన్యాల శ్రమ దోపిడీ దురాలోచనలు, వ్యవస్థీకృత లోపాలు, ప్రభుత్వ వ్యవస్థలో చిత్తశుద్ధి లోపాలు, చట్టాల్లో బొక్కలు లెక్కించడం, చట్టాల పట్ల అవగాహనలేమి లాంటివి బానిసత్వాన్ని పెంచి పోషిస్తున్నాయి.

పేదలకు ఆర్థిక గొడుగులు పట్టడం, చట్టాల అమలులో కఠినత్వం ప్రదర్శించడం, చట్టాల పట్ల బాధితులకు అవగాహన కల్పించడం, కనీస వేతన చట్టాలను అమలు చేయడం, వెట్టినా రుణాలను రద్దు చేయడం, వెట్టి విముక్తులకు ఆసరాగా నిలవడం, బాలలకు విద్య అందించడం, వైద్య సౌకర్యాలను కల్పించడం లాంటివి నిరంతరం కొనసాగాలి. అర్హులైన నిరుపేదలకు కూడు, గూడు, గుడ్డ లాంటి కనీస అవసరాలను తీర్చడం ప్రభుత్వాల కర్తవ్యం. మనిషిని మనిషిగా చూడగలిగే సమసమాజ స్థాపన జరగాలని, మానవత్వ కత్తితో బానిసత్వ చీడపీడలను నరికేద్దాం. బానిసత్వం లేని భారతాన్ని నిర్మించుకుందాం.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**09949700037**

# గోదావరికి తగ్గిన వరద ఉధృతి

**భద్రాచలం వద్ద నెమ్మదించిన గోదావరి**
**కృష్ణానదికి కొనసాగుతున్న ప్రవాహం**



**హైదరాబాద్, :**

ఎగువన కురిసిన భారీ వర్షాలు, వస్తున్న వరదతో ఉగ్రరూపం దాల్చిన గోదావరి క్రమంగా తగ్గుముఖం పడుతోంది. గురువా రం రాత్రి 8 గంటలకు భద్రాచలం వద్ద నీటిమట్టం 51.9 అడుగులు ఉండగా వరద ప్రవాహం 13.66 లక్షల క్యూసెక్కులుగా నమోదైంది. రాత్రి 11 గంటలకు నీటిమట్టం తగ్గుముఖం పట్టి 51.4 అడుగులకు చేరింది. బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు 48.6 అడుగులు ఉండగా గురువారం తెల్లవారుజామున 3 గంటలకు 49.5 అడుగులకు పెరిగింది. ఉదయం 6 గంటలకు 50.3, 9 గంటలకు 50.9, మధ్యాహ్నం 12 గంటలకు 51.4, 3 గంటలకు 51.9 అడుగులకు చేరింది. 5 గంటల పాటు– అదేస్థాయిలో నిలకడగా కొనసాగింది. రాత్రి 9 గంటలకు 51.7, 10 గంటలకు 51.5, 11 గంటలకు 51.4 అడుగులకు తగ్గింది. శుక్రవారం తెల్లవారుజాముకల్లా ఈ ప్రవాహం మరింత తగ్గినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. గురువారం దుమ్ముగూడెం (సీతమ్మసాగర్)కు 13.23 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి చేరింది. సమ్మక్క సాగర్ (తుపాకులగూడెం) బ్యారేజీకి 8.26 లక్షలు, మేడిగడ్డకు 7.40 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఎ`లో రాగా.. వచ్చింది వచ్చినట్లే దిగువకు వదిలిపెట్టారు. గోదావరి ఉధృతితో తెలంగాణ–ఏపీ సరిహద్దులోని అల్లూరి జిల్లా యటపాక మండలం రాయనిపేట వద్ద జాతీయ రహదారిపై వరద నీరు వచ్చి చేరింది. ముందు జాగ్రత్తగా వాహనాల రాకపోకలను నిలిపివేశారు. భద్రాచలం–చర్ల మార్గంలో కూడా రాకపోకలకు అంతరాయం ఏర్పడిరది. గోదావరి ఉగ్రరూపంతో ఏపీలోని ఏలూరు జిల్లా వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో 29 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రెండు మండలాల్లో లోతట్టు– ప్రాంతాలు, రహదారులపైకి వరద చేరుకోవడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. శబరి నది ఉధృతి కారణంగా వేలేరుపాడు మండలంలోకి వరద అంతకంతకు పెరుగుతూనే ఉంది. భద్రాచలం నుంచి దిగువకు 13.60 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుండటంతో వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని గ్రామాలను వరద చుట్టుముట్టింది. కుక్కునూరు మండలంలో 1,222 కుటుంబాలు, వేలేరుపాడు మండ లంలో 2,468 కుటుంబాలు ముంపు బారిన పడ్డాయి. కర్ణాటకలో కురుస్తున్న వర్షాలతో కృష్ణా, భీమా, తుంగభద్ర నదులకు వరద పెరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు 5.40 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు అధికారులు పది గేట్లు– ఎత్తి 4.20 లక్షల క్యూసెక్కులను నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 4.32 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. 26 క్రస్ట్ గేట్ల నుంచి 3.81 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జల విద్యుత్ కేంద్రాల్లో జోరుగా ఉత్పత్తి జరుగుతోంది. జూరాల, సుంకేసుల నుంచి పెరుగుతూనే ఉంది. జలాశయం ఇన్‌ఫ్లో 5,40,756 క్యూసెక్కులు కాగా.. ఔట్‌ఫ్లో 5,16,493 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు– విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు– విద్యుత్ కేంద్రం నుంచి 29,648 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 10 స్పిల్‌వే గేట్ల ద్వారా 4,21,530 క్యూసెక్కుల నీరు నాగార్జునసాగర్‌కు విడుదల అవుతోంది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు నీటిమట్టం 882.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టు నీటి నిల్వ 199.73 టీ–ఎంసీలుగా కొనసాగుతోంది.శ్రీశైలం నుంచి భారీగా నీరు విడుదలవుతుండటంతో దిగువన ఉన్న నాగార్జునసాగర్ జలాశయానికి వరదనీరు పోటెత్తుతోంది. సాగర్‌కు 4.45 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఎలో వస్తుండగా.. 26 గేట్లు– ఎత్తి..4.18 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 22 గేట్లను 10 అడుగల మేర, నాలుగు గేట్లను 13 అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. స్పిల్‌వే ద్వారా 3.67 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. కుడి కాల్వకు 9,019 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 6,401 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 583.20 అడుగుల నీటి మట్టం ఉంది. సాగర్ పూర్తి నీటినిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 292.24 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

## డికెకు సిఎం పదవి దక్కేనా?

నివురుగప్పిన నిప్పులా అసంతృప్తి
అంతుచిక్కని కాంగ్రెస్ తీరు

బెంగళూరు : కర్ణాటకలో 'సీఎం మార్పు' అంశంపై పార్టీలో అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. డికె శివకుమా` నివురుగప్పిన నిప్పులా తన కోరికణను అణచివేసుకుని పైకి సౌమ్యుడిలా కనిపిస్తున్నారు. తను పోరాటం చేసి అధికారంలోకి తీసుకుని వస్తే సిఎం పీఠం దక్కడం లేదన్న బాధలో కుమిలిపోతున్నారు. మరోవైపు ఐదేళ్లు తనే సిఎంనని సిద్ధరామయ్య భీష్మించుకున్నారు. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని ఓవైపు సిద్ధరామయ్య నొక్కి చెబుతున్నా.. అటు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్.. తన చేతుల్లో ఏమీ లేదంటూనే 'ఆశ పడటంలో తప్పులేదు కదా' అనే సంకేతాలిస్తున్నారు. అయితే సీఎం మార్పునకు పార్టీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో శివకుమార్ అసంతృప్తితో ఉన్నట్లు– తెలుస్తోంది. తాను కూడా ఎప్పటికై–నా ముఖ్యమంత్రి పదవిని స్వీకరిస్తానని పలుమార్లు బహిరంగంగానే చెప్పిన డీకే.. తన వ్యాఖ్యల ద్వారా ఆ పీఠంపై తనకున్న ఆశను వెలిబుచ్చుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా డీకే వ్యవహరించిన తీరు చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ సమావేశంలో శివకుమార్ తన రాజకీయ జీవితం గురించి మాట్లాడుతూ.. ఆరెస్సెస్‌తో తనకున్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆరెస్సెస్ గీతమైన 'నమస్తే సదా వత్సలే'ను ఆయన పాడడంతో భాజపా నాయకులంతా చిరునవ్వులు చిందిస్తూ, బల్లలపై చప్పట్లు– చరుస్తూ.. నినాదాలు చేశారు. తనకు సీఎం పీఠం ఇవ్వకపోతే భాజపాలో చేరే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీని, సిద్ధరామయ్యను బెదిరించేందుకే ఆయన ఈవిధంగా చేసి ఉంటారని పలువురు నెటిజన్లు చర్చించు కుంటున్నారు. ఇటీవల స్వాతంత్య వేడుకల్లో ప్రధాని మోదీ ఆరెస్సెస్‌ను ప్రశంసించడాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే తప్పుపట్టిన నేపథ్యంలో శివకుమార్ పరోక్షంగా ఆయనకు పార్టీ మార్పు గురించి హెచ్చరికలు చేసి ఉంటారని మరికొందరు భావిస్తున్నారు.

# జీవితం తెరిచిన పుస్తకం !

(ఆధ్యాత్మిక చింతన)



కొత్త పుస్తకంలో అన్ని పుటలూ ఖాళీగానే ఉంటాయి. ప్రతి పుటా ఓ తెరిచిన పుస్తకమే. ఓ పుటలో పిచ్చి గీతలు గీసినా, లేక స్ఫూర్తినిచ్చే కథనాలు రాసినా అది ఆ పుస్తకంలో భాగం మాత్రమే. దాన్ని వదిలి మరో పుట తిప్పితే మరకలు లేని వర్తమానం స్వాగతం పలుకుతుంది. తెలిసో తెలియకో గత తప్పిదాల అనుభవం రెండో భాగాన్ని అర్థవంతంగా మలచుకోవడానికి ప్రేరణ కావాలి. దీన్ని జీవితానికి అన్వయిస్తే పుస్తకంలోని ప్రతి పుటా మన జీవితంలో ఓరోజు వంటిది. ప్రతి సూర్యోదయం మనకు ఆ రోజు సద్వినియోగమో దుర్వినియోగమో అయ్యేందుకు అవకాశం కల్పిస్తూనే ఉంటుంది. మునుపటి అనుభవంతో భవిష్యత్తుకు మార్గం చూపే వాక్యాలు వర్తమానంలోనే రాసుకోవాలి. ఇదంతా కూడా పాజిటివ్ దృక్పథం అలవర్చుకుంటేనే సాధ్యం అవుతుంది. నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరంలోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగ గ్రస్తులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం. నెగెటివ్ ఎనర్జీతో నిత్యం మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొందగలం.

## ఆంధ్రులకు గర్వకారణం...

# 'ఆంధ్రకేసరి' ప్రకాశం



టంగుటూరి ప్రకాశం పంతులు సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధులు, ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి. నిరుపేద కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకుని, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన కృషీవలుడు. 1940, 50 లలోని ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం ఒకరు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండెనుంచి ఆంధ్రకేసరి అని పేరు పొందినవారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించారు. టంగుటూరి ప్రకాశం 1872 ఆగష్టు 23 న ఇప్పటి ప్రకాశం జిల్లా వినోద రాయుని పాలెము గ్రామంలో నియోగి బ్రాహ్మణులైన సుబ్బమ్మ, గోపాల కృష్ణయ్య దంపతులకు జన్మించారు. పదకొండో యేట తండ్రి మరణించడంతో, పిల్లలను తీసుకుని తల్లి ఒంగోలు చేరింది. ఒంగోలులో ఆమె భోజనశాల నడప వలసి వచ్చింది. ఆ రోజుల్లో ఇలాంటి వృత్తి చేసే వారిని సమాజంలో చాలా తేలికగా చూసేవారు. పూట కూళ్ళ వ్యాపారం చేసే తల్లి సంపాదన చాలక, ప్రకాశం ధనికుల ఇళ్ళల్లో వారాలకు కుదిరారు. పిన్న వయసులోనే ప్రకాశం నాటకాలు వేసేవారు. వల్లూరులో ప్రకాశం ప్రాథమిక విద్య సాగింది. అల్లరి చిల్లరి సావాసాల వల్లా, నాటకాల వ్యాపకం వల్లా, ప్రకాశానికి మెట్రిక్ పాస్ అవడం కష్టమయ్యింది. మిషను పాఠశాల ఉపాధ్యాయుడైన ఇమ్మానేని హనుమంతరావు నాయుడు చలవతో ప్రకాశం ఫీజు లేకుండా ప్రీ మెట్రిక్ లో చదివారు. నాయుడు రాజమండ్రికి నివాసం మారుస్తూ, ప్రకాశాన్ని తనతో తీసుకువెళ్ళి, అక్కడ ఎఫ్.ఏ.లో చేర్పించారు. తరువాత మద్రాసుకు పంపించి, న్యాయశాస్త్రం చదివించారు. ప్రకాశం 1890లో తన అక్క కూతురైన హనుమాయమ్మను పెళ్ళి చేసుకున్నారు. ఆ తరువాత కొద్దికాలం పాటు ఒంగోలులో న్యాయవాద వృత్తి చేసి, 1894లో మళ్ళీ రాజమండ్రి చేరారు. వృత్తిలో పేరూ, పుష్కలంగా సంపద సంపాదించారు. తన 35వ ఏట రాజమండ్రి పురపాలక సంఘానికి అధ్యక్షుడయ్యారు. అప్పట్లో ప్రకాశం సెకండ్ గ్రేడ్ ప్లీడరు. కనుక పై స్థాయి కోర్టులలో వాదించడానికి అర్హత లేదు. బారిస్టరులకు మాత్రమే ఆ అర్హత ఉండేది. ఒకసారి ప్రకాశం ప్రతిభ గమనించిన ఒక బారిస్టరు ప్రకాశాన్ని కూడా బారిస్టరు అవమని ప్రోత్సహించారు. ఆ సలహా నచ్చి, ప్రకాశం 1904లో సాంప్రదాయాలను పక్కన పెట్టి, ఇంగ్లాండు వెళ్ళారు. వెళ్ళే ముందు మహాత్మా గాంధీ లాగానే మద్యం, మాంసం, పొగాకు ముట్టనని తల్లికి మాట ఇచ్చి ఒప్పించారు. దీక్షగా చదివి బారిస్టరు అయ్యారు. ప్రకాశం మద్రాసు హైకోర్టులో ప్రాక్టీసు ప్రారంభించారు. అప్పట్లో మద్రాసులో ప్రసిద్ధి చెందిన బారిష్టరులందరూ ఆంగ్లేయులు లేదా తమిళులు. పేరుపొందిన తెలుగు బారిష్టరులలో ఈయనే ప్రప్రథముడు. ప్రకాశం జాతీయోద్యమం పట్ల ఆకర్షితులయ్యారు. అప్పటికి ఇంకా భారత రాజకీయ రంగంలో గాంధీజీ ప్రవేశించనే లేదు. ప్రకాశం సత్యాగ్రహోద్యమంలో ముమ్మరంగా పాల్గొన్నారు. పలుమార్లు జైలుకు వెళ్లారు. గాంధీజీని సైతం లెక్క చేయని ఆంధ్ర నాయకులలో మొదటి వారు ప్రకాశం.1908లో ప్రముఖ జాతీయ నాయకుడు బిపిన్ చంద్రపాల్ మద్రాసుకు వచ్చారు. ఆయన సభకు అధ్యక్షత వహించుటకు ప్రముఖులు భయ పడ్డారు. పిడుగులు కురిసినట్లు, వడగండ్ల వానలా చేసిన, బిపిన్ పాల్ గంభీరోపన్యాసం మద్రాసు ప్రజల్లో నూతన చైతన్యం కల్గించింది. ఆనాటి నుండి ప్రకాశం తన జీవితాన్ని దేశసేవకు అంకితం చేశారు. జాతీయ భావాలను ప్రచారం చేయటానికి మద్రాసులో 'స్వరాజ్య' పత్రికను 1921 అక్టోబర్ 29న దినపత్రికగా ప్రారంభించారు. ఖాసా సుబ్బారావు, కోటంరాజు పున్నయ్య, జి.వి. కృపానిధి మున్నగు గొప్ప పాత్రికేయులు 'స్వరాజ్య' లో పని చేశారు."స్వరాజ్య" పన్నెండేళ్ళు నడిచింది. లక్షల్లో అప్పులు చేశారు ప్రకాశం. తన బంగళాలను అమ్మి అప్పులు తీర్చారు. ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించే వారాయన. "గాలితో నైనా పోట్లాడే స్వభావం కలవాడు ప్రకాశం"అన్నారు అయ్యదేవర కాళేశ్వరరావు. 1929లో సైమన్ కమీషన్ మద్రాసుకు వచ్చింది. మద్రాసులో అతనిని బహిష్కరించటం వద్దన్నారు గాంధీజీ. గాంధీగారి ఆదేశం ప్రకాశంగారికి నచ్చలేదు. రాజాజీ తప్పుకున్నారు. ప్రకాశం పంతులు, దుర్గాబాయ్, రంగయ్య నాయుడు, వేలాది ప్రజలతో వూరేగింపు వెళ్తూ 'సైమన్ గోబ్యాక్' అని గర్జించారు. బ్రిటీష్ తొత్తులైన సైనికులు తుపాకులతో కాలుస్తాం అని కేకలు వేశారు. ఒక అజ్ఞాత దేశభక్తుడు తుపాకి గుళ్లకు బలి అయ్యాడన్న వార్త దావానలంలా వ్యాపించింది. ప్రకాశం సింహంలా ముందు కురికారు. చొక్కా గుండీలు విప్పి"రండిరా యిదె కాల్చు కొండిరా"అని గుండె చూపిన వేళ...తుపాకులు తలలు వంచాయి. అంతటితో ప్రకాశం పేరు దేశమంతటా మార్మోగింది. 1937లో కాంగ్రెసు అధికారంలోకి వచ్చినపుడు, రాజాజీ మంత్రి వర్గంలో ఆయన రెవిన్యూ మంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 1945లో జైలు నుండి విడుదలైన తర్వాత రాష్ట్రమంతటా పర్యటించారు. 1946లో మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికై, 13 నెలలపాటు ఆ పదవిలో కొనసాగారు. ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు. స్వంత పార్టీలోని అంతర్గత రాజకీయాలకు ఆయన ప్రభుత్వం బలయ్యాక, పార్టీ నుండి బయటకు వచ్చి, స్వంతంగా ప్రజాపార్టీని స్థాపించారు. సామాన్య ప్రజల సంక్షేమార్ధమై ప్రకాశం, తన వ్యక్తిగత భద్రతను, జవహర్ లాల్ నెహ్రూ చేసిన హెచ్చరికలనూ, లెక్కచేయకుండా 1948 లో నిజాం పాలనలో ఉన్న హైదరాబాదు రాష్ట్రాన్ని సందర్శించారు. నిజాం సహాయ సహకారాలతో సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న రజాకార్ల నాయకుడు ఖాసిం రిజ్వీని కలిసి, రిజ్వీ తన అదృష్టాన్ని చాలా దూరం లాగుతున్నాడని హెచ్చరిక చేశారు. ప్రకాశం ధైర్యానికి మెచ్చుకోలుగా రజాకార్లు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. 1953 అక్టోబర్ 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు దానికి తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం నియమితులు అయినారు. రాష్ట్రావతరణ మొదటి వార్షికోత్సవ సమయంలో 2000 మంది ఖైదీలకు క్షమాభిక్ష, తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం స్థాపన, సేద్యపు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, విజయవాడ వద్ద కృష్ణా నదిపై బారేజి నిర్మాణం వీటిలో ప్రముఖమైనవి. ప్రకాశం లక్షలార్జించినా, చివరికి ఏమీ దాచుకోలేదు. చరమ దశలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకాశంకు నెలకు రు.750/- గౌరవభృతి సొంత వాడకానికి ఒక కారు ఇచ్చింది. దానిలో పెట్రోల్ పోయించు కోలేని దయనీయ స్థితి ఆయనది. ఆంధ్ర జాతికి తిరుగులేని నాయకుడుగా వెలిగిన ప్రకాశం తెలుగు ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొంది, 1957 మే నెల 20వ తేదీన దివంగతు లయ్యారు.

## ధనియా పంజిరి

**కావాల్సిన పదార్థాలు:** ధనియాల పొడి: 1/3 కప్పు , తామర గింజలు: 1/2 కప్పు , సార పలుకులు: 1 టేబుల్ స్పూను , యాలకులు: 1 టేబుల్ స్పూను , చక్కెర పొడి: రెండున్నర టేబుల్ స్పూన్లు , జీడిపప్పు: రెండున్నర టేబుల్ స్పూన్లు, కొబ్బరిపొడి: అరకప్పు, నెయ్యి: 3/4 కప్పు

**తయారు చేసే విధానం:** ఒక గిన్నెలో నెయ్యి వేసి తామరగింజలు గోధుమ రంగులోకి మారేదాకా వేయించి పక్కనుంచాలి. తర్వాత మరో గిన్నెలో కాస్త నెయ్యి తీసుకొని, కొబ్బరిపొడి వేసి దోరగా వేయించుకోవాలి. తర్వా త జీడిపప్పులు, బాదం పప్పులు, సార పలుకులు వేసి బాగా వేయించాలి. పైనుంచి కొద్దిగా నెయ్యి వేయాలి. ధనియాల పొడి కూడా వేసి బాగా కలిపి మరో గిన్నెలోకి మార్చుకోవాలి. ఇందులో తామర గింజలు వేసి బాగా కలపాలి. పైనుంచి యాలకుల పొడి వేస్తే ధనియా పంజిరి సిద్ధమవుతుంది.





### కీళ్ల నొప్పులతో ఇబ్బందులు

# పడుతున్నారా..?

ఒకప్పుడు వయస్సు మీద పడిన వారికి మాత్రమే కీళ్ల నొప్పులు వచ్చేవి. కానీ ఇప్పుడు యుక్త వయస్సులో ఉన్నవారికి కూడా ఈ సమస్య వస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉంటు న్నాయి. శరీరంలో యూరిక్ యాసిడ్ నిల్వలు అధికంగా పేరుకు పోవడం, మద్యం విపరీతంగా సేవించడం, మాంసాహారం అధికంగా తినడం, ఉప్పును అధికంగా తినడం, శారీరక శ్రమ లేకపోవడం, జంక్ ఫుడ్‌ను అధికంగా తినడం, థైరాయిడ్ వంటి అనేక కారణాల వల్ల చాలా మంది కీళ్ల నొప్పులతో బాధ పడుతున్నారు. అయితే ఈ సమస్యను పట్టించుకోకపోతే అది ఆర్థరైటిస్‌కు దారి తీస్తుంది. వృద్ధాప్యంలో ఎముకలు పెళుసుగా మారి ఆస్టియోపోరోసిస్ కూడా వస్తుంది. కనుక కీళ్ల నొప్పులు ఉన్నవారు వాటిని అశ్రద్ధ చేయకూడదు. కీళ్ల నొప్పులు సాధారణమైనవి అయితే కొన్ని జాగ్రత్తలను, చిట్కాలను పాటిస్తే చాలు, సులభంగా వీటి నుంచి బయట పడవచ్చు. అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం.

**పసుపు..** కీళ్ల నొప్పులు ఉన్నవారు హీట్ థెరపీ లేదా కోల్డ్ థెరపీని పాటించవచ్చు. ఒక శుభ్రమైన వస్త్రాన్ని వేడి నీటిలో ముంచి దాన్ని పిండి దాంతో నొప్పులపై కాపడం పెట్టవచ్చు. లేదా శుభ్రమైన వస్త్రంలో కొన్ని ఐస్ ముక్కలు వేసి దాంతోనూ మర్దనా చేయవచ్చు. ఇలా ఏవిధంగా అయినా సరే కనీసం 10 నిమిషాల పాటు మసాజ్ చేయాల్సి ఉంటుంది. దీంతో ఆయా భాగాల్లో ఉండే కండరాలు ప్రశాంతంగా మారుతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ ఆహారాలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే తద్వారా కూడా కీళ్ల నొప్పులను తగ్గించుకోవచ్చు. ఇందుకు గాను పసుపు ఎంతో బాగా పనిచేస్తుంది. పసుపులో ఉండే కర్క్యుమిన్ అనే సమ్మేళనం యాంటీ ఇన్ ఫ్లామేటరీ సమ్మేళనంగా పనిచేస్తుంది. ఇది నొప్పులు, వాపులను తగ్గిస్తుంది. పసుపును నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. లేదా పసుపును గోరు వెచ్చని పాలలో కలిపి రాత్రి పూట తీసుకోవచ్చు. దీంతో కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**అల్లం..** అల్లంలోనూ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇది సహజసిద్ధమైన పెయిన్ కిల్లర్ లా పనిచేస్తుంది. రోజూ ఉదయం, సాయంత్రం రెండు పూటలా భోజనానికి ముందు 1 టీస్పూన్ అల్లం రసాన్ని సేవిస్తుండాలి. లేదా అల్లంను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లలో కాస్త తేనె కలిపి రోజుకు 2 కప్పుల చొప్పున ఉదయం, సాయంత్రం తాగుతున్నా కూడా ఫలితం ఉంటుంది. డాక్టర్ల సూచన మేరకు అల్లం సప్లిమెంట్లను కూడా వాడవచ్చు. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉండే చేపలు, వాల్ నట్స్, అవిసె గింజలు, చియా విత్తనాలను రోజూ తింటున్నా కూడా కీళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. చేపలను వారంలో కనీసం 2 సార్లు తినాలి. అదే వాల్ నట్స్, అవిసె గింజలు, చియా విత్తనాలు అయితే రోజూ గుప్పెడు చాలు. వీటిని నీటిలో నానబెట్టి తింటే మంచిది.

## మినీ వెజ్ జొన్న ఊతప్పం



**కావలసిన పదార్థాలు:**
జొన్నపిండి: కప్పు
గోధుమ పిండి: అరకప్పు
బియ్యప్పిండి: పావు కప్పు
పెరుగు: కప్పు
క్యాబేజీ, క్యారట్ తురుము: అరకప్పు
క్యాప్సికం: మీడియం సైజు ఒకటి
కొత్తిమీర: రెండు రెబ్బలు
పచ్చిమిరప కాయలు: మూడు
నూనె: పావు కప్పు, ఉప్పు: తగినంత

**తయారీ విధానం:**
ముందుగా క్యాప్సికంను తీసుకుని సన్నగా ముక్కలు చేసుకోవాలి. కొత్తిమీర, పచ్చి మిరపకాయల్ని కూడా బాగా సన్నగా తరుక్కోవాలి. ఇప్పుడు ఒక గిన్నె తీసుకుని ముందుగానే లెక్క ప్రకారం కొలిచి పెట్టుకున్న జొన్న, గోధుమ, బియ్యప్పిండ్లను అందులో వేయాలి. వాటితో పాటే తురిమిన క్యాబేజీ, క్యారట్‌లు, క్యాప్సికం ముక్కలు, కొత్తిమీర పచ్చిమిర్చిలను కూడా వేయాలి. వీటన్నింటినీ కాస్త అటూ ఇటూ కలపాలి. ఇప్పుడు పెరుగు, ఉప్పు కూడా అందులో వేయాలి. ఊతప్పం వేసేందుకు అనువుగా పిండి ఉండేలా బాగా కలుపుకోవాలి. తర్వాత పొయ్యి మీద పెనం పెట్టి, నూనె బొట్టు వేసి అరచేయంత అప్పచ్చిల్లా పిండిని వేసి కాల్చుకుంటే... మినీ వెజ్ జొన్న ఊతప్పం రెడీ అయినట్టే! ఇది తీపి ఆవకాయ కాంబినేషన్‌లో తినడానికి బాగుంటుంది.





### ఆదాయం ఆగిందా?

# క్రెడిట్ స్కోరుతో జాగ్రత్త

క్రమం తప్పకుండా ఆదాయం వస్తున్నప్పుడు రుణ వాయిదాల చెల్లింపు సజావుగానే సాగుతుంది. ఒక్కసారి ఉద్యోగం కోల్పోవడం లేదా సంపాదన ఆగిపోయిన సందర్భంలో ఈఎంఐలు, కార్డు బిల్లులు చెల్లించడం కష్టం కావచ్చు. ఒక్క నెల వాయిదాలు ఆలస్యమైనా క్రెడిట్ స్కోరుపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇలాంటప్పుడు ఏం జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం. ఆదాయం ఆగినప్పుడు ముందుగా మీ రుణ బాధ్యతలను పరిశీలించండి. క్రెడిట్ స్కోరుపై అధిక ప్రభావం చూపించే వాటి చెల్లింపులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఉదాహరణకు గృహ, వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డు బిల్లులు. వీటిని ఆలస్యం చేస్తే వెంటనే క్రెడిట్ బ్యూరోలకు సమాచారం చేరుతుంది. మీ దగ్గర కొంత డబ్బు ఉంటే, వాటిని అధిక వడ్డీ రుణ వాయిదాలను చెల్లించేందుకు ఉపయోగించండి. బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న రుణగ్రహీతల కోసం మారటోరియం లేదా ఈఎంఐ తగ్గింపులాంటి వెసులుబాట్లను అందిస్తుంటాయి. మీ బ్యాంకును సంప్రదించి, మీకు ఆదాయం ఆగిపోయిన విషయాన్ని చెప్పండి. రుణాన్ని మీ ప్రస్తుత పరిస్థితికి అనుగుణంగా మార్చాలని కోరండి. దీనివల్ల మీ క్రెడిట్ స్కోరుపై ఆలస్యపు చెల్లింపుల ప్రభావం పడదు. మీ ఖాతా 'డిఫాల్ట్' కాకుండా ఉంటుంది. ఉద్యోగం లేనప్పుడు రోజువారీ ఖర్చుల కోసం క్రెడిట్ కార్డులు, వ్యక్తిగత రుణాలపై ఆధారపడకపోవడమే మంచిది. ఇది మీ క్రెడిట్ వినియోగ నిష్పత్తిని పెంచుతుంది. మీ క్రెడిట్ పరిమితిలో 30-40 శాతానికి మించి ఉపయోగించకూడదు. ఎక్కువగా ఉంటే, మీరు ఆర్థికంగా ఒత్తిడిలో ఉన్నారని రుణ సంస్థలు భావిస్తాయి. అవసరమైన వాటికి మాత్రమే ఖర్చు చేయండి. అత్యవసర నిధిని వాడుకునే ప్రయత్నం చేయండి. ఈ సమయంలో కొత్తగా క్రెడిట్ కార్డులు తీసుకోవడం మంచిది కాదు. ఉద్యోగం కోల్పోవడం, ఆదాయం ఆగిపోవడంలాంటివన్నీ స్వల్పకాలమే. ఈ సమయంలో కాస్త అప్రమత్తంగా లేకపోతే కొన్నేళ్లుగా మీరు జాగ్రత్తగా కాపాడుకున్న స్కోరు దెబ్బతింటుంది. భవిష్యత్తులో దీన్ని తిరిగి సాధించడం అంత తేలిక కాదు. కాబట్టి, వీలైనంత వరకూ ఆర్థిక క్రమశిక్షణతో ఉండి, చెల్లింపులు ఆగకుండా చూసుకోవాలి. అప్పుడే మీ ఆర్థిక స్థితి బలపడిన తర్వాత తక్కువ వడ్డీ రేట్లతో కొత్త రుణాలు పొందడం సులభం అవుతుంది.

**రిఫండు రాలేదా?...** ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసి, రిఫండు కోసం ఎదురుచూస్తున్నారా? ఐటీఆర్‌లను ప్రాసెస్ చేసి, రింఫడును వేగంగా ఇచ్చేందుకు ఐటీ విభాగం కృషి చేస్తున్నప్పటికీ.. కొన్ని అనివార్య కారణాల వల్ల రిఫండు ఆలస్యం అవుతోంది. రోజుకు లక్షల్లో రిటర్నులు దాఖలు చేస్తుండటంతో రిటర్నుల ధ్రువీకరణకు జాప్యం జరుగుతోంది. ఈ ప్రభావం రిఫండుపై పడుతోంది. పన్ను చెల్లింపుదారులు తమ సమాచారం సరిగా ఇవ్వకపోయినా రిఫండు విషయంలో ఇబ్బంది రావచ్చు. ముఖ్యంగా బ్యాంకు ఖాతా సమాచారం. కాబట్టి, మీరు ఒకసారి ఐటీఆర్‌ను తనిఖీ చేసుకోండి. చెల్లించాల్సిన పన్ను, మీరు క్లెయిం చేసిన మొత్తంలో అసమానతలు ఉన్నా.. చిక్కులు వస్తాయి. ఒకసారి ఆదాయపు పన్ను పోర్టల్‌కు వెళ్లి, మీకు ఏదైనా నోటీసు వచ్చిందా చూసుకోండి. కేవలం రిటర్నులు దాఖలు చేసి, దాన్ని ఇ-వెరిఫై చేయకుండా వదిలేశారా? ఇలాంటప్పుడూ మీ ఐటీఆర్ ఆదాయపు పన్ను విభాగం పరిశీలనలోకి వెళ్లదు. అనుమానాస్పద రిటర్నులను తనిఖీ చేసేందుకు పక్కన పెడుతుంటారు. ఇలాంటి వాటిల్లో మీ రిటర్ను ఉండే అవకాశం లేకపోలేదు. ముఖ్యంగా అధిక మొత్తంలో రిఫండుకు దరఖాస్తు చేసినప్పుడు ఇలాంటివి జరుగుతుంటాయి.

# త్వరలో భారత్‌కు ఓపెన్ ఏఐ యూనిట్..!




చాట్‌జీపీటీ మాతృసంస్థ ఓపెన్ ఏఐ భారత్‌లో తన కార్యకలాపాలను విస్తరించడంపై దృష్టిసారించింది. దీనిలోభాగంగా భారత్ రాజధాని న్యూఢిల్లీలో ఈ ఏడాది చివర్లో కార్యాలయం ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. భారత్‌లో చాట్ జీపీటీ వినియోగం గణనీయంగా పెరగడంతో ఈ నిర్ణయం తీసుకొంది. ''భారత్‌లో ఏఐకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయి. గ్లోబల్ ఏఐ లీడర్‌గా ఎదిగేందుకు అవసరమైన అన్ని అంశాలు భారత్‌లో ఉన్నాయి. ప్రతిభ, ప్రపంచస్థాయి డెవలపర్ సిస్టమ్, ఇండియా ఏఐ మిషన్ ద్వారా బలమైన ప్రభుత్వ మద్దతు లభిస్తోంది. భారత్‌లో తొలి ఆఫీస్‌ను ప్రారంభించి స్థానిక టీమ్‌ను ఏర్పాటుచేయడం ఆ మిషన్‌కు కట్టుబడి భారత్ లో కృత్రిమ మేధను మరింత అదుబాటులోకి తెస్తామన్న నిబద్ధతకు మొదటి మెట్టు'' ఓపెన్ ఏఐ సీఈవో శామ్‌ఆల్ట్‌మన్ పేర్కొన్నారు. అయితే ఈవిషయాన్ని భారత ప్రభుత్వం కూడా ధ్రువీకరించాల్సి ఉంది. మరోవైపు ఓపెన్ ఏఐ ఇప్పటికే ఇండియాఏఐ మిషన్ భాగస్వామి అయ్యేం దుకు అంగీకరించిన విషయం తెలిసిందే. దీనిలోభాగంగా ప్రభుత్వం కోసం ఏఐ వ్యవస్థల నిర్మాణం జరుగుతుంది. ఇందులో పాల్గొనడం ద్వారా భారత్‌లో తమ సేవలు మరింత మెరుగుపడతాయని ఆ సంస్థ భావిస్తోంది. ప్రస్తుతం భారత్‌లో లక్షల మంది విద్యార్థులు, ఎడ్యుకేటర్లు, ప్రొఫెషనల్స్, డెవలపర్లు దీనిని వాడుతున్నారు. చాట్‌జీపీటీ తాజా డేటా ప్రకారం అమెరికా తర్వాత రెండో అతిపెద్ద మార్కెట్‌గా భారత్ నిలిచింది. వీక్లీ యాక్టివ్ యూజర్ల సంఖ్య కూడా గతేడాదితో పోలిస్తే 4 రెట్లు వేగంగా పెరుగుతోంది. ఇక ఓపెన్ ఏఐ వేదికపై ఉన్న టాప్-5 డెవలపర్స్ మార్కెట్‌లో భారత్ కూడా ఒకటి. ఇక చాట్‌జీపీటీలో అత్యధిక విద్యార్థులు ఉన్న దేశం కూడా ఇదే. భారత్‌లో 'చాట్‌జీపీటీ గో' పేరుతో ఓపెన్ ఏఐ కొత్త సేవలు ప్రకటించింది. రూ.399కే ఈ ప్లాన్ అందుబాటులో ఉండనున్నట్లు తెలిపింది. మెసేజ్‌లు, ఇమేజ్ జనరేషన్, ఫైల్ అప్‌లోడ్‌ల సంఖ్యను భారీగా అనుమతించనుంది. ఇండిక్ లాంగ్వేజీ సపోర్టుతోపాటు యూపీఐతోనూ చెల్లింపులు చేసే సౌలభ్యాన్ని తీసుకొచ్చినట్లు తెలిపింది.


# వరుస లాభాలకు బ్రేక్..

## భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. జాక్సన్ హోల్ సింపోజియంలో అమెరికా ఫెడ్ చీఫ్ వడ్డీ రేట్లపై ఎలాంటి ప్రకటన చేయబోతున్నారనే దానిపై మదుపర్లలో ఆసక్తి నెలకొంది. దీనికితోడు భారత్‌పై ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ విధించిన 25 శాతం అదనపు సుంకాల బాదుడు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానుంది. ఈ గడువు దగ్గర పడడంతో వారాంతంలో మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. దీంతో మార్కెట్ సూచీల ఆరు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. సెన్సెక్స్ దాదాపు 700 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ మళ్లీ 25 వేల స్థాయి దిగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 81,951.48 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,000.71) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,291.77 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 693.86 పాయింట్ల నష్టంతో 81,306.85 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 213.65 పాయింట్ల నష్టంతో 24,870.10 పాయింట్ల వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.53గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఐటీసీ, టాటా స్టీల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ సుజుకీ, సన్‌ఫార్మా, బీఈఎల్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 67.46 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,329.30 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. సెప్టెంబర్‌లో జరిగే పరపతి విధాన సమీక్షలో ఫెడ్ 25 బేసిస్ పాయింట్లు వడ్డీ రేట్లు కట్ చేస్తుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీనిపై ఈ రాత్రికి జరిగే జాక్సన్ హోల్ సింపోజియంలో జెరోమ్ పావెల్ ఏదైనా వ్యాఖ్యలు చేస్తారని మదుపర్లు ఆసక్తిగా వేచి చూస్తున్నారు. అమెరికా వడ్డీ రేట్లు తగ్గిస్తే భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లకు కలిసొస్తుంది. రష్యా చమురును కొనుగోలు చేస్తున్న కారణంగా భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25 శాతం అదనపు సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. ఆగస్టు 27 నుంచి ఇది అమల్లోకి రానుంది. ఈ గడువు దగ్గర పడడంతో మదుపర్లలో ఆందోళన నెలకొంది. ఇది భారత వృద్ధిని దెబ్బతీస్తుందన్న భయాలు ఉన్నాయి. మన మార్కెట్ సూచీలు వరుసగా ఆరు రోజుల పాటు రాణించాయి. ఈ క్రమంలో మదుపర్లు లాభాల స్వీకరణకు దిగారు. ముఖ్యంగా ఫైనాన్షియల్, ఐటీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కారణంగా సూచీలు నష్టపోయాయి.

# నిలిచిన రియల్ మనీ గేమింగ్



నగదుతో ముడిపడిన ఆన్‌లైన్ గేమింగ్ నిర్వహణను అడ్డుకొనేందుకు కేంద్రం తీసుకొచ్చిన గేమింగ్ బిల్లుతో ఆయా సంస్థలు రియల్ మనీ గేమ్‌లను నిలిపివేశాయి. ఈ బిల్లు పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందగా.. రాష్ట్రపతి సంతకంతో చట్టంగా మారింది. అయితే.. చట్టంగా రూపాంతరం చెందకముందే వింజో, నజారా టెక్నాలజీస్ వంటి ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫామ్స్ రియల్ మనీ గేమ్స్‌ను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. ఆన్‌లైన్ గేమింగ్‌కు సంబంధించి చట్టం తీసుకొచ్చిన నేపథ్యంలో పోకర్‌బాజీ పేరిట ఆన్‌లైన్ గేములు నిర్వహించే మూన్‌షైన్ టెక్నాలజీస్ తన కార్యకలాపాలు నిలిపివేసింది. ఈ విషయాన్ని దాని అనుబంధ సంస్థ నజారా టెక్నాలజీస్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. వెబ్‌సైట్‌లోనూ ఆ విషయాన్ని పొందుపరిచింది. ఇప్పటికే వాలెట్‌లో సొమ్ములున్నవారికి విత్‌డ్రాకు అనుమతిస్తామని పేర్కొంది. రమ్మీ, సాలిటైర్, దెహ్లాపకడ్, ఫాంటసీ క్రికెట్, పోకర్ వంటి రియల్ మనీ గేమింగ్ అందించే వింజో సైతం రియల్ మనీ గేమ్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. దేశ చట్టాలకు లోబడి తక్షణమే ఆన్‌లైన్ రియల్ మనీ గేమ్‌లను ఉపసంహరించుకుంటున్నట్లు వెల్లడించింది. మొబైల్ ప్రీమియర్ లీగ్ కూడా రియల్‌మనీ గేమ్స్‌ను నిలిపివేసింది. భారత్‌లో ఎంపీఎల్ వేదికగా ఉన్న అన్ని గేమ్‌లను తక్షణమే తొలగిస్తున్నామని తెలిపింది. కొత్తగా డిపాజిట్లు స్వీకరించడం లేదని, కస్టమర్లు తమ బ్యాలెన్స్‌ను సులువుగా ఉపసంహరించుకోవచ్చని పేర్కొంది. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఇకపై ఎంపీఎల్ ప్లాట్‌ఫామ్‌పై లభించబోవని స్పష్టంచేసింది. భారత్ సహా ఆసియా, యూరప్, ఉత్తర అమెరికాలో ఎంపీఎల్‌కు 120 మిలియన్ రిజిస్టర్డ్ యూజర్లు ఉన్నారు. మరో గేమింగ్ ప్లాట్‌ఫామ్ జూపీ సైతం అన్ని పెయిడ్ గేమ్స్‌ను తొలగిస్తున్నట్లు వెల్లడించింది. లూడో సుప్రీమ్, లూడో టర్బో, స్నేక్స్ అండ్ లేడర్స్, ట్రంప్ కార్డ్ మేనియా వంటి ఫ్రీ గేమ్స్ మాత్రం కొనసాగుతాయని స్పష్టంచేసింది. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు కారణంగా క్యాష్ గేమ్స్, కాంటెస్టులను నిలిపివేసినట్లు డ్రీమ్ 11 కూడా తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. గేమింగ్ బిల్లుపై మిశ్రమ స్పందన ఇండియా గేమింగ్ రిపోర్ట్ ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా ఆన్‌లైన్ గేమ్ యూజర్లలో ఒక్క భారత్‌లోనే 20 శాతం మంది ఉండగా.. యాప్ డౌన్‌లోడ్స్‌లో 15.1 శాతం వాటా ఉంది. 2024 నాటికి 3.7 బిలియన్ డాలర్లుగా ఉన్న ఈ పరిశ్రమ, 2029 నాటికి 9.1 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. గడిచిన ఐదేళ్లలో ఈ రంగంలోని 1800 గేమింగ్ స్టార్టప్‌లలోకి 3 బిలియన్ డాలర్ల విలువైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. అయితే, ఆన్‌లైన్ రియల్‌మనీ గేమ్స్‌పై నిషేధం విధించడంపై పరిశ్రమ వర్గాల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. ఆన్‌లైన్ గేమింగ్ సమగ్రతను ఈ బిల్లు కాపాడుతోందని కొందరు చెబుతుండగా.. మరికొందరు మాత్రం ఆదాయ మార్గాలు మూసుకుపోయాయని పేర్కొంటున్నారు. ఆన్‌లైన్ నగదు గేములకు సంబంధించిన ప్రకటనల్లో పాలు పంచుకున్నవారికి గరిష్ఠంగా రెండేళ్ల జైలుశిక్ష, రూ.50 లక్షల వరకు జరిమానా విధిస్తారు. వీటి ఆర్థిక లావాదేవీల్లో ప్రమేయం ఉన్నవారికీ గరిష్ఠంగా మూడేళ్ల శిక్ష, రూ.కోటి వరకు జరిమా నా వేస్తారు. తరచూ ఈ నేరాలకు పాల్పడేవారికి మూడు నుంచి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.రెండు కోట్ల వరకూ జరిమానా విధిస్తారు. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడేవారిని నేరస్థులుగా కాకుండా.. బాధితులుగా ఈ బిల్లులో పేర్కొన్నారు. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు నేపథ్యంలో ఈ అంశం గూగుల్‌లో ట్రెండ్ అవుతోంది. ఫలానా యాప్ పనిచేస్తుందా? లేదా? విత్‌డ్రా మాటేంటి? అంటూ యూజర్లు ఆరా తీస్తున్నారు.

## ఏజీఆర్ ఊరట వార్తలు.. దూసుకెళ్లిన వొడాఫోన్ షేర్లు

ప్రముఖ టెలికాం సంస్థ వొడాఫోన్ ఐడియా షేర్లు శుక్రవారం 9 శాతం దూసుకెళ్లాయి. ఇంట్రాడేలో షేరు విలువ బీఎస్‌ఈలో రూ.7.29 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 7.77 శాతం లాభంతో 7.07 వద్ద స్థిరపడింది. సవరించిన స్థూల ఆదాయం బకాయిలపై ప్రధానమంత్రి కార్యాలయం సమగ్ర సహా య ప్యాకేజీపై చర్చించనుందన్న వార్తల నేపథ్యంలో షేర్లు పుంజుకున్నాయి. ఆర్థిక ఇబ్బంది ల్లో కూరుకుపోయిన కంపెనీకి ప్రభుత్వం ఊరటనిచ్చే అవకాశం ఉందని పలు ఆంగ్ల వెబ్‌సైట్లలో కథనాలు వచ్చిన నేపథ్యంలో వొడాఫోన్ ఐడియా షేర్లు రాణించాయి. వొడాఫోన్ ఐడియాను ఒడ్డున పడేసేందుకు టెలికాం విభాగం ప్రధానమంత్రి కార్యాలయానికి నివేదించిందని పేర్కొంద ని తెలిసింది. ఈ బెయిలవుట్ కోసం పలు ఆప్షన్లను ముందు ఉంచింది. ప్రస్తుతం అమల్లో ఉన్న గడువు వాయిదాను మరో రెండేళ్లపాటు పొడిగించడం, బకాయిల చెల్లింపులకు మరింత గడువు, ఏడాదికి చెల్లించాల్సిన ఇన్‌స్టాల్‌మెంట్లను తగ్గించ డం, జరిమానాలు, వడ్డీల్లో సడలింపులు ఇవ్వడం వంటి అంశాలు ఉన్నట్లు సమాచారం. ఏజీఆర్ బకా యిల రూపంలో వొడాఫోన్ ఐడియా సుమారు రూ.83,400 కోట్ల భారం ఎదుర్కొంటోంది. ఇప్పటికే కొంత బకాయిలను ఈక్విటీగా మార్చుకుంది.

## 27 నుండి సిద్ధి వినాయక బ్రహ్మోత్సవాలు

### ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 22 (నినాదం):** వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని 27వ తేదీ నుండి సెప్టెంబర్ ఆరవ తేదీ వరకు రుద్రారం గ్రామ పరిధిలోని గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయంలో వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పటాన్ చెరులోని ఎమ్మెల్యే నివాసంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా దేవాలయంలో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వంటశాల తో పాటు రాజగోపురం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా 27వ తేదీ రోజు మహాగణపతికి ప్రత్యేక పూజలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమై.. సెప్టెంబర్ ఆరవ తేదీన జాతర, లడ్డు వేలం పాట, రథోత్సవంతో ముగుస్తాయని తెలిపారు. భక్తులందరూ పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, మాజీ సర్పంచులు సుధీర్ రెడ్డి, వెంకన్న, అర్చకులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



**మహేశ్వరం, ఆగస్టు 22 (నినాదం):** రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ టీచర్ కాలనీ పరిధిలోని ఫెయిత్ హోమ్ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫెయిత్ ఫౌండేషన్ మినిస్ట్రీ వి. జవహర్ లాల్ నాయక్ పిలుపుమేరకు భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మెన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ సేవలో యువత ముందుకు సాగాలని, ప్రజాసేవకు రావాలని పిలుపునిచ్చారు. సభ్యులందరికీ ప్రత్యేక అభినందించారు. ప్రజలందరూ మానవసేవే మాధవసేవ నిరుపేదలకు వృద్ధులకు సహాయం చేయాలని మానవ దృక్పథంతో రావాలని ఆయన కోరారు. యువత అన్ని రంగాల్లో రాణించాలంటే ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో సమయ స్ఫూర్తిగా ఉండాలన్నారు. రాబోయే సాంకేతిక పరిమాణం సోషల్ మీడియా మరింత విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. తోటి మనిషికి సహాయం చేయాలని పేర్కొన్నారు. ఆర్థిక సాయం అందజేయడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో రామావాత్ బోనానాయక్, బి. చందర్ నాయక్, ఎం.పద్మ తదితరులు పాల్గొన్నారు,

## నగరేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు



**అల్వాల్, ఆగస్టు 22 (నినాదం) :** కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారుతల్లిగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత విరాజుల్లుతుందని అల్వాల్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నగరేశ్వర స్వామి దేవాలయం ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం అల్వాల్ పట్టణ పరిధి ఐస్ ఫ్యాక్టరీ రోడ్డు శ్రీ మురళీకృష్ణ ఎంక్లేవ్, ఫేజ్ 2 లో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నగరేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాస చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకం, విశేషాలంకరణ, ఓడి బియ్యం పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో హాజరై లలిత సహస్రనామాల పారాయణం, కుంకుమ పూజ చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో దాతలు బోనగిరి గోవర్ధన్ సహకారంతో అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు సిరిపురం ఆనంద్ బాబు, ఉప్పల రాంబాబు, అమర శ్రీనివాస్, పొద్దుటూరి నాగేశ్వరరావు, దేచు గంగాధర్, వేణుగోపాల్, గంగ రంగం, జి.జగ్గయ్య, మందమూల వీరేశం, బచ్చు చంద్రశేఖర్, గుమ్మడవెల్లి శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసరమైన సమస్యలను ముందుగా పరిష్కరించాలి

### డబుల్ బెడ్ రూమ్ బస్తీ సమస్యలపై కలెక్టర్ అధికారులతో ప్రత్యేక సమావేశం

### ప్రభుత్వ బడి బస్తీ దవాఖాన, నీటి సరఫరా మెరుగైన డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటుపై ఆదేశాలు



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఆగస్టు22,(నినాదం):** జిల్లాపరిధి కీసర మండలం దమ్మాయిగూడలోని అహ్మద్ గూడ డబుల్ బెడ్ రూమ్ కాలనీలలోని సమస్యలను ప్రాధాన్యత నిస్తూ అత్యవసరమైన సమస్యలను ముందుగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ విసి హాల్ లో అహ్మద్ గూడ 2 బిహెచ్ కె కాలనీ సమస్యల పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టరు రాధిక గుప్తాతో కలిసి జిల్లా కలెక్టరు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ 2బిహెచ్ కె ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలను పరిష్కించాలని అధికారులకు సూచించారు. స్థానికులు కోరిన విధంగా అక్కడ ప్రైమరీ స్కూలు ఏర్పాటు చేయాలని అందుకు జిల్లాలో జీరో ఎన్ రోల్ మెంట్ పాఠశాలను అక్కడ ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలను పంపాలని జిల్లా విద్యా శాఖ అధికారికి కలెక్టరు సూచించారు. 2 బిహెచ్ కె సముదాయంలో బస్తీ దవాఖాన ఏర్పాటుకు అవసరమైన గదులు అందుబాటులో ఉన్నాయని, తక్కువ ఒపి ఎన్రోల్ మెంట్ ఉన్న బస్తీ దవఖానా లోని సిబ్బందిని ప్రత్యామ్నాయంగా ఇక్కడ ఏర్పాటు చేయాలని అందుకు అవసరమైన పరిపాలన మంజూరుకై నివేదికలు పంపాలని డిఎంహెచ్ ఓ కు సూచించారు. అంగన్ వాడీ సెంటర్ కావాలని స్థానికులు కోరారని, అందుకు శిథిలావస్థలో ఉన్న తక్కువ మంది చిన్నారులు ఉన్న సెంటర్ ను ఇక్కడికి మార్పించడానికి చర్యలు తీసుకోవాలి జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సూచించారు. సుమారు 24 బ్లాకులు ఉన్న 2 బిహెచ్ కె కాలనీలో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ను ఏర్పాటు చేసి ఎలక్షన్ నిర్వహించి అధ్యక్షులను, సభ్యులను ఎన్నుకొని వారి ద్వారా చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చుకునే విధంగా, సామాజిక బాధ్యతగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతే కాకుండా అసోసియేషన్ కు ఒక బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయించాలని జిల్లా కోఆపరేటివ్ అధికారి కలెక్టరు ఆదేశించారు. 2 బిహెచ్ కె కాలనీకి సమీపంలో ఒకరేషన్ షాపును ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా సివిల్ సప్లై అధికారిని ఆదేశించారు. జిహెచ్ఎంసి హౌజింగ్ఈఈ తో కలెక్టరు మాట్లాడుతూ 2 బిహెచ్ కె కాలనీని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. డ్రైనేజి, వర్షం నీరు నిలవకుండా పైప్ లైన్ ఏర్పాటు చేయాలని, అన్ని బ్లాకులకు రూఫ్ డ్యామేజీని చిప్పింగ్ చేయించాలని, ట్యాంక్ వాటర్ లీకేజీ, ప్రహరీ నిర్మాణం, ఆట స్థలం వద్ద ఉన్న సంపుకు ఫెన్సింగ్, పిల్లలకు ఆట వస్తువుల ఏర్పాటు , లిఫ్ట్ సమస్యలను పరిష్కరించాలని అందుకు అవసరమైన ప్రతిపాదనలను తనకు పంపాలని కలెక్టరు వివరించారు. ఎలక్ట్రిసిటి పోల్స్, ట్రాన్స్ ఫార్మర్లు ఇళ్లకు దగ్గరగా ఉన్నాయని వాటి వల్ల ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని, పోల్స్, ట్రాన్స్ ఫార్మర్లకు కేసింగ్ లేక ఫెనిసింగ్ ఏర్పాటు చేయాలని విద్యుత్తు శాఖ అధికారులకు సూచించారు. 2 బిహెచ్ కె కాలనీ వాసులకు గృహజ్యోతి పథకం అమలు కావడం లేదని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

2 బిహెచ్కె కాలనీలో రోడ్డు మలుపు దగ్గర ఫ్లాష్ లైట్లు, అవసరమైన మేరకు స్పీడ్ బ్రెకర్లు, అదే విధంగా భద్రత మేరకు సిసి టివిల ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు కలెక్టరు సూచించారు. పారిశుద్య కార్మికులు రోజు వచ్చి చెత్త సేకరించేలా, స్ట్రీట్ లైట్లు ఎర్పాటు చేసే విధంగా మున్సిపల్ కమీషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. 2 బిహెచ్ కె కాలనీ వాసులకు ఏదైన ఉపాధికై చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు బ్యాంకు ద్వారా లోన్ ఇచ్చేలా ఒక మేళా ఏర్పాటు చేసి వారి నుండి దరఖాస్తులు తీసుకోవాలని ఎల్డిఎంను కోరారు. ఈ సమస్యలను తీర్చేందుకు సంబంధిత శాఖల అధికారులు జాప్యం లేకుండా చర్యలు చేపట్టి వారి సమస్యలను త్వరిగతిన తీర్చాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఈఓ విజయ కుమారి, డిఎంహెచ్ఓ ఉమాగౌరి, డిఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, డిడబ్ల్యుఓ శారద, జిల్లా హౌజింగ్ అధికారిరమణ మూర్తి, జిహెచ్ఎంసిఈఈ, ఆర్ అండ్ బి అధికారి, దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ వెంకట్ రెడ్డి, డిసిఓ, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

### కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**రంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 22 (నినాదం):** గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ ఘనంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనము సమావేశ మందిరంలో గణేష్ చతుర్థి ఉత్సవాల ఏర్పాట్ల పై డిసిపిలు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనరులు, పోలీస్ అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న వినాయకచవితి ఉత్సవాలు ప్రారంభమై సెప్టెంబర్ 6న నిమజ్జనం చేయనున్నందున, వినాయక మండపాలు ఏర్పాటు చేసే భక్తులు, నిర్వాహకులు భక్తి శ్రద్ధలతో సురక్షిత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. జిల్లాలో గణేష్ నిమజ్జనం నిర్వహించేందుకు 44 చెరువులను గుర్తించినట్లు తెలిపారు. గణేష్ శోభాయాత్ర నిర్వహించే దారిలో గుంతలు పడిన రహదారులు, ప్యాచ్ వర్క్ రిపేర్ పనులు, గణేష్ నిమజ్జనం నిర్వహించే ప్రదేశాల వద్ద క్రెన్లు, బారికేడింగ్, వేదిక ఏర్పాట్లు మున్సిపల్, ఆర్ అండ్ బి శాఖ అధికారులు కలసి చేపట్టాలని, అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ప్రణాళిక రూపొందించుకొని సమన్వయముతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా కొనసాగించాలని, సమస్యలు ఎక్కువగా ఉన్నచోట భారీ బందోబస్తు కల్పించాలని, సిసి కెమెరాలు ఏర్పాట్లు చేయాలని, భారీ కేడింగ్, బందోబస్త్, మెడికల్, సానిటేషన్, కంట్రోలింగ్ రూం తదితర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. నంబరింగ్ ఇచ్చిన మండపాల దగ్గర పరిశుభ్రత పాటించాలని, మండపాల దగ్గర ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ఫాగింగ్, సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యుత్ కు సంబంధించి ఫోల్స్ అవసరమున్నచోట ఏర్పాటు చేయాలని, లోహ్యాంగింగ్ వైర్స్ ని సరి చేయాలని అన్నారు. విగ్రహాలు ఊరేగింపు సమయంలో వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, నిమజ్జనం సమయంలో వేలాడే తీగలు, వంగి ఉన్న చెట్లు, తదితర వాటిని తొలిగించాలని తెలిపారు. చెరువుల వద్ద క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెరువుల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మున్సిపల్ అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలి సూచించారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి శశిధర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేసేలా, నిమజ్జనం సమయంలో చెరువుల వద్ద అవసరమైన క్రేన్లు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండ విద్యుత్ సరఫరా చేయాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ ఏర్పాట్లు చేపట్టేలా అధికారులకు సూచనలు చేయాలని కలెక్టర్ గారిని కోరడం జరిగినది. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, మహేశ్వరం డిసిపి సునితా రెడ్డి, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, శంషాబాద్ అడిషనల్ డిసిపి కె. రామ్ కుమార్, మాదాపూర్ అడిషనల్ డిసిపి సాయిరామ్, ఆర్డీఓలు అనంత రెడ్డి, చంద్రకళ, సరిత, జగదీశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనరులు, పోలీస్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జట్టు స్ఫూర్తి, స్నేహాలను పెంపొందించిన సెలెస్టియా

### గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్‌లో ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



**జిన్నారం/ పటాన్ చెరు ఆగస్టు 22 (నినాదం):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో గురు-శుక్రవారాలలో సెలెస్టియా-2025 పేరిట నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు ఉత్సాహంగా ముగిశాయి. జట్టు స్ఫూర్తిని, శాశ్వత స్నేహాలను, నూతన విద్యార్థులలో బలమైన అనుబంధాన్ని పెంపొందించాయి. 2025-26 విద్యా సంవత్సరంలో బీటెక్ అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు మరపురాని ప్రారంభాన్నిచ్చాయి. కొత్త విద్యార్థులు తమ సహచరులతో బంధం ఏర్పరచుకోవడానికి, సీనియర్లతో ఆనందంగా సంభాషించడానికి ముందుకు రావడంతో ఈ వేడుక ఉత్సాహం, సంగీతం, నృత్యం, స్నేహంతో నిండిపోయింది. ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనల నుంచి సరదాగా సాగిన ఆటల వరకు, ఈ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని సృష్టించింది. ఆకర్షణీయమైన ర్యాంప్ వాక్ లో పాల్గొన్నవారు విశ్వాసం, సమతుల్యత, శైలిని ప్రదర్శించి, ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. శాస్త్రీయ, సినీ నృత్యాలు కేరింతలతో మార్మోగాయి. చిన్న స్కిట్లు నవ్వులు పూయించాయి. వాద్యపరికరాలు హోరెత్తించాయి. మొత్తంగా ఆయా విద్యార్థులలో నిబిడీకృతంగా ఉన్న సామర్థ్యం, నైపుణ్యాలను వెలికితీశాయి. మిస్టర్ అండ్ మిసెస్ ఫ్రెషర్ కిరీట ధారణతో ఈ కార్యక్రమం ముగిసింది. వీరిని రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్యం-క్యాంపస్ లైఫ్ విభాగం డైరెక్టర్ అంబికా ఫిలిప్ సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొత్తగా చేరేవారు తమను తాము వ్యక్తీకరించుకోవడానికి, గీతం కమ్యూనిటీలో సభ్యులు కావడం అంటే, ఇంట్లో ఉన్నట్టుగా భావించేలా ఒక శక్తివంతమైన వేదికను సృష్టించడంలో విద్యార్థి నిర్వాహకులు చేసిన కృషిని ప్రశంసించారు. కొత్త విద్యార్థులు తమ విద్యా ప్రయాణానికి నిజంగా చిరస్మరణీయమైన ప్రారంభాన్ని ఇచ్చినందుకు వారి సీనియర్లకు కృతజ్ఞతలు తెలపడంతో, ఈ రెండు రోజుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా ముగిశాయి.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చమంటే అరెస్టులా?

### పోలీసుల అరెస్టులతో బిజెపి ఉద్యమాలు ఆగవు

### మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 22 (నినాదం):** మోసపూరిత హామీలతో గద్దనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌పై బీజేపీ పోరాటం ఆగదని మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి తెలిపారు. హామీలను అమలు చేయాలని ఉద్యమాలు చేస్తే అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బిజెపి నేతలను పోలీసులు అకారణంగా అరెస్టు చేయడంలో రాష్ట్ర బిజెపి పార్టీ తీవ్రంగా ఖండించింది. బిజెపి నేతల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించిన బీజేపీ"రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రామచంద్ర రావు పిలుపు మేరకు శుక్రవారం సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడమే కాకుండా ప్రజలను మోసం చేసిన తీరును తీవ్రంగా నిరసిస్తూ బీజేపీ ఈ పోరాటం నిర్వహించింది. శాంతియుతంగా కొనసాగుతున్న ఈ నిరసన కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు అన్యాయంగా అరెస్టులు జరపడం తీవ్రంగా ఖండించదగ్గ విషయం అన్నారు. ప్రజాస్వామ్య హక్కులను హరించడం ద్వారా కాంగ్రెస్ తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ అరెస్టుల్లో ముఖ్యంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ 131వ డివిజన్ అధ్యక్షులు కట్ట కుమార్, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, సుబ్బారావు, చక్రి, శ్రీధర్ వర్మ, కృష్ణయ్య, వసంత్, విమేష్, విజయ్ తో పాటు అనేకమంది బీజేపీ కార్యకర్తలు కూడా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోంది. హామీలు అడిగితే అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడమే ప్రభుత్వ విధానాలను దుయ్యబట్టారు. ఈ దమనకాండను బీజేపీ ఎంతమాత్రం సహించబోదని, ప్రజా ప్రయోజనాల కోసం పోరాటం మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు.

## యూనివర్సిటీల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి

### వర్సిటీల పరిరక్షణకై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలి

### యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్




**కుత్బుల్లాపూర్, ఆగస్టు 22 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ యూనివర్సిటీలలో మౌలిక వసతులు కల్పించాలని యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ ప్రభుత్వ పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని అనంతరం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఏం చంద్రకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో 15 యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందిని ఎదుర్కొంటున్నారని అన్నారు. యూనివర్సిటీల అభివృద్ధికి బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించాలని ఒక పత్రిక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్ మాట్లాడుతూ యూనివర్సిటీలో ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లతో పాటు బోధ నేతర సిబ్బంది పోస్టులు భర్తీ చేయకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని కాంట్రాక్ట్ లెక్చరర్లను సుదీర్ఘకాలం కొనసాగిస్తున్నారని ప్రభుత్వానికి తెలిపారు. ల్యాబ్ పరికరాలు, హాస్టల్స్, మెస్, స్పోర్ట్స్, ఇతర మౌలిక సదుపాయాల సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీకి 1000 కోట్లు కేటాయించాలన్నారు. ప్రతి పీహెచ్డీ విద్యార్థికి నెలకి 25వేలు ఫెలోషిప్ అందించాలని కోరారు. స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. రాష్ట్రం ఏర్పడిన నుంచి ఇప్పటివరకు యూనివర్సిటీలకు క్రమంగా నిధులు తగ్గాయని,అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు శూన్యం అని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా మహిళ, ఫారెస్ట్ యూనివర్సిటీలను తీసుకువచ్చినా కూడా కనీసం సౌకర్యాలు, ఫ్యాకల్టీ నియామకాలు చేపట్టలేదు. నిధులు లేక బాసర ట్రిబుల్ ఐటీ విద్యార్థుల ఆందోళన, విద్యార్థులకు మెస్, ల్యాబ్, లైబ్రరీ సౌకర్యాలు లేవు. రేకుల షెడ్డు, పాత భవనాలలో హాస్టల్లో నడుస్తున్నాయి. నిధులు విడుదల చేయక నిర్లక్ష్యం వహిస్తూ యూనివర్సిటీల ప్రాధాన్యత తగ్గించే కుట్రలు చేస్తున్నారు. సరియైన భోజన సదుపాయాలు, వైద్య వసతి సదుపాయాలు లేవు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. యూనివర్సిటీల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకమైన కార్యాచరణ రూపొందించాలని రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలకు సూచించారు. యూనివర్సిటీలకు ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించి వాటి అభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీల అభివృద్ధికై తగిన కార్యాచరణ తీసుకోవాలని లేనిపక్షంలో రానున్న రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలో నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాయి ,సంతు, శివ పాల్గొన్నారు.

## అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలి



**అల్వాల్. ఆగస్టు 22(నినాదం):** అమ్మవారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండి చల్లగా చూడాలని మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మమత. కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి లు అన్నారు. శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ సుదర్శన మహా యజ్ఞం ముగింపు సందర్భంగా శ్రీ బాలాజీ వెంకటేశ్వర్ స్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీలక్ష్మి సుదర్శన మహా యజ్ఞం చివరి రోజు యాగంలో పాల్గొన్నారు. వేద పండితులు ఆమెకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదంలో అందజేశారు. అనంతరం భారతీ నగర్‌లో గల శ్రీ మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపార్యం పర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైచర్, కార్యనిర్వాహణాధికారి మఠం వీరేశం, క్రతువు ఆచార్యులు విజయసారథి, అర్చకులు రఘు పంతులు, శీను పంతులు, వంశీ పంతులు ,భక్తులు సురేందర్ రెడ్డి, శివరామకృష్ణ, రాము, టిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, శరణగిరి, సయ్యద్ సాజిత్, సరిత ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన



**అల్వాల్ ఆగస్టు 22 (నినాదం):** అల్వాల్ ఎంటమాలజీ ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాల మరియు కళాశాలలో దోమలు వాటి ద్వారా వచ్చే వ్యాధులను ఏ విధంగా నియంత్రించాలి అనే అంశం మీద అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతుందని అసిస్టెంట్ ఎంటమాజిలిస్ట్ అనిల్ అన్నారు. నేను సైతంఅనే నినాదంతో శుక్రవారం లోతుకుంట అల్వాల్ డివిజన్ పరిధిలోని మోడల్ మిషన్ హైస్కూల్లో విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్య మరియు అవగాహన సదస్సును నిర్వహించటం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు పిలుపునిస్తూ, దోమల నియంత్రణ ప్రతి ఒక్క పౌరుని సామాజిక బాధ్యతగా గుర్తించి ప్రతి ఒక్కరూ వారి ఇండ్ల పరిసరాలలో నిల్వ ఉన్న నీటి పరిసరాలను గుర్తించి ఓలకపోయటం వలన దోమలార్వ చనిపోయి వాటి ద్వారా వచ్చే వ్యాధులను నియంత్రించవచ్చు అని విద్యార్థిని విద్యార్థులకు ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. అల్వాల్ సర్కిల్ పరిధిలో ప్రభుత్వ. ప్రైవేటు పాఠశాలలు 63 ఉండగా వాటిలో 49 పాఠశాలలో అవగాహన సదస్సులు నిర్వహించి సుమారుగా ఎనిమిది నుంచి తొమ్మిది వేలమంది విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది తెలిపారు. కళాశాలలు 12 ఉండగా వాటిలో ఆరు కళాశాలలో 800 మందికి అవగాహనను కల్పించడం జరిగింది. అల్వాల్ ఎంటమాలజీ సిబ్బంది లిస్వయం సహాయక మహిళా బృందాలు మరియు ఆరోగ్యశాఖ ఆశా వర్కర్ల ను కలుపుకొనిలి ప్రతి కాలనీ సంక్షేమ సంఘాలకు మరియు ఇంటింటికి తిరిగి దోమల ద్వారా వచ్చే వ్యాధులను ఏ విధంగా నియంత్రించుకోవాలో అవగాహనను కల్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డెంటమాలజిస్ట్ అనిల్ కుమార్, సూపర్వైజర్లు వేలు, రాజు, శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట

### • కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్



**అల్వాల్. ఆగస్టు 22 (నినాదం):** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని రామాంజనేయ నగర్ లో 16 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ఆర్సీసీ పైపులైన్ నిర్మాణ పనులను ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దశాబ్ద కాలంగా అన్నపూర్ణ సొసైటీ శివగంగా రామాంజనేయ నగర్ తదితర ప్రాంతాలలో మహేంద్ర హిల్స్ నుంచి వచ్చే మురుగునీటితోపాటు వర్షాకాలంలో వర్షపు నీరు పొంగిపొర్లి కాలనీలలో ప్రవహించడంతో ఆ సమస్య పరిష్కారానికి ఆర్సీసీ పైపుల నిర్మాణ పనులను చేపట్టామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడుతున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సర్కిల్ ఏఈ దివ్య జ్యోతి, నాయకులు మేకల రాము యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బైరు అనిల్ బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'పనుల జాతర'

# ప్రారంభించిన మంత్రి పొన్నం



**కరీంనగర్, ఆగస్టు 22(నినాదం):** పనుల జాతర కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురు మామిడి మండలం సీతారాంపూర్ లో 5 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీతారాంపూర్ నుండి పర్లపెల్లి వయా, పీచుపల్లి బీటీ రోడ్డు ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్. గ్రామంలో మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశారు.సుదరగిరి ఎస్సీ కాలనీలో 10 లక్షల రూపాయల తో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి సీతక్క పనుల జాతర ద్వారా అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభో త్సవాలు శంకుస్థాపనలు చేస్తున్నాంహుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న మూడు జిల్లాల పరిధిలో 46 పనులు ప్రారంభించడం జరిగింది.తెలంగాణ ప్రభుత్వం సంక్షేమం ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం పంపిణీ,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ,9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా ఇలా అనేక కార్యక్రమాలు చేశాం.అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి .ప్రజా సంక్షేమం అభివృద్ధి పై అనేక కార్యక్రమాలు తీసుకున్నాం.అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ తానజీ, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి ఇతర ముఖ్య నేతలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సమగ్ర వ్యాధి నిర్ధారణ

# పరీక్షలు విధిగా చేసుకోవాలి

### డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు




**జమ్మికుంట, ఆగస్టు 22 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఎంప్లాయిస్ కాలనీ కృష్ణ కాలనీ కూడలి వద్ద జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు (సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు) నిర్వహించడం జరిగింది.ఈ క్యాంప్ లో ఐసిటిసి విభాగం పాల్గొని హెచ్ఐవి,హెపటైటిస్ బి వంటి పరీక్షలు చేసి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది,అలాగే ఆరోగ్య శాఖ సిబ్బంది బిపి, షుగర్, టి.బి మలేరియా,డెంగ్యూ పరీక్షలు చేసి మందులు అందించడం జరిగింది.ఈ శిబిరాన్ని డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ హుజురాబాద్ సందర్శించడం జరిగింది, ఈ సందర్భంగా డాక్టర్ చందు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు హెచ్ఐవి, హెపటైటిస్ బి,టి బి, షుగర్ పరీక్షలు విధిగా ప్రతి ఒక్కరూ చేసుకోవాలని,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బీపీ,షుగర్ మందులు ప్రభుత్వం అందించే మందులనే వాడాలని తద్వారా ఆర్థికంగా భారం తగ్గించుకో వచ్చు అని మలేరియా,డెంగ్యూ,చికెన్ గునియా మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, వ్యక్తిగత పరిశు భ్రత,పరిసరాల పరిశుభ్రత, డ్రైడే ప్రత్యేకత గు రించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన, డాక్టర్ ఫర్హానుద్దీన్,మోహన్ రెడ్డి హెల్త్ హెడ్యుకేటర్, సూపర్వైజర్స్ రత్నకుమారి,దేవేందర్ రెడ్డి ఐ సీ టి సి కౌన్సిలర్ మహిపాల్,ల్యాబ్ టెక్నీషియన్స్ రామకృష్ణ, ఇబ్రహీం,హెల్త్ అసిస్టెంట్ నరేందర్,ఏఎన్ఎం రాధా ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే హెచ్ 143 సేవాభావం అభినందనీయం

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### ప్రెస్ క్లబ్, మెడికవర్ ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన







**వేములవాడ, ఆగస్టు 22(నినాదం):** వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్ లోని మహా లింగేశ్వర గార్డెన్ లో శుక్రవారం క్లబ్ మెడికవర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరం లో సుమారు 300 మంది వరకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్య సిబ్బంది, ఈ విషయాన్ని టీయూడబ్ల్యూ జె హెచ్-143 వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ వెల్లడిం చారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మె ల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఏఎంసి చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మహాలింగేశ్వర గార్డెన్‌లో జరిగిన ఈ శిబిరంలో మెడికవర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అనీష్ పబ్బ (కార్డియాలజిస్ట్), డాక్టర్ లోకేష్ (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ రాకేష్ (ఆర్థోపెడిక్ సర్జన్) వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, ఈసీజీ, టూ డీకో వంటి పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఉన్న వారిని మెడికవర్ హాస్పిటల్ కి వచ్చి వైద్యం చేయించుకో వాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్, మెడికవర్ హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం పేద మధ్యతరగతి వారికి లాభం చేకూర్చేలా పరీక్షలు నిర్వహించడం వారి సేవా భావానికి అభినందనీయమని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సేవలందించాలని మెడికవర్ వైద్య సిబ్బంది నిర్వాహకులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారు అని తెలిపారు. వైద్య పరంగా పేదలకు మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.పేద, మధ్య తరగతి వారు ఆరోగ్యం పట్ల గ్రామీణ ప్రజలు నిర్లక్ష్యం, అజాగ్రత్తగా వ్యవహరిస్తారని, వారికి అవగాహన కల్పించేందుకు ఉచి త వైద్య శిబిరాన్ని కృషిచేసిన ప్రెస్ క్లబ్- మెడికవర్ ఆసుపత్రి వారిని అభి నందించారు. అనంతరం రఫీ మాట్లాడుతూ నియోజకవర్గ, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని సద్వినియోగం చేసుకున్నారు అని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఖర్చుతో లభించే వైద్య పరీక్షలు ఇక్కడ ఉచితంగా అందించడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు జరిగిందని మహమ్మద్ రఫీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మార్కె టింగ్ హెడ్ శ్రీకాంత్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. మెడికవర్ వైద్య సిబ్బంది, ప్రెస్ క్లబ్ సభ్యులు తోపాటు తదితరులున్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో అన్ని సేవలు

### తల్లిదండ్రులు అంగన్వాడీని సందర్శించండి

### ప్రభుత్వ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవాలి

### శుక్రవారం సభలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ఆగస్టు 22(నినాదం):** చిన్నారుల కోసం అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యతో పాటు అన్ని సేవలు అందిస్తున్నామని, తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి ఇక్కడ సేవలు పరిశీలించి తమ పిల్లల్ని చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య మాత్రమే కాకుండా పిల్లల సంపూర్ణ ఆరోగ్యం పై దృష్టి ఉంటుందని తెలిపారు. అంగన్వాడీ, ఆరోగ్యశాఖ సమన్వయంతో పిల్లల బరువు, ఎత్తు, లోప పోషణ వంటివి తరచుగా పరిశీలిస్తారని తెలిపారు. దీనివల్ల పిల్లల్లో ఏమైనా లోపాలు ఉన్నా, ఎదుగుదలలో తేడాలు గమనించిన ముందే అప్రమత్తం చేస్తారని అన్నారు. ప్రతి పిల్లవాడికి రికార్డు నమోదు చేస్తారని తెలిపారు. పిల్లల్లో లోపాలు గుర్తిస్తే పరిష్కరించేందుకు వివిధ ఆస్పత్రులకు రిఫర్ చేస్తారని తెలిపారు. పుట్టిన పిల్లల నుండి ఆరు సంవత్సరాల వరకు వయసును బట్టి వారి ప్రవర్తన, ఎదుగుదలలో మార్పులు ఉండా లని, వాటిని అంగన్వాడీ ఆరోగ్య సిబ్బంది గమనిస్తారని, తద్వా రా శిశువు ఆరోగ్యాన్ని అంచనా వేస్తారని తెలిపారు. ఇవన్నీ ప్రైవేట్ పాఠశాలలో ఉండవని తెలిపారు. అందువల్ల పిల్లలం దరినీ అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేయించాలని సూచిం చారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు కావలసిన అన్ని మందులు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అ న్నారు. ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకొని మహిళలంతా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. మహిళలు తమ సమస్యలు శుక్రవారం సభలో తెలియజేయవచ్చని, అధికా రులు పరిష్కారం చూపుతారని అన్నారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు.

**ప్రభుత్వ పాఠశాల సందర్శన**

దుర్శేడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు. వారితో ఇంగ్లీష్ పాఠం చదివించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. తల్లిదండ్రుల సమావేశాలు తరచుగా నిర్వహిస్తూ పిల్లల ప్రగతిని వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, సిడిపిఓ సబిత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్, ఆగస్టు 22(నినాదం):** కరీంనగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తపల్లి మండలం ఖాజీపూర్ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్. నిధులు సుమారు 20 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని శుక్రవారం రోజున సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కొత్తపెల్లి మండల మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ లతో కలిసి గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగులకు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాసరపు శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధుల తో పాటు అధికారులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాలతో సత్కరించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి పంచాయతీ కార్యాలయం భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడారు.. వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం. పంచాయతీ కార్మికులను సన్మానించారు. వంద రోజుల పనిలో పూర్తి దినాలు పనిచేసిన కార్మికులను ఈ సందర్భంగా గుర్తించి సన్మానిం చారు. అనంతరం ఈజీఎస్ నిధులతో పశువుల పాకలు నిర్మించుకున్న రైతులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత- మహేష్, బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, ఖాజపూర్ మాజీ సర్పంచ్ ఇల్లందుల రాజమ్మ, కొత్తపెల్లి మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శంకర్ గౌడ్, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు సాబీర్ పాషా, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ కమల మనోహర్,సింగిల్ విండో డైరెక్టర్ లింగయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్లు తిరుపతి ,శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, మండల్ స్పెషల్ ఆఫీసర్ పవన్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎమ్మార్వో లక్ష్మి, ఎంపీఓ నరసింహారెడ్డి, స్పందన భువనచంద్ర.. పలువురు అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేయొచ్చా..?

### జమ్మికుంటలో ఒక వ్యాపారి రూటే సపరేటు

### మున్సిపల్ ఆదాయానికి గండి

### ఉన్నతాధికారులు ఆదేశించిన చర్యలు శూన్యం

### ఆ వ్యాపారిని కాపాడుతున్నది ఎవరు..?



**జమ్మికుంట, ఆగస్టు 22 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలో ని బస్టాండ్ సమీపంలో నిర్వహి స్తున్న ఒక కిరాణం షాప్ యజమాని ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహి స్తున్నారు. ప్రతి సంవత్సరం మున్సిపా లిటీ కట్టా ల్సిన లైసెన్స్ ఫీజు చెల్లించ కుండా సుమారు 8 సంవత్సరాలుగా తన వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా విస్తరిస్తున్నాడు. బస్టాం డు పరిసర ప్రాంతంలో లక్షలా ది రూపాయల పెట్టుబడితో షాపు నిర్వహిస్తున్న ఆ వ్యాపారి తన ఇంటి యజమానితో గొడవల కారణంగా వారి మధ్య కోర్టులో వివాదం నడు స్తుంది. అది ఆ షాప్ యజమానికి ఆ ఇంటి ఓనర్ కు మధ్య నడుస్తున్న వివాదం దానికి మున్సిపాలిటీకి ఎలాంటి సంబంధం లేదు.దీనితో ఆ ఇంటి యజమాని ఆ వ్యాపారికి కిరాయి అగ్రిమెం టు ఇవ్వలేదు. అయినప్పటికీ జమ్మి కుంట మున్సి పల్ అధికారులు ప్రతి సంవత్సరం వ్యాపారస్తుల వద్ద నుండి వసూలు చేస్తున్న ట్రేడ్ లైసెన్స్ ఫీజు ఆ వ్యాపారి దగ్గర నుండి తీసుకోవడం లేదు. ట్రేడ్ లైసెన్స్ లేకుండా షాపు నిర్వహిస్తున్న యజమానిపై చర్యలు తీసుకోవాలని స్థానిక మున్సిపల్ అధికారులను ఇంటి యజమాని ఫిర్యాదు చేసినప్పటికీ మాకు సర్వీస్ టాక్స్ కడుతున్నాడు కాబట్టి మేము ఏమి చేయలేం అని చెప్పడం కనీసం అతనికి నోటీసులు కూడా ఇవ్వకపోవడం వెనక ఏం జరుగు తుందో తెలియాల్సి ఉంది. ఈ విష యంపై మున్సిపల్ శాఖ ఉన్నత అధి కారుల నుండి జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ కు చర్యలు తీసుకోవాలని విచారణ జరిపించా లని ఆదేశాలు వచ్చినప్పటికీ చూసి చూడనట్లు ఇక్కడి అధికారులు వ్యవ హరించడం స్థానికంగా చర్చనీ యాంశంగా మారింది. పట్టణ నడిబొడ్డున లక్షల రూపాయల ట్రేడ్ లైసెన్స్ ఫీజు బకాయి ఉన్న ప్పటికీ జరిమానా తో సహా వసూలు చేయాల్సిన మున్సిపల్ అధికారులు ఆయనకు వత్తాసు పలుకుతున్నారు. ఒక చిన్న టిఫిన్ సెంటర్ నిర్వహి స్తున్న వ్యక్తి 300 రూపాయలు ట్రేడ్ లైసెన్స్ ఫీజు బకాయి ఉంటే అతని సామాన్లు తీసుకెళ్లి ముక్కు పిండి పైసలు వసూలు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది లక్షలాది రూపాయలు బకా యి ఉన్న ఈ వ్యాపారి వద్ద నుండి ఎందుకు ట్రేడ్ లైసెన్స్ ఫీజు వసూలు చేయడం లేదని మిగతా వ్యాపారులు చర్చించుకుంటున్నారు. ఆ వ్యాపారికి సహకరిస్తున్న మున్సిపల్ సిబ్బంది ఎవరు దీని వెనుక ఉన్న కథ ఏమిటి అనేది త్వరలోనే నినాదం జమ్మికుంట ప్రజలకు ఆ వివరాలు అందించనుం ది. ఒక వ్యాపారికి లైసెన్స్ ఫీజు కట్టకుండా షాపు కిరాయి అగ్రిమెంటు లేకుండా నడుస్తుంటే చర్యలు తీసుకో వాల్సిన అధికారులు ఎందుకు స్పం దించడం లేదు. ఇందులో ముడుపులు అందాయా లేక ఏదైనా ప్రలోభాలకు లొంగి పోయారా పూర్తి వివరాలు తెలియాలంటే రెండు రోజులు ఆగా ల్సిందే. ఆ వ్యాపారికి సహకరిస్తున్న వ్యక్తులు ఎవరు దీని వెనుక పెద్ద చరిత్ర ఉంది అధికారులను సైతం తప్పుదోవ పట్టిస్తున్న ఆ ఉద్యోగి బాగోతం ప్రజల ముందుకు తీసుకు రావడానికి నినాదం తన ఇన్వెస్టిగేషన్ మొదలుపెట్టింది. పూర్తి వివరాలు తర్వాత సంచికలో మీకు అందించి ఈ విషయాన్ని రాష్ట్ర మున్సిపల్ శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్కు అందించడానికి ప్రయత్నం చేస్తున్నాం.

## గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల



**కరీంనగర్, ఆగస్టు 22(నినాదం):** కరీంనగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తపల్లి మండలం ఖాజీపూర్ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్. నిధులు సుమారు 20 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని శుక్రవారం రోజున సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కొత్తపెల్లి మండల మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ లతో కలిసి గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగులకు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాసరపు శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధుల తో పాటు అధికారులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాలతో సత్కరించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి పంచాయతీ కార్యాలయం భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడారు.. వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం. పంచాయతీ కార్మికులను సన్మానించారు. వంద రోజుల పనిలో పూర్తి దినాలు పనిచేసిన కార్మికులను ఈ సందర్భంగా గుర్తించి సన్మానించారు. అనంతరం ఈజీఎస్ నిధులతో పశువుల పాకలు నిర్మించుకున్న రైతులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత- మహేష్, బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, ఖాజపూర్ మాజీ సర్పంచ్ ఇల్లందుల రాజమ్మ, కొత్తపెల్లి మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శంకర్ గౌడ్, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు సాబీర్ పాషా, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ కమల మనోహర్,సింగిల్ విండో డైరెక్టర్ లింగయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్లు తిరుపతి ,శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, మండల్ స్పెషల్ ఆఫీసర్ పవన్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎమ్మార్వో లక్ష్మి, ఎంపీఓ నరసింహారెడ్డి, స్పందన భువనచంద్ర.. పలువురు అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ స్కూల్ విద్యార్థినికి నాట్య భారతి జాతీయ అవార్డు



**కరీంనగర్, ఆగస్టు 22(నినాదం):** సాంస్కృతిక కార్యక్రమాల పట్ల వి ద్యార్థులకు విస్తృతంగా అవగాహన ఉండాలని వాటిలో పాల్గొనేం దుకు ప్రోత్సాహకాలను అందిం చాలని తద్వారా విజయాలను తప్పనిసరిగా సాధిస్తారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల లో విద్యార్థినికి నాట్య భారతి జాతీయ అవార్డు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిది :గా హాజరై మాట్లాడారు.ఈ సంద ర్భంగా మాట్లాడుతూ, విద్యార్థుల కు వివిధ కళల పట్ల అవగాహన కల్పించాలని వాటిలోని విషయా లను సమగ్రంగా తెలియ పరిచిన ట్లైతే ఆసక్తి ప్రదర్శిస్తారని అభిప్రా యపడ్డారు. పాఠశాల ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు విద్యతోపాటు పలు సంస్కృతిక కార్యక్రమాల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించడంతోపాటు వాటిలో పాల్గొనుటకై అనేక రకాలుగా అవకాశాలు కల్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ క్రమంలో దేశ రాజధాని ఢిల్లీలో లో ఇటీవల కాలంలో నిర్వహించినటువంటి నాట్య సింధూరం కార్యక్రమంలో భాగంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు పాఠశాలకు చెందినటువంటి శాన్విక సాయి, ఐదవ తరగతి, నాట్య భారతి జాతీయ అవార్డు ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. అవార్డుతో పాటు విద్యార్థినికి పతకం, సర్టిఫికేట్, ట్రోఫీని అందజేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారిపై సిడిఎంఎకు ఫిర్యాదు

### హుజురాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారిపై సిడి ఎంఎకు ఫిర్యాదు

### టౌన్ ప్లానింగ్ విభాగంలో భారీ అవకతవకలు

### సెట్ బ్యాక్,అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు శూన్యం

### అధికారులు స్పందించకపోతే లోకాయుక్త లో ఫిర్యాదు చేస్తా

### ఏఐఎస్బి తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్



**జమ్మికుంట, ఆగస్టు 22 (నినాదం):** హుజురాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారిపై మున్సిపల్ కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (సీ డి ఎం ఎ )కు డి టి సి పి డైరెక్టర్ కు వేరు వేరుగా ఫిర్యాదు చేసినట్లు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూ ర్యకిరణ్ తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ హుజురాబాద్ పట్టణంలో సెట్ బ్యాక్ తీసుకో కుండా అనుమతులు లేకుండా యదే చ్ఛగా తమ ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు చేపడుతు న్నారని అదేవిధంగా అనుమతులు పొందిన నిర్ణీత స్థలంలో కాకుండా తమ ఇష్టానుసారంగా నిర్మా ణాలు చేపడుతూ ప్రభుత్వానికి రావలసిన ఆదా యానికి గండి కొడుతున్నారని ఇంత జరిగిన అధికా రులు పట్టించుకోవడంలేదని ఆయన తెలిపారు. ఈ నిర్మాణాలను అడ్డుకొని చర్యలు తీసుకోవలసిన టౌన్ ప్లానింగ్ అధికారి వాటిని పట్టించుకోక పోవడం పలు అనుమానాలకు తావిస్తుందని ఇట్టి విషయమై మున్సిపల్ కమిషనర్ హుజురాబాద్ కి ఫిర్యాదు చేయగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్కి ప్రజావాణిలో ఫిర్యాదు చేసినప్పటికీ వారు కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఈ విషయాన్ని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు ఇప్పటికైనా స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో లోకాయుక్త లో ఫిర్యాదు చేస్తానని సూర్య కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## 'నేను సైతం'లో... సీసీ కెమెరాల ఏర్పాటు

### -శాంతి భద్రతలను కాపాడడంలో సీసీ కెమెరాలు కీలకం

### -జమ్మికుంట పట్టణ సిఐ ఎస్ రామకృష్ణ గౌడ్



**జమ్మికుంట, ఆగస్టు 22 (నినాదం) :** కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నేను సైతం కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని ఖురేషి మసీదు లో రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని సోదర భావంతో ముందుకు పోవాలని రాబోయే పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల ఎలాంటి అవాచనీయ ఘటన జరిగినా వెంటనే మనకు తెలుస్తుం దని వీలైనంతవరకు సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలని ముఖ్యంగా వ్యాపారస్తులు షాపుల యజమానులు తప్పకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

## గో బ్యాక్ రాజస్థానీ కార్మిక వ్యాపార వ్యవస్థ



**జమ్మికుంట, ఆగస్టు 22 (నినాదం):** తెలంగాణ రాష్ట్రం లో రాజసా నీ రాష్ట్ర వ్యాపా రుల వ్యాపారం తీ రు బ్రిటిష్ ఈస్ట్ ఇండియాకంపెనీ వ్యాపారాలను తల పిస్తున్నాయని, పొ ట్ట కూటికోసం రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల నుండి వలస వచ్చిన వ్యాపారులు తెలం గాణ రాష్ట్రంలోని వ్యాపారుల , కార్మికుల పొట్టను కొడుతూ ఉపాధి లేకుండా చేస్తున్నారని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఇతర రాష్ట్రాల వ్యాపారుల నుండి స్థానిక వ్యాపారుల, కులవృత్తి కార్మికుల ఉపాధిని పరిరక్షించాలని కరీంనగర్ జిల్లా జమ్మికుంట శ్రీ విశ్వకర్మ కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపాక శ్రీనివాస్ కోరారు. రాష్ట్ర సంఘ నాయకుల పిలుపుమేరకు శుక్రవారం ఇతర రాష్ట్రాల వ్యాపార విధానాలపై బందుకు పిలుపునిచ్చారు. విషయాన్ని తెలుసుకున్న స్థానిక సీఐ రామకృష్ణ గౌడ్ పోలీసులు విశ్వకర్మ కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ రాజస్థానీలకు మేము వ్యతిరేకం కాద న్నారు. వారి వ్యాపార కార్మిక విధానాలతో ఉపాధిని కోల్పోతున్నామని, స్థాని క కులవృత్తి వ్యాపార యువతకు ప్రభుత్వాల నుండి ఆదరణ కరువు కావడం తో ఉపాధి నిర్వీర్యమై, బ్రతుకు దయనీయంగా మారిందన్నారు.

## ఉత్తమ సేవలు అందించిన వారికి ఎల్లవేళలా గుర్తింపు



చింతపల్లి, ఆగస్టు 22 (నినాదం): తాము చేస్తున్న వృత్తిలో ఉత్తమ సేవలు అందించిన ప్రతి ఒక్క ఉద్యోగికి ఎల్లవేళలా గుర్తింపు లభిస్తుందని సిఐ వెంకట్ రెడ్డి అన్నారు. దేవరకొండ ఆర్టీసీ డిపో పరిధిలో జూలై మాసానికి సంబంధించి ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, ప్రయాణికులకు ఇదే స్ఫూర్తితో ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. అనంతరం ఆయన ఆదర్శ ఉద్యోగులుగా నిలిచిన ఎండి సలీముద్దీన్, కే.అశోక్ కుమార్, ఆర్. శ్రీనివాసులు, ఎస్. జనార్దన్, వి. శ్రీనివాసులు, ఎస్కే చాంద్ పాషా, ఎస్. సింహాద్రి, ఎస్. వెంకటయ్య, ఎండి. సాబీర్, ఎండి. జహంగీర్, వి.వి. రెడ్డి, ఎ. రమేష్, కే. నగేష్, ఎం. శ్రీనివాసులు, ఎండి. నిరంజన్, వి. హనుమంతు, ఆర్. శంకర్, రామానుజన్ రెడ్డి, జె. యాదయ్య , వి. యాదగిరి రెడ్డి, జె. ఎస్. రెడ్డి, సురేందర్ లకు అవార్డులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు మాట్లాడుతూ కండక్టర్లు, డ్రైవర్లు, ఇతర ఉద్యోగులు సమిష్టిగా పనిచేసి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలవడం అభినందనీయమన్నారు. ఇదేవిధంగా ఇకముందు కూడా ఉత్తమ సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలవాలని పలు సూచనలు చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎం.ఎఫ్ వెలుగు కృష్ణయ్య వెల్ఫేర్ బోర్డు మెంబర్లు పాపరాజు, సమద్, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు లేక ఇబ్బందులకు గురయ్యాం





**ఇందిరమ్మ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డులు పంపిణీ చేశాం**

**మంత్రి సీతక్క**

**రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా 'పనుల జాతర'**

మహబూబాబాద్, ఆగస్ట్ 22 (నినాదం): కొత్తగూడ, గంగారం మండలాలలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పనుల జాతర-2025, కార్యక్రమంలో భాగంగా పనుల ప్రారంభోత్సవాలు, కొత్తగా చేపట్టే పనుల భూమి పూజ కార్యక్రమాలు, చేసి హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటారు. అనంతరం గంగారం రైతు వేదికలో రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కొత్తగూడ మండల కేంద్రంలో 12, లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ చేశారు. తిరుమలగండి - పూట్టల భూపతి గ్రామాల మధ్య 1,కోటి 60 లక్షల నిధులతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. గంగారం హాస్టల్ గుంపు, ఎంపిడీవో కార్యాలయం ప్రాంగణంలో మొక్క నాటి నీరు పోసారు,1, కోటి 50 లక్షల నిధులతో నిర్మించనున్న గంగారం మండలం ప్రజా పరిషత్ కార్యాలయ నూతన భవన్ నిర్మాణం కోసం భూమి పూజ చేసారు.గంగారం కేంద్రంలోనీ రైతు వేదికలో మండలానికి చెందిన (825) లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పనుల జాతర - 25, కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తుందని, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ, రైతు భరోసా, బీమా, పెట్టుబడి సహాయం, రుణమాఫీ వడ్డీలేని రుణాలు, 200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్, మహ లక్ష్మీ పథకం అమలు, గృహ జ్యోతి పథకం కింద 500 లకే సబ్సిడీ గ్యాస్ పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలో రేషన్ కార్డులు పంపిణీ లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని, ప్రస్తుతం ఇందిరమ్మ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు బస్ లు, పెట్రోల్ పంపులు నిర్వహణ, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, చేస్తుందన్నారు. గంగారం మండలంలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం సోలార్ ఉత్పత్తి, కోళ్ళ ఫామ్ హార్టికల్చర్ వ్యవసాయ, సహకార, గ్రామీణ ప్రాంతాల్లో దొరికే ఉత్పత్తుల వినియోగం పై తదితర రంగాల్లో ఉపాధి అవకాశలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మంత్రి అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా యూరియా పంపిణీ కోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి కొరత నివారణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్పీ సుధీర్ రామ్ నాధ్ కేకన్, రెవెన్యూ డివిజనల్ అధికారినీ కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డిఎసఓ ప్రేమ్ కుమార్, ఏడిఏ శ్రీనివాస్, సిడిపిఓ నిలోఫర్ అజ్మీ, తహసిల్దార్ బాల కృష్ణ, ఏంపిడిఓ మున్నార్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్, పంచాయతీ రాజ్, వీరభద్రం, విద్యాసాగర్, హౌసింగ్ పీడి రాజయ్య పాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థి ప్రశ్నించడం నేర్చుకోవాలి




మిర్యాలగూడ ఆగస్టు 22 (నినాదం): ప్రతి విద్యార్థి ప్రశ్నించడం ద్వారా అనేక విషయాలను తెలుసుకోవచ్చని ప్రశ్న ఎక్కడైతే ఉంటుందో సమాధానం కూడా అక్కడే ఉంటుందని తెలంగాణ విద్యా వికాస వేదిక నాయకులు కస్తూరి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం స్థానిక మిర్యాలగూడలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిచయం శాస్త్రీయ దృక్పథం అనే అంశం పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మంత్రగాళ్ళు తంత్రగాళ్ల పేరుతో వచ్చి పేద ప్రజలను మోసం చేస్తున్న వాటిని నమ్మవద్దని అన్నారు. సామాజికవేత్త డాక్టర్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టిక ఆహారం తీసుకోవాలని రోజువారి ఆహారంలో ఆకుకూరలు గుడ్డు పప్పు లాంటివి తినడం ద్వారా శరీరానికి కావాల్సిన ప్రోటీన్స్ విటమిన్స్ అందుతాయని ఆపిల్ కన్నా అరటి మేలు చేస్తుందని లడ్డు కన్నా గుడ్డు మరి ఎంతో మంచిదని అన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కొండల్ రెడ్డి మ్యాజిక్ ద్వారా సైన్స్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్ నాయక్, ఉపేందర్, ముంతాజ్ బేగం, తావూరియా, సంతోష్,అనిత జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, బేబీ రాణి,కాంతయ్య,స్వామి,జానయ్య, లక్ష్మయ్య, జంగయ్య,మీనా, భవాని, సీమ, నస్రీన్, రేణుక,పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రోజుకు చేరిన శిక్షణ తరగతులు



సూర్యాపేట ప్రతినిధి ఆగస్టు 22 (నినాదం): రూబీ కాన్ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్రోల్మెంట్ చేసుకున్న విద్యార్థులకు శిక్షకులు కే. శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, కృష్ణ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డా. వి .వెంకటేశులు ఆధ్వర్యంలో 3 వ రోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షకుడు కే శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు బ్యాంకింగ్ రంగంలో సులభంగా ఉద్యోగాలు పొందుటకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు . బ్యాంకులో ఉద్యోగం సాధించిన అనంతరం వారి విధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ అశోక్ కుమార్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జానపద కళాకారుడికి సన్మానం



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం): ప్రపంచ జానపద దినోత్సవం సంధర్బంగా ప్రముఖ సీనియర్ జానపద కళాకారుడు బల్లి సురేందర్ కు కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలను యావత్ ప్రపంచానికి జానపదాలు చాటుతున్నాయని అన్నారు. జన జీవన వైవిధ్య విధానమే జానపదమనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. స్థానిక జానపద కళాకారులను అందరూ ఆదరించి ప్రోత్సహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ జిల్లా కాంగ్రెస్ చైర్మన్, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు విస్లావత్ దేవన్, రామ్నారాయణ పాల్గొన్నారు.

## శుభానంద దేవి ఆలయంలో ఘనంగా లక్ష పుష్పార్చన



మహాదేవపూర్ ఆగస్టు 22 (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలోని శుబానంద దేవి అమ్మవారికి శ్రావణమాసం చివరి శుక్రవారం రోజున ఆలయ ఉప ప్రధాన అర్చకులు పనకంటి పనింద్ర శర్మ వేదమంత్రాల మధ్యలో లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయంలో భక్తులు సామూహిక లలిత సహస్రనామ పారాయణం చేశారు.. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అమ్మవారికి జరుగుతున్న వివిధ రకాల పుష్పాలతో నిర్వహించిన లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని వీక్షించి పునీతులయ్యారు,అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మహేష్ తో పాటు వివిధ ప్రాంతాల భక్తులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలికి సన్మానం




మహాదేవపూర్ ఆగస్టు 22 (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన లింగాల రామయ్య ఉపాధి హామీ కూలికి శుక్రవారం గ్రామపంచాయతీలో అధికారులు సన్మానించారు. ఉపాధి హామీ పనుల్లో 100 రోజులు పాల్గొని పనుల్లో ఉత్సాహం చూపించినందుకు గాను బెస్ట్ వర్కర్ గా అతన్ని సన్మానించినట్లు అధికారులు తెలిపారు. తనను బెస్ట్ వర్కర్ గా ఎంపిక చేసి సన్మానించినందుకు గాను అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, డి ఎల్ పి ఓ వీరభద్రయ్య, ఉపాధి హామీ ఎపిఓ, ఎఫ్ ఎ, గ్రామ కార్యదర్శి కల్పనతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్



మహాదేవపూర్ ఆగస్టు 22,( నినాదం): బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పిలుపుమేరకు తెలంగాణ సెక్రటేరియట్ ముట్టడికి వెళ్లకుండా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల బిజెపి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలైనా ఎలాంటి అభివృద్ధి జరగలేదని హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలో మురుగునీరు, రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ, పరిశుభ్రత విషయంలో కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం నిర్లక్ష్యం వహిస్తుందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న పంచాయతీ ఎలక్షన్లు నిర్వహించకపోవడం, ఓడిపోతామనే భయంతోనే పంచాయతీ ఎలక్షన్లకు వెళ్లడం లేదని ఆయన అన్నారు. అరెస్టు చేసిన వారిలో మండల ఉపాధ్యక్షుడు మహేష్ రెడ్డి, బీజేపీ నాయకులు కన్నెబోయిన ఐలయ్య, బల్ల శ్రావణ్ కుమార్, లింగంపల్లి వంశీ, పూర్ణచందర్, జోగేశ్వర్, తో పాటు పలువురు బిజెపి నాయకులు ఉన్నారు.

## దేవాలయ నిర్మాణం పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి



నర్సంపేట, ఆగస్టు 22 (నినాదం): దుగ్గొండి మండలం రాజ్యతండా గ్రామంలో నూతనంగా నిర్మించనున్న దుర్గమ్మ దేవాలయం పనులను ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ప్రభుత్వం నుండి దుర్గమ్మ దేవాలయం నిర్మాణం కొరకు సిజిఎఫ్ నిధుల ద్వారా రూ.12 లక్షలు మంజూరయ్యాయి. దుర్గమ్మ దేవాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గమాతా అమ్మవారి ఆశీస్సులతో గ్రామాలన్నీ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాసు,పీసీసీ సభ్యులు పెండెం రామానంద్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తండా బిడ్డకు ఓయూ డాక్టరేట్

**ఓయూలో మెరిసిన మట్టిలో మాణిక్యం**

**డాక్టర్ భూక్యా నాగేశ్వరావు**

**అభినందించిన కిసాన్ పరివార్ వ్యవస్థాపక అధ్యక్షులు భూపాల్‌నాయక్**



డోర్నకల్ /మరిపెడ ఆగస్టు 22(నినాదం): అత్యంత డిగ్రీ అయినా డాక్టరేట్ ను సాధించడం సాధారణంగా చాలా కష్టం..మారుమూల మోదుగడ్డ తండా నుండి మెదడులోని కనితి మరియు దానిలో వచ్చే క్యాన్సర్ రకాలపై పరిశోధన చేసి ఓయూ డాక్టరేట్ సాధించిన భూక్యా నాగేశ్వరరావు ను ప్రముఖ పారిశ్రామికవేత్త యువ దళపతి కిసాన్ పరివార్ వ్యవస్థాపక అధ్యక్షులు భూపాల్ నాయక్ ప్రత్యేకంగా అభినందించారు..సిరోలు మండలం మోదుగడ్డ తండా నుండి డాక్టరేట్ సాధించినందుకు భూక్యా నాగేశ్వరరావును కిసాన్ పరివార్ సిరోల్ మండల ఇంచార్జ్ బానోత్ విష్ణు నాయక్,జిల్లా కోఆర్డినేటర్ హరిబాబు, కిసాన్ పరివార్ వారియర్స్ అభినందనలు తెలియజేశారు..నిరుపేద వ్యవసాయ కుటుంబంలో జన్మించి మెదడులోని కనితి మరియు దానిలో వచ్చే క్యాన్సర్ రకాలపై పరిశోధన చేయడం నిజంగా గర్వించదగ్గ విషయమని,గిరిజన జాతికి,పుట్టిన మోదుగడ్డ తండకు,మహబూబాద్ జిల్లా కు మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టారన్నారు..

**డాక్టరేట్ సాధించిన భూక్యా నాగేశ్వరరావు మాటల్లో....**

మోదుగుడ్డ తండా, సిరోలు మండలం, మహబూబాద్ జిల్లా కు చెందిన భూక్యా హర్జ-బీభమ్మ కుమారుడైన, భూక్యా నాగేశ్వరరావు మారుమూల ప్రాంతం గిరిజన తండా నుండి పేద కుటుంబంలో జన్మించి, చిన్నతనం నుండే చదువుపై మిక్కిలి ప్రేమతో,ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని,చదువుపై ఉన్న ఆసక్తిని పట్టు వీడవని విక్రమార్కులాగా కష్టపడి ఈ రోజు ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 84వ కాన్వకేషన్లో ఉస్మానియా యూనివర్సిటీ ఉపకులపతి అయిన ప్రొఫెసర్ కుమార్ మరియు విస్రో చైర్మన్ వి.నారాయణ చేతుల మీదుగా పి.హెచ్.డి అవార్డు అందుకోవడం జరిగినది.తను చేసిన పరిశోధన మెదడులోని కనితీ మరియు దానిలో క్యాన్సర్ రకాలు అనే అంశం మీద ప్రొఫెసర్ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో"లోతైన అభ్యాసాన్ని ఉపయోగించి మెదడు విశ్లేషణ మరియు విభజన"కనితి విభజనలు మరియు క్యాన్సర్ రకాలను కొనుక్కోవడం జరిగినది.ఈ పరిశోధనకు గాను ఉస్మానియా యూనివర్సిటీ నుండి పీ.హెచ్.డి అవార్డు ఇచ్చారు.ఈ అవార్డు అందుకున్న తదనంతరం తను మాట్లాడుతూ నేను చేసిన పరిశోధన విజయవంతమై, పి.హెచ్.డి అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది అని, ఇది మన జిల్లా వాసులకు అంకితం అని, నన్ను ప్రోత్సహించిన నా గురువులకు, నాకు అండగా నిలబడిన నా స్నేహితులు, బంధువులు మరియు నా ఊరి ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటనని అన్నారు.ఈ అవార్డు ఒక నీరుపెద యువకుడుకి వచ్చినందుకు మోదుగడ్డ తండలో పండుగ వాతావరణం సంతరించుకున్నది. అలాగే బంధుమిత్రులు మరియు స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు



నర్సంపేట, ఆగస్టు 22(నినాదం): దుగ్గొండి మండలంలోని రేకంపల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, క్రియాశీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం గులాబీ కండువా కప్పుకొని బిఆర్ఎస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఇందిరమ్మ కమిటీ మెంబర్ సొసైటీ మాజీ డైరెక్టర్ఇజ్జగిరి రాజయ్య గారు, ఇజ్జగిరి కుమారస్వామి, ఇజ్జగిరి రంజిత్ ,గాదం సాంబయ్య పొన్నం రాజు,పొన్నం రాంబాబు, కానుగులకుమారస్వామి, కానుగుల బాబు , బొమ్మరబోయిన సాంబయ్య,ఇమ్మడిమల్లయ్య, ఈసంపల్లి విల్సన్,కొలుగూరి ఆగస్టిన్, భాషబోయినరాజు,కొలమూరి బాబు తోకల రాజిరెడ్డి ఉన్నారు.ఈ సందర్బంగా పెద్ది మాట్లాడుతూ భవిష్యత్తులో నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలు గెలుచుకోవాలని మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకిన్ రాజేశ్వరరావు, నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజకుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ పొన్నం మొగిలి, క్లస్టర్ ఇంచార్జ్ మెరుగు రాంబాబు, శంకేసి కమలాకర్, భూరీరచంద్ గౌడ్, బొమ్మగాని వెంకన్న, గ్రామ సీనియర్ నాయకులు పింగిలి మోహన్ రెడ్డి, సొల్లేటి కొమరారెడ్డి, గ్రామ అధ్యక్షులు నీరటి మురళి, గ్రామ మాజీ సర్పంచ్ ఇమ్మడి యుగంధర్ ఎంపీటీసీ రంపీససోని రతన్, తౌటి రవి, శానబోయిన నరసింహ స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షులు మంద శ్రీనివాస్, కొలువురి భాస్కర్, ఇసంపల్లి సీమోన్, మంద నరేష్, కొలుగూరి మధుకర్, గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి



నర్సంపేట, ఆగష్టు 22(నినాదం): నెక్కొండ మండలంలోని అప్పలరావుపేట గ్రామంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల జాతర ప్రారంభోత్సవ నూతన పనుల భూమి పూజ కార్యక్రమాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామంలో నూతన పనులకు శంకుస్థాపన చేసి పూర్తయిన పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాదవరెడ్డి మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపాధి కల్పించడానికి ఈ పథకంఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రైతులకు ఉపాధి హామీ పథకంలో ఉద్యానవనం పంట సాగులో సబ్సిడీ ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఆయిల్ ఫామ్ పండ్ల తోటలు వంటి పంటలను సాగు చేయాలని చెప్పారు. గొర్రెలు, గేదెల షెడ్లకు ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తుందన్నారు.గ్రామంలో ఎస్సీ కాలనీ సమీపంలో భారీ వర్షాలు కురిసిన సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పలువురు గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వర్షం నీరు వెళ్లడానికి త్వరలోనే కల్వర్టు ఏర్పాటు చేస్తామనిహామీ ఇచ్చారు. గ్రామంలో రోడ్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం అధికారులతో కలిసి ఎమ్మెల్యే దొంతి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,అడిషనల్ పీడీ రేణుక, టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,,నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు భక్కి అశోక్,డిసిసి కార్యదర్శి పెండ్యాలహరిప్రసాద్,పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయి కృష్ణ,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్, లావుడ్య తిరుమల్ చౌహన్, ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను,కార్యదర్శి కర్ర చెన్న రెడ్డి,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,కక్కెర్ల నాగయ్య,సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి,అప్పలరావు పెట గ్రామ పార్టీ అధ్యక్షులు తిప్పని రమేష్,ఉపసర్పంచ్ ఉడుగుల అశోక్, వడ్డే యాకంబ్రం తదితరులు పాల్గొన్నారు.

## యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**బిఆర్ఎస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి**



కోదాడ,ఆగస్టు 22(నినాదం): రైతులకు యూరియాను అందజేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం అనంతగిరి మండల కేంద్రంలోని మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.యూరియా కొరత లేదని ప్రభుత్వం చెప్పడం సిగ్గు చేటన్నారు. యూరియా కోసం రైతులు పొద్దస్తమానం ఎరువుల దుకాణాల వద్ద, రైతు ఆగ్రో ఏజెన్సీస్ వద్ద పడుకోవడం అంతా చూస్తున్నదేనన్నారు. .రైతులు యూరియా కోసం రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితిని ఈ కాంగ్రెస్ సర్కార్ తీసుకొచ్చిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ఏనాడూ రైతులకు ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా చూసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రైతులు, అన్ని వర్గాల ప్రజలు సరైన గుణపాఠం చెబుతారన్నారు. అనంతరం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ... ప్రభుత్వం చెప్పిన ఏ యొక్క పథకాన్ని పూర్తిస్థాయి అమలు చేయడం లేదన్నారు.రైతులకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించడంలో పూర్తిస్థాయిలో విఫలమైందన్నారు. నిరుద్యోగుల కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం ఊసే లేదన్నారు. కేవలం పథకాలను ప్రారంభిస్తున్నారే కానీ వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని అందుకే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై పూర్తి వ్యతిరేకతతో ఉన్నారని ఈ వ్యతిరేకతను రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్ల రూపంలో చూపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో...మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు యండి అఫ్జల్, పార్టీ సీనియర్ నాయకులు పి వీరయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య బోస్, మండల పార్టీ నాయకులు, కల్వకుంట్ల బిక్షం,కాకాని వెంకటేశ్వర్లు,దొంగరి నాగేశ్వరరావు,మాజీ ఉప సర్పంచ్ ఎస్డి కమల్,కంటూ శ్రీకాంత్,భూక్య జయరాం, మట్టపల్లి శ్రీను,బెల్లంకొండ ఏడుకొండలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మణిద్వీప వర్ణన పూజకు బయలుదేరి వెళ్లిన మహిళలు



చింతపల్లి, ఆగస్టు 22( నినాదం): హైదరాబాదులోని మన్నెగూడ లో ఉన్న బిఎంఆర్ సరిత కన్వెన్షన్ హాల్లో శ్రీ శైవ క్షేత్ర వనితా శక్తి ఇంటర్నేషనల్, ధర్మో రక్షితి రక్షితః ట్రస్ట్, వాసవి ఇంటర్నేషనల్ పరివార్ ల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన మణి ద్వీప వర్ణన పూజ, శివ సహస్రనామ పారాయణం, శ్రీ వాసవి మాత సాక్షాత్కారం, తదితర పూజా కార్యక్రమాల్లో పాల్గొనడానికి మండల కేంద్రానికి చెందిన సుమారు 30 మంది మహిళలు బయలుదేరి వెళ్లారు. సమాజానికి ఆధ్యాత్మిక చింతన, భక్తి భావం అందించడమే తమ లక్ష్యమని మహిళలు తెలిపారు.

## ఉపాధిహామీ పనుల జాతర ప్రారంభం



నూతనకల్, ఆగస్టు 22 (నినాదం): మండల కేంద్రంలో ఉపాధి హామీ పనుల జాతరలో భాగంగా శుక్రవారం పశువుల షెడ్ల నిర్మాణానికి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఏస్సిఎస్ చైర్మన్ నాగం జయసుధ భూమి పూజ చేశారు. ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం పని కల్పిస్తుందని తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలు,ఎంపీడీవో సునీత,ఎంఈఓ రాము నాయక్, ఎస్ఓ మాధవి,టీఏ స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ ఫొటోగ్రాఫర్ రహీముద్దీన్‌కు ఘన సన్మానం



**సుల్తానాబాద్, ఆగస్టు 22(నినాదం):** సుల్తానాబాద్ మండల సీనియర్ ఫోటోగ్రాఫర్ మహమ్మద్ రహీముద్దీన్ ను ఫోటో గ్రాఫర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించారు. 186వ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు పెద్దపల్లి జిల్లా నంద న గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిం చారు. ఇందులో భాగంగా సుల్తానాబాద్ మండ లానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ రహీముద్దీ న్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అ ధ్యక్షులు హుస్సేన్, ప్రధాన కార్యదర్శి సివి రవి, జి ల్లా రాష్ట్ర అధ్యక్షుడు పోగుల విజయ్ కుమార్, మండల అధ్యక్షుడు రామకృష్ణ హాజరై, సన్మానిం చారు. అనం తరంరహీం మాట్లాడుతూ, సీనియ ర్ ఫోటో గ్రాఫర్లను గౌరవిస్తూ,తోటి ఫోటో గ్రాఫర్లకు ఆపదలో చేదోడు వాదోడుగా నిలుస్తూ,సంఘాన్ని ఏక తాటిగా నడిపిస్తున్నరాష్ట్ర,జిల్లా,మండల ఫో టో,వీడియో గ్రాఫర్ల సంఘ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## పనుల జాతరలో పాల్గొన్న
# మంత్రి వివేక్ వెంకటస్వామి



**చెన్నూర్ ఆగస్టు 22 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గం లో పనుల జాతర ఉత్సాహంగా కొనసాగుతోంది. అభివృద్ధి పనుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న కట్టుబాటును మరోసారి ప్రతిబింబించేలా, రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా.జి వివేక్ వెంకట స్వామి జిల్లా కలెక్టర్ శ్రీ కుమార్ దీపక్ తో కలిసి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు భీమారం మండల కేంద్రంలో అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామ చిన్నారుల భవిష్యత్తు కోసం విద్య, పోషణ, ఆరోగ్యం అన్నీ ఒకే చోట లభించేలా అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటవుతున్నాయని మంత్రి తెలిపారు ఇదే కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబం ఇందిరమ్మ ఇల్లు కోసం విజ్ఞప్తి చేయగా, మంత్రి వెంటనే స్పందించి అక్కడే ఉన్న అధికారులకు త్వరితంగా ఇల్లు మంజూరు చేయాలని ఆదేశించారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి, ప్రతి అర్హుడికి గృహం కల్పించడమే లక్ష్యం. ఇదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సంకల్పం" అని మంత్రి వివేక్ స్పష్టం చేశారు అనంతరం జైపూర్ మండలంలో నిర్వహించిన పనుల జాతరలో పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. రహదారులు, పాఠశాలలు, కమ్యూనిటీ హాల్స్, ఇండ్ల నిర్మాణం వంటి పనులు సమానంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పక నెరవేరుస్తుంది. ప్రభుత్వం ఎప్పుడు రైతు పక్షపాతి, పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు, యువత కోసం ఉద్యోగాలు ఇవన్నీ కాంగ్రెస్ పాలనలోనే సాధ్యం. ప్రతి గ్రామం వెలుగుతో, ప్రతి కుటుంబం సంతోషంతో నిండిపోవడమే మన లక్ష్యం" అని అన్నారు ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# పనుల జాతరలో భాగంగా అభివృద్ధి పనులు

## కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్,ఆగస్టు 22 (నినాదం న్యూస్):** ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర - 2025 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం అంకుశాపూర్ లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పనుల జాతర కార్యక్రమంలో భాగంగా పంచాయితీ కార్యాలయాల భవనాలు, అంగన్వాడి కేంద్రాలు, గ్రామాలలో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయ భవ నాన్ని 20 లక్షల రూపాయల ఉపా ధి హామీ నిధులతో నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రుల ను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ అమలు చేస్తుందని, ఈ నేపథ్యంలో పనుల జాతర కార్యక్రమం ద్వారా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పనుల జాతర కార్యక్రమంలో గత 100 రోజులుగా ఒక్క సెలవు కూడా లేకుండా నిరంతరం పని చేసిన మున్సిపల్ సిబ్బంది సేవలు అభినందనీయమని తెలుపుతూ వారిని శాలువాలతో సత్కరించారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు మారుమూల ప్రాంతాల వరకు చేరి అర్హులైన లబ్ధిదారులకు అందించడంలో ప్రభుత్వం అధికారులు, సిబ్బంది పాత్ర కీలకమైనదని తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. అనంతరం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పంచాయితీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. జిల్లాలోని దహేగాం మండలం గిరివెల్లి గ్రామంలో గల రైతు వేదికలో ఏర్పాటుచేసిన పనుల జాతర సమావేశానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి గ్రామంలో పంచాయతరాజ్ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం దిశగా అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ వంటి పథకాలను అమలు చేస్తూనే విద్యారంగాన్ని బలోపేతం చేస్తుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ప్రజల రక్షణ కొరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి సేవలు అందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తరావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, పంచాయితీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణ, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, తహసిల్దారు రియాజ్ అలీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి మౌనిక, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి




**ఆసిఫాబాద్,ఆగస్టు 22( నినాదం న్యూస్):** రక్తదానం చేయడం బాధ్యతగా తీసుకోవాలని ప్రిన్సిపల్ జిల్లా జడ్జి ఎం.వి. రమేష్ తెలిపారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని బ్రహ్మకుమారి ఈశ్వరియ విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిర కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, సీనియర్ సివిల్ జడ్జి యువరాజ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్, జిల్లా వైద్యాధికారి సీతారాం, ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రవీణ్ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జిల్లా జడ్జి మాట్లాడుతూ రక్తదానం మనిషి మాత్రమే చేయగలడని అన్నారు. ఒకరు చేసిన రక్తం ముగ్గురికి ఉపయోగపడుతుందని, ప్రపంచంలో ప్రతి మూడు నిమిషాలకు ఒకరికి రక్తం అవసరం పడుతుందన్నారు. దీన్ని ఉద్దేశించి వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాలుగు రోజులపాటు జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో రక్తదాతలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఎవరికివారుగా సంబంధం లేదన్నట్టు వ్యవహరిస్తే గ్రహీతలకు ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్తం ఇవ్వడానికి అర్హులేనని తెలిపారు. బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా లక్ష యూనిట్లు రక్త సేకరణకు నడుము కట్టడం గొప్ప విషయం అన్నారు. సీనియర్ సివిల్ జడ్జి యువరాజ మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఉచిత న్యాయం అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు దీనికోసం పేద ప్రజలు నేరుగా లీగల్ సర్వీస్ సెంటర్ ను సంప్రదించవచ్చన్నారు. ప్రభుత్వ నూతనంగా మధ్యవర్తిత్వ కార్యక్రమాన్ని తీసుకువచ్చిందన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి
# బీపీ మిషన్లు అందజేత
### -సామాజిక సేవకుడు గుజ్జ వినయ్ రావు



**సుల్తానాబాద్, ఆగస్ట్ 22 (నినాదం):** సుల్తానాబాద్ పట్టణంలోని వారాహి రెస్టారెంట్ అ ధినేత గుజ్జ విజయ్ రావు కుమారుడు గుజ్జ హ ద్యుత్ రావు జన్మదినం సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పేషంట్ల సౌకర్యార్థం బీపీ మిషన్లు అందజేసి ఉదారత చాటుకున్నారు. అనంతరం స్థానిక మానసిక వికాలంగుల కేంద్రం లో అన్నదానం నిర్వహించారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్న గుజ్జ విజయ్ రావు తన కుమారుడి జన్మదినం సందర్భంగా ప్ర భుత్వ ఆసుపత్రికి బీపీ మెషిన్లు అందజేయడం ప ట్ల ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒజ్జ స తీష్ యాదవ్, చిట్టవేని సదయ్య, ఆశినేని సంతో ష్,కార్తీక్అజయ్,సాయి,శివ,రౌతు విజయ్ పాల్గొన్నారు.

## డీలర్లను అరెస్టు చేయడం అమానుషం




**ధర్మారం ఆగస్టు 21 ( నినాదం):** చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న దర్మారం మండల రేషన్ డీలర్లను అరెస్ట్ చేసి నిర్బంధించ డం అమానుషమైన చర్య అని మండల డీలర్ల సంఘం అధ్యక్షులు దొనికెన తిరుపతి గౌడ్ అన్నారు. అరెస్ట్ అయిన రేషన్ డీలర్లు దేవి పోచయ్య సుంచు లలిత నార రమేష్ తదితరులు ఉన్నారు.

## నర్సింగపూర్‌లో పనుల జాతర



**ధర్మారం ఆగస్టు 21 (నినాదం):** మండలంలోని న ర్సింగాపూర్ గ్రామం లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్య క్రమంలో ఈ రోజు నూతనంగా నిర్మిస్తు న్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇంకుడు గుంతలకు ముగ్గు పోయడం జరిగింది. ఆలాగే ఉపాధి హామీ పథకంలో 100 పూర్తి చేసుకున్న కూలీలకు శా లువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దం గంగా రెడ్డి , తాజా మాజీ సర్పంచి సురకంటి శ్రీనివాస్ రెడ్డి , పత్తిపాక, నాయకంపల్లి, నర్సింగాపూర్ తాజా మాజీ ఎంపిటీసి బద్దం అజయ్ పాల్ రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి జే .అంజలీధర్ . ఫీల్డ్ అసిస్టెంట్ తోట సునీత , అంగన్వాడీ ఉపాధ్యాయురాలు గుండా జ్యోతి, ఆశ కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు,మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 22(నినాదం):** శ్రావణ మాసం చివరి శుక్రవారం సంద ర్భంగా విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శాంతి నగర్ లో గల కోదండ రామాల యంలో ధర్మ పరిరక్షనార్థం లోక కళ్యాణం మాతృశక్తి ఆధ్వర్యంలో సుమారు 45 మంది శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం కుంకుమ అర్చన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆలయ కమిటీ వారి సహకారం ఆలయ ప్రధాన అర్చకుల సహకారంతో ఘనంగా శుక్రవారం వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఆలయ పూజారి రమేష్,శ్రీనివాస్, రామారావు లు శాస్త్రోత్తంగా పూజలు నిర్వహించి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టా లని అందరిని ఆశీర్వదించారు.

# రైతుల గోస పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

## పెద్దపల్లి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి



**మంథని టౌన్ ఆగస్టు 22 (నినాదం):** మంథని ప్రాంతంలోని రైతులు యూరియ కోసం రోజంతా లైన్లో నిలబడి హరి గోసపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తిన ట్లుగా వ్యవహరిస్తుందని, రైతులను పట్టించుకోవడంలే దని పెద్దపెల్లి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ప్రాంతంలోని రైతాంగం ఖరీఫ్ పంటకు కావలసిన యూరియా దొరకగా అనేక సమస్యల ను ఎదుర్కొంటున్నారని రైతులు రోజంతా లైన్లో నిలబడ్డ కనీసం మూడు బస్తాల యూరియ కూడా అందించినటువంటి దౌర్భా గ్య స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయన ఆరోపిం చారు. కేంద్రం నుంచి యూరియా అన్ని రాష్ట్రాలకు డిమాండ్కు తగ్గట్టుగా సప్లై అవుతుంటే తెలంగాణలో మా త్రం అడ్డదారి పడుతుందని దాంతో యూరియా దొరకక చిన్న సన్నకారు రైతుల పొలాలు ఎండిపోతున్న ప్రభుత్వం పట్టిం చుకోవడంలేదని ఆయన అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో యూరియ కోసం రైతులు చెప్పులు లైన్ లో పెట్టి పడి గాపులు గాసినటువంటి పరిస్థితులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా పునరావృతం అవుతున్నాయని ఆయన తెలిపారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం రైతులకు సరిపడా యూరియ అందిస్తున్నా మని అబద్దాలు చెప్పడం నిజంగా హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. ఇప్పటికైనా వెంటనే అక్ర మ యూరియా సరఫరాను ఆపేసి చిన్న సన్నకారు రైతులకు వ్యవసాయానికి కావలసిన యూరియ ఎలాంటి కోత లేకుండా సప్లై చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు..లేని పక్షంలో రానున్న కాలంలో వ్యవసాయ సంబంధిత కార్యాలయాలను, వ్యవసాయ సహకార కార్యాల యాలను ముట్టడిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండపాక సత్య ప్రకాష్ ,అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్ ,పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ,నార మల్ల కృష్ణ, బూడిద తిరుపతి, సామల అశోక్, ఆకుల అరుణ్ , పార్వతి విష్ణు, వో డ్నాల శ్రీనివాస్ ,వోజ్జల మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన ఈదులపల్లి నరసింహారావు



**మంథని ఆగస్టు 22 (నినాదం ) :** ఈ నెల 21 గురువారం రోజున ప్రభుత్వం చేపట్టిన ప్రమోషన్ లో భాగంగా మంథని మండలం లోని చిల్లపల్లి యు పి ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న ఈదులపల్లి నరసింహారావు ప్రధానోపా ధ్యాయులుగా పదోన్నతి పొంది మంథని మండలం లోని ఆరెంద జడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు గా కాంప్లెక్స్ హెచ్ఎం గా శుక్రవారం రోజున బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానోపా ధ్యాయులుగా పదోన్నతి పొంది నా సొంత ఊరికి ప్రధానోపాధ్యాయుడిగా రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సువార్త, గియాసుద్దీన్, మమత, పద్మజ, శ్రీలత, ప్రమీల, సిఆర్పి మల్లన్న, అమన్ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం
### -కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ,ఆగస్టు 22(నినాదం):** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 20 లక్షల రూపాయలతో, నిర్మించిన గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో శిథిలావస్థలో ఉన్న పంచాయతీ భవనాలను తొలగించి నూతన భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ఎక్కడ వెనకడుగు వేయడం లేదని గ్రామాలలో నాయకులు అభివృద్ధి కోసం నిధులు అడిగిన వెంటనే మంజూరు చేస్తున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ పూర్తిస్థాయిలో స్థానాలను కైవసం చేసుకుంటుందని కార్యకర్తలు నాయకులు సంసిద్ధంగా ఉండాలని ఆమె సూచించారు....ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తహశీల్దార్ హిమబిందు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి,మాజీ ఎంపీపీ చుందూరు వెంకటేశ్వర్లు,మాజీ జెడ్పిటిసి కొణతం ఉమా శ్రీనివాసరెడ్డి,సీనియర్ నాయకులు కొండపల్లి వాసు,బాబు నాయక్,గుర్రం వెంకటరెడ్డి,బుర్ర నరసింహారెడ్డి,జొన్నలగడ్డ కోటేశ్వరరావు, గొట్టెముక్కల బాబురావు, ఎటుకూరి రమేష్,కాంట్రాక్టర్ శేషగిరిరావు,పంచాయతీ కార్యదర్శి వీర ప్రభాకర్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ మైదానం కట్టడాలు నాడు సక్రమం నేడు అక్రమం ఎలా అయ్యాయి?


### బిజేపి రామగుండం అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్

### రెవెన్యూ, రిజిస్ట్రేషన్, మున్సిపల్ అధికారులు సమాధానం చెప్పాలి



**గోదావరిఖని ఆగస్టు 22 (నినాదం):** గోదావరిఖని ప్రధాన చౌరస్తా పోచమ్మ మైదానం అన్యాక్రాంతమై, కబ్జాకు గురైన నాటినుండి పోచమ్మ మైదాన పరిరక్షణ సమితి పేరుతో భారతీయ జనతా పార్టీ అలుపెరుగని పోరాటం చేసిందని, అప్పటి ఆర్డీవో నారాయణ రెడ్డి కి కంప్లైంట్ చేసి వారి చేత ప్రభుత్వానికి పోచమ్మ మైదానం స్థలం యొక్క రిజిస్ట్రేషన్లు అక్రమ మనీ రిపోర్టు రాసిన సందర్భం మరియు నేరుగా రిజిస్ట్రేషన్ అధికారులకు భూమిని రిజిస్ట్రేషన్ చేయొద్దని ఆర్డిఓ నారాయణ రెడ్డి ఉత్తర్వులు జారీచేసిన సందర్భాన్ని గుర్తుచేస్తూ..ప్రభుత్వాలు మారగానే అధి కారం ఒకరి చేతి నుండి ఇంకొకరి చేతికి రాగానే ఒకప్పటి సక్రమం ఇప్పుడు ఎలా అక్రమమైందో సంబంధిత ప్రభుత్వ శా ఖల అధికారులు తెలుపాలని భారతీ య జనతా పార్టీ రామగుండం అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ కుమార్ డిమాండ్ చేశారు. ఇటీవల కూల్చిన కట్టడాలలో భూమిని రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్‌ను, వాల్టా యాక్ట్ లో అక్ర మ బోర్లకు అనుమతులు ఇచ్చిన రెవెన్యూ అధికారులు మరియు ఎమ్మార్వో ను, భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు,మున్సిపల్ కమిషనర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తానని మంత్రి హామీ



**చెన్నూరు ఆగస్టు 22 (నినాదం న్యూస్):** చెన్నూరు నియోజకవర్గం లోని కోటపల్లి మండలం దేవులవాడ రాంపూర్ సుందరశాల గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలతో నష్టపోయిన పంట పొలాలను మంత్రి వివేక్ వెంకటస్వామి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ స్వయంగా పరిశీలించి, బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకుంటుం దని మంత్రి భరోసా కల్పించారు వెంటనే నష్టపరిహారం కోసం సర్వే చేపట్టాలని జిల్లా కలెక్టర్ ని ఆదేశించారు, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన తర్వాత కోటపల్లి మండలంలోని బాబరు చెలుక, సుందరశాల రాంపూర్, దేవులవాడ వెంచపల్లి ప్రాంతాల్లో బ్యాక్ వాటర్ తో పంట నష్టపోతున్నారు.ప్రతీ సంవత్సరం ఇక్కడ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం కమీషన్ల కోసమే కట్టారని నేను ఎప్పుడో చెప్పడం జరిగింది.కేవలం కమీషన్ల కోసమే తుమ్మిదిహెట్టి నుండి ఇక్కడకు ప్రాజెక్టును మార్చడం జరిగింది.బీఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ల కోసం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు పోయిన అసెంబ్లీ సమావేశాల్లో ఇదే విషయాన్ని అసెంబ్లీలో చెప్పడం జరిగింది ప్రాజెక్టుకు కరకట్టలు కట్టాలని సంబంధిత మంత్రి ని అడగడం జరిగింది.ఏదైతే వరదలను కంట్రోల్ చేసి బ్యాక్ వాటర్ రాకుండా చేస్తామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.నేను మంత్రి ఉత్తమ్ ని ఇక్కడ జరిగిన వాటిపైన ఒక ఎంక్వయిరీ కమీషన్ వేసి విచారణ జరపాలని కోరతాను.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టం జరిగిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది.

## విద్యా బోధన పై ప్రత్యేక దృష్టి సారించాలి
### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు22(నినాదం):** హై స్కూల్ విద్యా బోధన పై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ విద్యాశాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంగా పని చేయడంలో గాడిలో పడ్డాయని అన్నారు.జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదని కలెక్టర్ తెలిపారు.హై స్కూల్ స్కూల్స్ లో పదవ తరగతి విద్యార్థుల పైనే ఎక్కువ శ్రద్ధ పెడుతున్నారని, 6 నుంచి 9వ తరగతి విద్యార్థుల కు పాఠ్యాంశాల బోధన బేసిక్స్ నుంచి నేర్పడం చాలా అవసరమని అన్నారు.ప్రతి సబ్జెక్టు పిల్లలకు సులభంగా అర్థం అయ్యేలా బోధన ఉండాలని, బోధన విధానాలలో రావాల్సిన మార్పుల పై సలహాలు, సూచనలు అందిం చాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 80 శాతం పిల్లలకు పాఠ్యాంశాల పై కనీస పరిజ్ఞానం ఉండాలని అన్నారు. పాఠ్యాంశాలను మెరుగ్గా బోధించేందుకు పాటించాల్సిన పద్ధతుల గురించి చర్చించాలని, జిల్లా యంత్రాంగం తరుపున అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని, ఉపాధ్యాయులు ప్రతి పాఠ్యాం శం కు సంబంధించి టి.ఎల్.ఎం తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొ న్నారు.

## అనుమానాస్పదంగా బిఆర్ఎస్ నాయకుడి మృతి



**ధర్మారం ఆగస్టు 22 (నినాదం)** ఈ రోజు మల్లాపూర్ గ్రామానికి చెందిన గంధం నారాయణ (53 ) తన పొలానికి నీళ్లు పెట్టడానికి ఉదయం వెళ్లి అక్కడ తన కరెంటు మోటర్ స్టార్టర్ నుండి ఒక వైర్ బయట ఉండగా అట్టి దానికి ప్రమాదవశాత్తు తగిలి కరెంట్ షాక్ తో కింద పడిపోయినాడని, అతడి కొడుకు అక్షయ్ వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లగా, అక్కడ డాక్టర్లు పరిశీలించి చనిపోయినాడని ,మరియు నారాయణ మృతి పై తన కి అనుమానం ఉందని అతని భార్య గంధం వరలక్ష్మి దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసీ దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో అడ్లూరి



**ధర్మారం ఆగస్టు 22 (నినాదం) :** మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో జిల్లా కలెక్టర్ నిధుల ద్వారా నిర్మించనున్న కే జి బి వి లో డార్మేటరి గదుల నిర్మాణానికి మరియు 12 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఎం జి ఎన్ ఆర్ జి నిధుల ద్వారా నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణానికి అధికారులు మండల నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు..అనంతరం కస్తూర్బా పాఠశాలను అధికారులతో కలిసి సందర్శించి విద్యార్థులు ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.డార్మేటరి గదుల నిర్మాణాన్ని వీలైంత త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకోవచ్చే విధానంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న పత్తిపాక ఫ్యాక్స్ చైర్మన్




**ధర్మారం ఆగస్టు 22 (నినాదం):** మండలంలోని పత్తిపాక సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకట్ రెడ్డి ఈరోజు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మాత్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సమక్షంలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వచ్చాడు. ఆయనకు మంత్రి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికాడు.

# నిస్వార్థ సేవకుడు చిరంజీవి

## ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు

**సత్య సాయి వికలాంగుల పాఠశాలలో పండ్ల పంపిణీ**

**మెగాస్టార్ అభిమాన సంఘం నాయకుడు పల్లపల్లి రమేష్**



**జమ్మికుంట, ఆగస్టు 22 (నినాదం):** ఏ రంగంలోనైనా చరిత్ర సృష్టించాలంటే అది ఒక చిరంజీవితోనే సాధ్యమని... సినిమా రంగంలో తిరుగులేని నాయకుడిగా ఎదిగి ఎంతో మంది యువతకు స్ఫూర్తిగా నిలిచిన నటుడు చిరంజీవి అని హుజురాబాద్ నియోజకవర్గ చిరంజీవి అభిమాన సంఘం నాయకులు, మాచనపల్లి మాజీ సర్పంచ్ పల్లపల్లి రమేష్ అన్నారు. శుక్రవారం పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70 వ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని శ్రీ సత్యసాయి వికలాంగుల పాఠశాలలో పల్లపల్లి రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి.. పిల్లలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ... సినిమా రంగంలోనైనా రాజకీయ రంగంలోనైనా సమాజ సేవ చేసే విషయంలో చిరంజీవి చెరగని ముద్ర వేసుకున్నారని, ఎంతోమంది అంధులకు చిరంజీవి ఐ బ్యాంకు ద్వారా నేత్రాలను అందించి.. వారి జీవితంలో వెలుగులు నింపిన ఘనత చిరంజీవికే



దక్కుతుందని వెల్లడించారు. చిరంజీవి బ్లడ్ బ్యాంకు స్థాపించి కొన్ని వేల జీవితాలకు పునర్జన్మ ప్రసాదించిన ఘనత చిరంజీవికే దక్కుతుందని స్పష్టం చేశారు. చిరంజీవి బ్లడ్ బ్యాంకు ద్వారా క్లిష్ట సమయంలో ఎంతో మందికి రక్తదానం చేసిన మహా నాయకుడు చిరంజీవి అని కొనియాడారు. అలాంటి నేత నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవిస్తూ.. భవిష్యత్తులో మరిన్ని సినిమాలు తీస్తూ.. మరింత ఎత్తుకు ఎదగాలని తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చిరంజీవి అభిమాన సంఘం నాయకులు కొత్తగట్టు శ్రీనివాస్, గాజుల సంపత్, వేల్పుల శ్రీకాంత్, నాగులపల్లి రమేష్, కొత్తగట్టు భాస్కర్, వినోద్, రాజగోపాల్, సముద్రాల సంపత్ కుమారు వందలాది అభిమానులు సత్యసాయి వికలాంగుల పాఠశాల నిర్వాహకులు సూత్రం బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

### అన్నయ్య స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి...



తనకు ఊహ తెలిసినప్పటి నుండి చిరంజీవి అభిమానిగా ఉన్నానని, అన్నయ్య చేస్తున్న సేవలను చూసి ప్రజాసేవ చేయాలనే తపనతో రాజకీయాల్లోకి రావడం జరిగిందని రమేష్ పేర్కొన్నారు. తన రాజకీయ జీవితం కాంగ్రెస్ పార్టీ నుండి మొదలైనప్పటికీ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి తెలంగాణ సాధించిన గొప్ప నేత కేసీఆర్ అని, ఆయన స్థాపించిన పార్టీలో పని చేయాలనే సంకల్పంతో బీఆర్ఎస్ పార్టీలో చేరి పార్టీకి సేవలు అందిస్తున్నానని వివరించారు. హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, యువనేత పాడి కౌశిక్ రెడ్డి ఆశీస్సులతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అదృష్టం ఆదేశించి రిజర్వేషన్ అనుకూలిస్తే.. తప్పకుండా స్థానిక బరిలో ఉంటానని వెల్లడించారు. ప్రజల ఆశీస్సులతో గెలిచి నిస్వార్థంగా సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని రమేష్ తెలిపారు. తన రాజకీయ ఎదుగుదల అన్ని విధాల సహకరిస్తున్న జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, మాచనపల్లి గ్రామస్తులకు జీవితాంతం రుణపడి ఉంటానని స్పష్టం చేశారు.

# తారు లేస్తోంది సారూ...

అధికారుల పర్యవేక్షణ లోపం కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వెరసి వాహనదారులకు శాపంగా మారుతోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం-మేడారం మెయిన్ రోడ్డుపై చింతకాని కొత్తపల్లి గ్రామాల మధ్య రహదారి బొందల మయమైంది. నిత్యం వేలది వాహనాలు రాకపోకలు సాగించే ఈరహదారి గుంతలమయంగా మారడంతో ప్రయాణ నరకప్రాయ మవుతోందని వాహనదారులు వాపోతున్నారు. ఈ రహదారి మీదుగా మణుగూరు, భద్రాచలం, మేడారం తదితర ప్రాంతాలకు భారీ లారీలు, వాహనాల రాకపోకలు సాగడంతో రహదారి పూర్తిగా ధ్వంసమైందని, ఈ రహదారికి మరమ్మత్తులు చేసి వాహనదారుల ఇబ్బందులు తొలగించాలని పలువురు కోరుతున్నారు.

-జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):





# తెలంగాణలో త్వరలో హెలీ టూరిజం

**హెలీ టూరిజం కాన్సెప్ట్ దిశగా తొలి అడుగు**

**హైదరాబాద్- సోమశిల - శ్రీశైలం మధ్య సేవలు**

**ప్రతిపాదనలు రూపొందిస్తున్నాం: పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**వెల్‌నెస్, స్పిరిచువల్ రిట్రీట్ ప్రాజెక్ట్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన**

**రూ.68.10 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులు**







**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 22 ( నినాదం):** త్వరలోనే తెలంగాణలో హెలీ టూరిజాన్ని అభివృద్ధిచేయనున్నట్లు పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.పర్యాటకులను విశేషంగా ఆకర్షించే విధంగా హెలీ టూరిజం నిర్వహణపై ప్రత్యేకదృష్టి సారించినట్లు తెలిపారు. గగన తలంలో కొద్దిసేపు విహరింపజేసి పర్యాటకులకు అహ్లాదాన్ని, అనుభూతిని కల్పిం చేందుకు హెలీ టూరిజం నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఈజ్‌మైట్రిప్ సంస్థ సహకారంతో హైదరా బాద్ నుంచి సోమశిల అక్కడి నుంచి శ్రీశైలం మీదుగా హైదరాబాద్‌కు హెలిటూరిజం నిర్వహణకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. దీని వల్ల మన పర్యాటక రంగం కూడా కొత్తమలుపు తిరుగుతుందని, దీనికి సంబంధించిన వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని ప్రకటించారు. రూ. 68.10 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్నసోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టు అభివృద్ధి పనులకు పర్యాటక, సాంస్కృ తికశాఖ మంత్రి జూపల్లికృష్ణా రావు శుక్రవారం శ్రీకారం చుట్టారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో అమర గిరిలోరూ.45.84 కోట్ల వ్యయంతో అమరగిరి ఐలాండ్ వెల్‌నెస్ రిట్రీట్ నిర్మాణ పనులు, రూ. 1.60 కోట్లతో సోమశిల విఐపీఘాట్-బోటింగ్ పాయింట్ కోసం ట్రెంచింగ్ పనులకు మంత్రి భూమిపూజ చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ పర్యాటక ఆతిథ్యానికి తెలంగాణ అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సార థ్యంలో రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అనేక పర్యాటక ప్రాజెక్ట్ లు చేపడుతోంది. టూరిజం అభివృద్ధికి తెలంగా ణలో అనుకూల పరిస్థితులు ఉన్నప్పటికీ గత పదేండ్లలో టూరిజం నిర్లక్ష్యానికి గురైంది. స్వదేశీ, విదేశీ పర్యాటకుల సంఖ్యను పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. విదేశీపర్యాటకుల సంఖ్యను పెంచేందుకు మౌలికవసతుల కల్పనతోపాటు విస్తృత ప్రచారం నిర్వహిస్తాం. తద్వారా ఉద్యోగ కల్పనతోపాటు ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరు గవుతాయి. వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ టూరిజానికి పెద్దపీట వేస్తాం. అమరగిరి ఐలాండ్ ప్రాజెక్టుకు శంకు స్థాపన చేసుకోవడం సంతోషంగా ఉంది. ఏడాదిలోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం.నీటి ప్రవాహం తగిన, పర్యాటకులను ఐలాండ్ తీసుకువచ్చేలా ఫ్లోటింగ్ జెట్టి ఏర్పాటు చేస్తున్నాం. కొత్త పర్యాటక ప్రాజెక్ట్ ల అభివృద్ధి వల్ల పర్యాటకుల సందర్శన మరింత పెరగనుంది. నల్లమల్ల అడవుల మధ్యలో కృష్ణా నది ఒడ్డున ఉన్న సోమశిల, అమరగిరి అందాలను చూసేందుకు పర్యాటకులు పెద్దసంఖ్యలో వస్తారు. టూరిజం ప్రాజెక్టుల అభివృద్ధి వల్ల రాష్ట్ర ఆదా యం పెరుగుతుందని, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సోమశిల-సిద్దేశ్వరం ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం పూర్తైతే దూరాభారం తగ్గడంతో పాటు పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యాటక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నా రని, తెలంగాణలో పర్యాటకంలో అగ్ర స్థానంలో నిలబెట్టడానికి కృషి చేస్తున్నారని అన్నారు. నల్ల మల సర్క్యూట్ అభివృద్ధితో ఈ ప్రాంతం పర్యా టక హబ్‌గా మారుతుందని చెప్పారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, కలెక్టర్ బదావత్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## విత్తన గణేశ మూర్తులను పంపిణీ చేస్తోన్న

# ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్



**హైదరాబాద్,(నినాదం):** ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్‌ను విక్రయిస్తుండటంతో పాటుగా శుద్ధి చేస్తోన్న జెమిని ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ (జీఈఎఫ్ ఇండియా),స్థిరమైన , పర్యావరణ అనుకూల పద్ధతులను ప్రోత్సహించే ప్రయత్నాలలో భాగంగా 10,000 పర్యావరణ అనుకూల విత్తన గణేశ పెట్టెలను పంపిణీ చేయనుంది.వాతావరణ మార్పుల వైపరీత్యాల గురిం చి ప్రజలు అవగాహన పొందుతున్నారు. పర్యావరణ అనుకూల గణేశుడిని పూజించడం ద్వారా స్థిరమైన పద్ధతిలోమతపరమైన వేడుకలను వేగంగా స్వీకరిస్తున్నారు. ఎందుకంటే ఈతరహా విగ్రహాల నిమజ్జనం నీటి వనరులపై ఎటువంటి ప్రతికూల ప్రభావాన్ని చూపదు. పర్యావరణ అనుకూల విధానాలను ప్రోత్సహించడానికి ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ హైదరాబాద్‌లో 5,000 పర్యావరణ అనుకూల విత్తన గణేశ పెట్టెలను , బెంగళూరులో 5,000 పర్యావరణ అనుకూల విత్తన గణేశ పెట్టెలను పంపిణీ చేయనుంది. నగరంలోని రిడ్జ్ టవర్స్, మై హోమ్ జ్యువెల్, వన్ సిటీ, సాయి మిత్రా టవర్స్, కృష్ణకుంజ్ గార్డినియా, మలేషియన్ టౌన్‌షిప్స్ రెయిన్ ట్రీ పార్క్, స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్స్, రెయిన్‌బో విస్టా, జనప్రియ మెట్రోపోలిస్ అపార్ట్‌మెంట్స్, శాటిలైట్ అపార్ట్‌మెంట్, వెర్టెక్స్ ప్రైమ్, రెయిన్‌బో విస్టాస్ రాక్ గార్డెన్-1,2 మొదలైన అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లకు పర్యావరణ అనుకూల విత్తన గణేశుడిని పంపిణీ చేయడానికి సిద్ధమైన వాహనాలను ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ మార్కెటింగ్ డిజిఎం, చేతన్ పింపాల్‌ఖుటే జెండా ఊపి ప్రారంభించారు. గణేశుడి మూర్తిని ప్రతిష్టించే సంస్కృతి మన దేశంలో ఒక సంప్రదాయంగా నిలుస్తోంది.ఇది చాలా సంవత్సరాలుగా కొనసాగుతోంది.ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేయబడిన ఆకర్ష ణీయమైన వాణిజ్య పెయింట్‌లతో అలంకరించబడిన సాంప్రదాయ మూర్తిలను నిమజ్జనం చేసిన తర్వాత నీటి అడుగున నుండి తొలగించడానికి సమయం పడుతుంది. పర్యావరణం పట్ల పెరిగిన స్పృహతో, ప్రజలు కృత్రిమ పెయింట్‌లు లేకుండా మట్టి విగ్రహాలను ఇష్టపడుతున్నారు.గణేష్ పండుగ వల్ల కలిగే పర్యావరణ ప్రభావాన్ని తగ్గించటానికి , ప్రజలు మట్టి నీటిలో కరిగే గణేష్ మూర్తిని ఎరువు మొక్కలకు అనువైన విత్తనాలతో చేయటం ప్రారంభించారు. నిమజ్జనం తర్వాత, గణేష్ మూర్తి లోపలి విత్తనం ఒక మొక్కగా పెరుగుతుంది. ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్-గ్రీన్ గణేశ కార్యక్రమం ఉత్సవాలపై రాజీ పడకుండా పర్యావరణ హానిని తగ్గించడానికి వారు చేసిన స్పృహతో కూడిన ప్రయత్నానికి నిద ర్శనంగా పనిచేస్తుంది. ఫ్రీడమ్ హెల్తీకుకింగ్ ఆయిల్స్ సేల్స్, మార్కెటింగ్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ,"మనఇళ్లలో గణేశుడి మూర్తిని ఉంచడం ద్వారా గణేష్ పండుగను జరుపుకోవడం మన సంప్రదాయంలోభాగం. భక్తితో పండుగను జరుపుకోవ డానికి ,పర్యావర ణాన్ని కాపాడటానికి ప్రజలకు తోడ్పడేలా, 10,000 పర్యావరణ అనుకూలవిత్తన గణేశ మూర్తిలను పంపిణీ చేయాలని ఫ్రీడమ్ హెల్తీకు కింగ్ ఆయిల్స్ నిర్ణయించింది.మేము గత 6సంవత్సరాలుగా పర్యావరణ అనుకూల విత్తనగణేశ మూర్తిలను పంపిణీ చేస్తున్నాం.



## సరదాగా సాగిన...

# పరదా మూవీ

**చాలా రోజుల తర్వాత తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చిన మరో నాయికా ప్రధానమైన చిత్రం 'పరదా' . కమర్షియల్ సినిమాల్లో సగటు-హీరోయిన్‌గా, పక్కింటి అమ్మాయిగానే కనిపించిన అనుపమ పరమేశ్వరన్ ఇందులో ప్రధాన పాత్రధారి. యువ దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. పడతి అనే ఓ కల్పితమైన ఊరు నేపథ్యంలో సాగే కథ ఇది. అక్కడ ప్రతి యువతీ పరదా కప్పుకొనే తిరగాలనేది ఆచారం. పరదా తీసినట్టు రుజువైతే మాత్రం గ్రామ దేవత జ్వాలమ్మ ముందు ఆత్మార్పణ చేసుకోవాల్సి ఉంటుంది.**

అనాదిగా వస్తున్న ఆ ఆచారాన్ని కొనసాగిస్తున్న ఊరి యువతి సుబ్బు (అనుపమ పరమేశ్వరన్) ఊహించని రీతిలో చిక్కుల్లో పడుతుంది. పరదా లేని ఆమె ఫొటో బయటకి రావడమే అందుకు కారణం. తాను ఆచారాన్ని తప్పలేదని వేడుకున్నా... ఆత్మార్పణ చేసుకోవాల్సిందే అని ఊరి ప్రజలు తీర్మానం చేస్తారు. ఒక పక్క తాను మనసిచ్చిన రాజేశ్ (రాగ్ మయూర్)తో నిశ్చితార్థానికి సిద్ధం అవుతుండగానే ఇదంతా జరుగుతుంది. ఆచారం ప్రకారం ప్రాణాలైనా వదలాలి, లేదంటే తప్పు చేయలేదనైనా నిరూపించుకోవాలని కోరతారు ఊరి ప్రజలు. దాంతో సుబ్బు తాను తప్పు చేయలేదని నిరూపించుకోవడం కోసం ధర్మశాలకి పయనం కావాల్సి వస్తుంది. ఆ ప్రయాణం ఎలా సాగింది? తనకి తోడుగా నిలిచిన రత్న (సంగీ), అమిష్ట (దర్శన రాజేంద్రన్) ఎవరు? ఇంతకీ పరదా లేని సుబ్బు ఫొటో ఎలా బయటికొచ్చింది? పడతి అనే ఊరు అనుసరిస్తున్న కఠినమైన ఆ కట్టుబాటు-వెనక చరిత్ర ఏమిటి?సుబ్బు తాను తప్పు చేయలేదని నిరూపించుకుందా లేదా అన్నకథలో సాగిందీ సినిమా. అప్పుడప్పుడూ కొత్త కథలు అరుదుగా వస్తుంటాయి. చాలా రోజుల తర్వాత తెలుగు తెరపైకి వచ్చిన ఓ కొత్త కథ... 'పరదా'. హీరో, హీరోయిన్, కమర్షియాలిటీ-... తరహా లెక్కల్ని పట్టించుకోకుండా చేసిన ఓ సాహసోపేతమైన ప్రయత్నం. ముగ్గురు మహిళల స్నేహాల్ని, ఒకరి సమస్య కోసం ముగ్గురూ కలిసి చేసిన స్వేచ్ఛా విహారాన్ని అందంగా, ఆలోచన రేకెత్తించేలా ఆవిష్కరిస్తుంది. దైనందిన జీవితాల నుంచి బయటికొచ్చి చేసిన ఆ ప్రయాణం వాళ్లకు ఏం నేర్పింది?వాళ్లలో ఎలాంటి మార్పుని తీసుకొచ్చింది? సమాజం ముందు ఎలాంటి ప్రశ్నల్ని లేవనెత్తిందన్నది ఇందులో కీలకం. లింగ సమానత్వం అంశాన్ని ఓ కొత్త కోణంలో ఆవిష్కరించిదీ చిత్రం. సమానత్వం అంశం ఎప్పుడు ప్రస్తావనకి వచ్చినా అవతలి వాళ్లవైపు వేళ్లు వెళుతుంటాయి. కానీ, ఈ సినిమా అందుకు భిన్నమైన విషయాల్ని ప్రస్తావించింది. మనుషుల్లో మార్పుని, ఆ అవసరాన్ని సూచిస్తుంది. అయితే, చెబుతున్న కథ కొత్తదైనా... పాతదైనా తెరపై ఎంత ఆసక్తికరంగా సాగిందన్నదే కీలకం. సన్నివేశాలన్నీ ఒక విహారయాత్ర డాక్యుమెంటేషన్‌లా అనిపిస్తుంది తప్ప, కథ కథనాలు ఏమాత్రం ఆసక్తిని రేకెత్తించవు. ముగింపుతోపాటు- పతాక సన్నివేశాలు ఆకట్టు-కుంటాయి. సుబ్బు పాత్రలో ఒదిగిపోయింది అనుపమ పరమేశ్వరన్. ప్రతి సినిమాలోనూ తన కళ్లతోనే భావాలు పలికించే ఆమె ఈ సినిమాలో ఎక్కువభాగం సన్నివేశాల్లో పరదా కప్పుకొనే కనిపిస్తూ ఉంటుంది.

# మన శంకర వరప్రసాద్ టైటిల్ ఖరారు

## వెంకటేశ్ వాయిస్‌తో విడుదల




మెగా157 । మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు 2025 పుట్టినరోజు మరపురాని వేడుకగా మారబోతోంది. ఫ్యాన్స్ ఆశించినట్లుగానే క్రేజీ అప్‌డేట్స్ వరుసబెట్టి వచ్చేస్తున్నాయి. మెగా అభిమానులు మాత్రమే కాదు, సినీ ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిరంజీవి-అనిల్ రావిపూడి సినిమా టైటిల్, గ్లింప్స్ ఎట్టకేలకి విడుదలైంది. చిరంజీవి-అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా -టైటిల్‌ను అధికారికంగా ఖరారు చేశారు. 'మన శంకర వరప్రసాద్ గారు అనే -టైటిల్ కొద్ది రోజులుగా ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతుండగా, అదే -టైటిల్‌ని అఫీషియల్‌గా ప్రకటించారు. ఈ-టైటిల్‌ను విక్టరీ వెంకటేష్ వాయిస్ ఓవంతో అందించడం స్పెషల్ హైలైట్. చిరంజీవి, వెంకటేష్ మధ్య మంచి స్నేహబంధం ఉండటంతో, ఈప్రాజెక్ట్‌లో వెంకీ కీలక పాత్రలో కనిపించనున్నారు. గ్లింప్స్ లో చిరంజీవి సూట్ ధరించి సిగరెట్ తాగుకుంటూ అలా వస్తుండడం చూసి ఫ్యాన్స్ ఆనందం అంతా ఇంతా కాదు.చివరిలో గుర్రం పట్టుకొని నడుచుకుంటూ వచ్చే షాట్ కూడా అదిరి పోయింది. ఇక మన శంకర వర ప్రసాద్ గారు పండక్కి వస్తున్నారు అంటూ వెంకీ చెప్పడం మరో హైలైట్ అయింది. ఈ సినిమా 2026 సంక్రాంతికి థియేటర్లలోకి రాబోతోంది. గతంలో అనిల్-వెంకటేష్ కాంబినేషన్‌లో వచ్చిన ఎఫ్2, ఎఫ్3 వంటి హిట్ కామెడీ ఎంటర్-టైనర్లు సంక్రాంతికి రిలీజై ఘన విజయం సాధించిన నేపథ్యం చూస్తే, ఈసారి కూడా అదే మ్యాజిక్ రిపీట్ కావొచ్చన్న అంచనాలు బలపడుతున్నాయి. చిరంజీవి నటిస్తున్న ఫ్యాంటసీ డ్రామా 'విశ్వంభర' నుంచి గ్లింప్స్ ఇప్పటికే రిలీజ్ కాగా, ఇది అలరించింది.ఈచిత్రం 2026 వేసవిలో థియేటర్లలోకి వచ్చే అవకాశముం ది. ఇక ఈరోజు సాయంత్రం చిరంజీవి - బాబీ కొల్లి కాంబోలో మరో కొత్త సినిమా అనౌన్స్‌మెంట్ ఉంటుంది. 'వాల్తేరు వీరయ్య' తరహాలోనే మాస్ మజా ఉన్న సినిమా ఉండబోతుందని సమాచారం. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించనుంది.

## బాలయ్య ఎనర్జీకి

# ఫిదా అవ్వాల్సిందే

### అఖండ-2 విలన్ ఆది పినిశెట్టి




నందమూరి బాలకృష్ణను చూసినవాళ్లెవరైనా ఆయన ఎనర్జీకి ఫిదా అయిపోవాల్సిందే. తాజాగా టాలెంటెడ్ యాక్టర్ ఆది పినిశెట్టి కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు.బాలయ్యతో కలిసి నటించడం ఓప్రత్యేక అనుభవంగా మిగిలిందని చెబుతూ, బాలకృష్ణ గారు ఒక వ్యక్తి కాదు...ఓశక్తి. ఆయన ఒరిజినల్‌గా స్క్రీన్ మీద కనిపించేలా నిజ జీవితంలోనూ పవర్ హౌస్ లాంటి వ్యక్తిత్వం కలవారు అంటూ పొగడ్తల వర్షం కురిపించారు. తెలుగులో మోస్ట్ అవైటెడ్ మూవీగా వస్తున్న అఖండ2 కోసం బాలయ్య-బోయపాటి శ్రీను మళ్లీ కలిశారు. ఈ సినిమాలో ఆది పినిశెట్టి విలన్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ విషయమై ఓ ఇంటర్వ్యూలో స్పందించిన ఆయన, బాలయ్య గారి పనితీరు, కష్టపడే తత్వం చాలా మందికి స్ఫూర్తిదాయకం. స్క్రీన్ పైనా, ఆఫ్ స్క్రీన్ పైనా ఆయన ఎనర్జీ అసాధారణం అన్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వ శైలిపై ఆది ప్రశంసలు కురిపిస్తూ, ఆయన డైరెక్షన్‌లో ఓ మ్యాజిక్ ఉంటుంది. బాలయ్య- బోయపాటి కాంబినేషన్ అంటేనే ఆడియన్స్‌లో భారీ అంచనాలు ఉంటాయి. అలాంటి సినిమాలో నాకూ ఛాన్స్ రావడం అదృష్టంగా భావిస్తున్నాను' అన్నారు. గతంలోనూ బోయపాటి దర్శకత్వంలో పనిచేసిన అనుభవం ఉందని, ఈసారి మరింత బలమైన పాత్ర దక్కిందని వెల్లడించారు ఆది. తనకు విలన్ పాత్రల్లో నటిం చడంపై ఉన్న ఆసక్తిని వెల్లడించిన ఆది, విలన్ క్యారెక్టర్లకు ఎలాంటి పరిమితులు ఉండవు. అవి నటనకు విశేషమైన అవకాశాలు కలిగిస్తాయి. మంచివాడు కాదు, చెడ్డవాడు కాదు, మిడిల్‌లో ఉండే పాత్రలే ఎక్కువ బలాన్నిస్తాయి. అందుకే విలన్ పాత్రలు నాకు ఎక్కువ ఇష్టంగా ఉంటాయి అని అన్నారు. ఇక అఖండ 2 సినిమాను సెప్టెంబర్ 25న విడుదల చేయాలని మొదట భావించగా, పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం వల్ల సినిమా వాయిదా పడే అవకాశం ఉందని ఫిలింనగర్ వర్గాల్లో చర్చలు జరుగుతు న్నాయి. ప్రగ్యా జైస్వాల్, సంయుక్త మీనన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీతం అందిస్తున్నారు.

## గోవాలో చిరు

# బర్త్‌డే వేడుకలు

**కేక్ కట్‌చేసి తినిపించిన చెర్రీ**

**మీరెప్పటికీ మాహీరో అంటూ వీడియో షేర్**



మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు సందర్భంగా ఆయన తన కుటుంబంతో కలిసి గోవాలో వేడుకలు జరుపుకున్నారు. బర్త్‌డే వేడుకలు ఎంతో ఘనంగా, సంతోషంగా జరుగుతున్నాయి.అభిమానులు, సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు సోషల్ మీడియా వేదికగా చిరుకుశుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్‌లు చేస్తున్నారు. చిరు తనయుడు మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ తన తండ్రికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఓ ఎమోషనల్ వీడియోను షేర్ చేశాడు. వీడియోలో చరణ్ తండ్రికి కేక్ తినిపిస్తూ, చిరుపాదాలకు నమస్కరించి ఆశీర్వాదాలు తీసుకు న్నాడు. ఆ తర్వాత ఇద్దరూ ప్రేమతో ఆలింగనం చేసుకున్నారు. చిరంజీవి కూడా చరణ్‌కు కేక్ తినిపిస్తూ కుమారుడిపై తనకున్న ప్రేమని తెలియజేశారు.అయితే రామ్ చరణ్ తన తండ్రికి శుభాకాంక్షలు తెలియజేస్తూ పెట్టిన పోస్ట్ అందరిని టచ్ చేసింది.'ఇది కేవలం మీ పుట్టిన రోజు మాత్రమే కాదు నాన్న... ఇది మీ లాంటి గొప్ప వ్యక్తికి జరుపుతున్న గొప్ప సంబరము! నా హీరో, నా గైడ్, నా ప్రేరణ మీరు. నా ప్రతి విజయం,నేను మోసే విలువలు అన్నీ మీ నుంచే వచ్చాయి. 70ఏళ్లలో కూడా మీరు మా హృదయంలో యువకుడిగా ఉండి, మాకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మీరు ఆనందంగా, ఆరోగ్యంగా మరెన్నో సంవత్సరాలు ఉండాలని ప్రార్థిస్తున్నాను.ఎవరైనా కోరుకునే ఉత్తమ తండ్రిగా ఉన్నందుకు ధన్యవాదాలు నాన్న అంటూ రామ్ చరణ్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.ఈ పోస్ట్ క్షణాల్లోనే వైరల్‌గా మారింది. మెగా అభిమాను లు ఈ వీడియోను పెద్దఎత్తున షేర్ చేస్తూ హ్యాష్ ట్యాగ్‌లతో సోషల్ మీడియాని షేక్ చేస్తున్నారు.

# బాస్ పండగకు వస్తున్నాడు

## చిరు సినిమాపై అనిల్ రావిపూడి



'మనశంకరవరప్రసాద్‌గారు'లో వీఎఫ్ఎక్స్ చాలా తక్కువ వాడామని అనిల్ రావిపూడి చెప్పారు. చిన్నప్ప టినుంచి చిరంజీవి సినిమాలు చూస్తూ పెరిగాన న్నారు.ఆయన దర్శకత్వంలో మెగాస్టార్ నటిస్తున్న చిత్రానికి 'మన శంకరవరప్రసాద్‌గారు' అనే -టైటిల్‌ను ఖరారు చేశారు.ఈటైటిల్ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో అనిల్‌మాట్లాడుతూ చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని తెలిపారు. ఈ గ్లింప్స్‌తో సినిమా ఎలా ఉండనుందో అని హింట్ ఇచ్చాను. నేను చిన్నప్ప టినుంచి చిరంజీవి సినిమాలు చూస్తూ పెరిగాను. నాకు ఆయన నటించిన రౌడీ అల్లుడు, గ్యాంగ్ లీడర్, ఘరానా మొగుడు సినిమాలు చాలా ఇష్టం. ఈ మాట ఎన్నోసార్లు చెప్పాను. మీరందరూ చిరంజీవిని ఎలా చూడాలనుకుంటున్నారో దానికి రెండింతలు 'మన శంకర వరప్రసాద్‌గారు'లో చూస్తారు. పాటలు, వినో దం అన్నీ అద్భుతంగా వచ్చాయి.ఆయన అసలు పేరు శివశంకర వరప్రసాద్‌ను కాస్త మార్చి 'మన శంకరవరప్రసాద గారు' అని పెట్టాం.టైటిల్ గ్లింప్స్ వీడి యోకు వాయిస్ ఓవర్ ఇచ్చినం దుకు వెంకటేశ్‌కు థాంక్స్. ప్రస్తుతా నికి ఆయన వాయిస్ మాత్రమే విన్నారు. త్వరలోనే ఆయన సిని మాలో ఎంట్రీ ఇవ్వనున్నారు. చిరంజీవి-వెంకటేశ్ కాంబో ఎలా ఉంటుందో ఈసారి సంక్రాంతికి సం ప్రైజ్‌తో చూస్తారు. ఆ సర్‌ప్రై జ్‌లు అన్నీ ఒక్కొక్కటిగా రివీల్ చేస్తాం అన్నారు. కచ్చితంగా ఈ సినిమా మీ అం చనాలను అందుకుం టుంది.ఇందులో ఆయన కనిపించిన లుక్ ఒరిజినల్. వీఎఫ్ఎక్స్ చాలా తక్కువ వాడాం.5 శాతం వీఎఫ్ఎక్స్ కూడా లేవు. చిరంజీవి ఈలుక్ కోసం ఎంతో కష్టపడ్డారు. అది నా అదృష్టం.బాస్ పండగకువస్తున్నాడు..' అనిఅనిల్ రావిపూడి తెలిపారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 83330 68787